జనరల్ బుక్ డిపో ముద్రితములు

నవలలు.

	రూ.	అ.
...శ్రీ రామాయణము	0	6
...చరిత్రము	1	0
...ము	1	4
...ణప్రతిహింస	1	8
...యంకర నాశీపిశాచి	1	0
...యంకర బజాహోర్	1	0
...శ్రీమంత శ్రీకర	0	12
...లికి	1	0
...నవసింగు	1	0
...కన్నమ్మ	0	12
...చరిత్రము	0	12
...జరాజచరిత్రము	1	0
...సుహా I, II	1	0
...కరాయ విజయము	0	4
డిటో II	0	4
...పుత్రరంగ	1	0
...గుప్త	0	8
...ర రాక్షసి	1	0
...శర	1	0
...చంద్రమతి	1	0
...చంద్రవిజయము	1	0
చిత్రరేఖ	0	12
సౌందర్యతిలక	0	12
కర్పూరమంజరి	1	0
రామచంద్రవిజయము	0	10
అహల్యాబాయి	0	12
హేమలత	0	12
తులసీప్రభావము	0	6
పతివ్రతాబాయి చరిత్ర	0	6
నాటకములపాటలు	0	6
...లికా రహస్యం	1	0
...పాకప్రకాశిక	0	8
సిద్ధమూలికల్పవల్లి	0	4
కరకౌశిక చికిత్సారత్నాకరం	0	12
పాశుపతవేదసారసంగ్రహము	0	12
సుఖరత్నదీపిక టీకాసహితం	0	12
ఆయుర్వేదసంజీవనము	0	8
నసనశపరీక్షానము	0	6
సర్వ రక్షరత్నమాల	0	6
పాదరత్నవిజయము	0	10
పాకదర్పణము	0	8
ధనరాచికిత్స	0	8
శాకోగశాస్త్రము	8	0
...పాక రత్నావళి	0	6
...సర్వరోగ చికిత్స	0	8
రసయోగ రత్నాకరము	0	12
వైద్యవిధానము	0	10
నాడీవిధానము	0	8
అమృతవిశ్వవైద్యము	1	0
యూనానీవైద్యామృతము	0	12
ధన్వంతరివైద్యచికిత్స	0	12
సహదేవపశుచికిత్స	0	6
అనుపానమంజరి	0	8
అగస్త్యవైద్యము	1	12
వ్యాసవైద్యము	1	12
వసిష్ఠవైద్యము	1	12
వస్తుగుణదీపకము	8	0
వైద్యరత్నము	1	4
ఏకమూలికాప్రయోగరత్నావళి	0	12
బసవరాజీయము	7	0

కావలసినవారు:— గోవిందం ప్రొప్రయిటరు,

జనరల్ బుక్ డిపో, బెజవాడ.

కంపుల

శ్రీ

సంపూర్ణోత్తరరామాయణ

ఏడంకముల నాటకము.

[illegible]

రామనారాయణకవులు.



కంభముల గో[illegible]

[illegible]

[illegible] ..000

[illegible]

[illegible] ప్రింటింగువర్క్సు [illegible]

[illegible]

పీ[illegible]టు.] [వెల రు 1—4—0

ఈ నాటకమున వచ్చు పాత్రలు.

శ్రీరాముడు—అయోధ్యాపురాధీశుడు.

భరతుడు
లక్ష్మణుడు
శత్రుఘ్నుడు } శ్రీరాముని తమ్ములు.

భద్రుడు—వార్తావాహకుడు.

సుమంత్రుడు—రథసారథి.

బ్రాహ్మణుడు—

జయవర్మ—రాముని సైన్యమున కధిపతి.

కుశుడు
లవుడు } శ్రీరాముని కుమారులు.

[illegible]—కుశలవుల సహపాఠి.

వాల్మీకి—ముని.

వసిష్ఠుడు—ముని.

దూర్వాసుడు—ముని.


యముడు—

శంబుకుడు—శూద్రతపస్వి.

స్త్రీలు.

సీత—శ్రీరాముని భార్య.

శారద—చెలికత్తె.



శ్రీ సంపూర్ణోత్తర రామాయణము

ప్రథమాంకము.

రంగము:— అయోధ్యయందు అంతఃపురోద్యానవనము.

[ప్రవేశము:— సీత, చెలికత్తెయగు శారిక.]

శారి— దేవి! వనవాసమునుగూర్చి పూర్తిగఁ జెప్పనైతివి!

సీత— చెలీ! ఎంతనిచెప్పగలను? ఎంతచెప్పినను తఱుగదు. ఆ రాక్షసుని కృత్యంబులన్నియుఁ దలంచిన నా యొడలు జల్లుమనును. వానిపేరు దలంచిన యిప్పటికిని నాకు భయముకలుగుచునే యున్నది. బాధలు తలఁపునకు వచ్చినవో చింతయుఁగూడ గలుగుచున్నది.

[తొందరగా శ్రీరాముఁడు ప్రవేశించును.]

శ్రీరా—

మ. అతులప్రాభవధైర్యమూనుచు సము • ద్యద్భూరియుద్ధంబ
దతిబాహాబలశాలి రావణుని మి • త్రామాత్యభృత్యాది సం
తతితోఁగూడ వధించి మించి త్రిజగ • త్ప్రఖ్యాతిఁగొన్నట్టి యం
చితసాకేతపురాధినాథగృహిణీ • చింతింప నీ కేటికిఁ?

(సీతను సమీపించి) కాంతా! భవదర్థమై నాచే గూల్పబడిన దశకం
ఠుడు మరల నెట్లువచ్చెను? నీకు భయకారణమేటికి, చెప్పుము.
వాని నిప్పుడే వధించి నీ భయంబు బాపెదను గాక! (తొందరపడు
చున్నాడు.)

సీత—ప్రాణేశ్వరా! తొందరపడవలదు. నీచే గూల్పబడిన యా దశ
కంఠు డెట్లువచ్చును? పరిహాసమునకు వాని నామమును
వెలికి తెల్పితిని.

శ్రీరా—అదియా సంగతి!

శార—(మెల్లగా నిష్క్రమించుచున్నది.)

శ్రీరా—ఏమి విలాసము ! నేను నీ పరిహాసమునకు భయమొందనే
తెలిసికొంటివా!

సీత—నాథా! ఎంతమాత్రము [illegible]
[illegible]

తే. గీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] నీమోము [illegible] యుండు.

నిన్ను జూడని దినము నా కొక్క దుర్దినము.

శ్రీరా—అక్కలమిన్నా! నీ హృదయము నే నెరుంగనా?

సీ. తండ్రియానతిఁ దాల్చి • తపసివేషము గాంచి
కాననంబుల కేగు • కాలమందు
ననుబాయఁగాలేక • ఘన భాగ్యభోగముల్
విడనాడి, ప్రేమ నా • వెంటవచ్చి
మత్పదాంబుజసేవ • మహిత సౌఖ్యప్రద
మంచును మదిలోన • నెంచి; యచట

ప్రథమాంకము

పడరాని కష్టముల్ • పడి; దశకంఠుచేఁ
జెఱబెట్టఁగాఁబడి • చిత్తమందు

తే. గీ. నధిక దుఃఖంబు నందుచు • ననవరతము
నన్ను మదిలోన నెంచుచు • నాతిమిన్న
కాలమ్ముఁ గడిపితివి లం • కాపురమునఁ
దెలియదా నాకు నీ మది • జలరుహాక్షి!

అరణ్యవాసమున నాతో నెన్నియిడుములఁబడితివి. ఆ కష్టములన్నియుఁ దీరినవి. ఆ దినములు గడచినవి.

తే. గీ. శుభదినంబులు చేకూరెఁ • జూచినావె
గర్భవతివైతి; వింక ని • క్ష్వాకువంశ
వర్ధనుండగు పుత్త్రునిఁ • బడయఁగలవు
నీకుఁగలకోర్కెఁ దెలుపుమీ • నీలవేణి!

గర్భవతివైయున్న నీ కోర్కెలఁ దీర్పవలయునని గురుజనంబులుగూడ నా కాజ్ఞాపించియున్నారు.

సీత—నా [illegible]డవగు నీవు నాకు భర్తవైతివి. నీకృపయే చాలును. అయినను నీ వడిగితివిగానఁ జెప్పెదను. గంగాతీరారణ్యమున నున్న మునిపత్నులం గలసి యొక్కదినముం [illegible]గోర్కె జనించినది.

శ్రీరా—రమణీమణీ! ఇదియేకదా నీ కోరిక? రేపో, మాపో, లక్ష్మణుని దోడిచ్చి పంపించెదనుగాక! (ఇంచుక యూరకుండి) ప్రాణేశ్వరీ! మన మీ ప్రాంతమున నించుకసేపు విహరించి పిదప గృహంబునకుఁ బోవుదము రమ్ము.

[అనుబంధము 1.]

(నిష్క్రమించుచున్నారు.)



సంపూర్ణోత్తర రామాయణము.

రంగము:—అయోధ్యయందు చాకలివీధి.

[ప్రవేశము:—ఎల్లియు, వెంకడు.]

ఎల్లి—(కొంచెరతో ప్రవేశించి) నాను సెప్పినమాటలూ కొట్టించ కొస్తా వుయేంటి?

వెంక—యేంటి నువ్వుసెప్పేమాట! నీయమ్మానీసిగ్గొయ్య! యీలాంటి పనులు సేస్తూ నాకొంప తీస్తున్నావు. ఆ డెవడే నీతో సరసాలాడుతున్నాడు? అది సెప్పు, తల తెగ్గొడతాను.

ఎల్లి—ఆడెవడో యెవరికి తెలుస్తాది. దాసీపోయెవాడెవడో నాతో సహాచ్యాలాడదంగావు?

వెంక—అదుమాట్లాడవే? [అనుబంధము ౨.]

ఇన్నాళ్ళనుంచి యేమోలే అనుకొన్నాను. నీ దంగతి యిప్పట్టాల తెల్సింది. ఆ డెవడు నీతో మాట్లాడడానికి, ఆడి మన్నాలిస్తావా. యిప్పటికి గాడాలముండవు నా కొంపలో వుండొద్దు పో. దిక్కున్నచోట సెప్పుకో. (కొట్టును)

ఎల్లి—మా అట్టిరచ్చించేవాడికిమల్లె కొట్టుండావు.

[భద్రుడు—ప్రవేశము.]

భద్రు—(తనలో) ఏమి! ఈ చాకలి తనభార్యను నడివీధియందుఁ గొట్టుచున్నాఁడు. పోయి వారింతునా! (ఆలోచించి) భార్యాభర్తల కలహమునం దితరులు ప్రవేశించుట తప్పని పెద్దలు చెప్పుదురు. అయినను నీ చాకలిదానిం జూచిన నాకు మిగుల జాలికలుగుచున్నది. నెమ్మదిగా వానిని సమీపించి వారించెద గాక. (చాకలివానిని సమీపించి) ఓరీ! నీకు భార్యయే యగుఁగాక. ఏల యింతగాఁ గొట్టెదవు? నడివీధియందిట్లు పోరాడుట తగదు.

వెంక—కువ్వావరయ్యా? అలీ మొగుళ్ళు కొట్టుకుంటారు. తిట్టు కుం టారు. మర్దనీకేల? యీలాటి తప్పుడుపనులు చేస్తే వూర వూరుకొంటారు? పెళ్ళిసేసుకొన్న నే నుండగా యీముండ కక్కూర్తి పనులు సేస్తుంది చిగ్గుచరంలేక! (కొట్టును.)

ఎల్లి—ఇదుగో! ఇదుగో! నన్ను కొట్టొద్దు, పెద్దమనుషులతో సెప్తాను. కూడేత్తున్నాం కదా అని కొడ్తే పడ్తాననుకొన్నావా యేంటి!

[అనుబంధము 3.]

వెంక—ఓసిముండా! ఎదిరిత్తుంటావు! నువ్వు నా కొంపలోనుంచి వెళ్ళిపో. ఇదేం శ్రీరాముడనుకొన్నావా యేంటి, రావణా సురుడు యెత్తుకొనివెల్లి లంకలో యేడాదుంచుకొన్న సీతను మళ్ళీ తెచ్చుకొని కాపరంచెయ్యడానికి? పో ముండా-పో- నువ్వు పోతే యింకోత్తి. (కొట్టఁబోవగా ఎల్లి నిష్క్రమించును. వెంట, వెంకడుగూడ బోవును.)

భద్రు—(తనలో) ఆహా! ఈరజకుల కలహంబున శ్రీరాముని సంగతి కూడ వచ్చినదే. నే నీ వీధిని నిప్పుడేలవచ్చితిని? ఇయ్యది శ్రీరామునకుఁ జెప్పక తప్పదే.

చ. పురమున నుండు వార్తలను • బొందుగ నారసి రమ్మటంచు, భూ
వరుఁడిటు లేల పంపె, నను • బంపిన, నాక, మఱొక్క వీధికే
నరుగక యేల యిత్రోవకు • నక్కట వచ్చితి; చాకివాండ్రు నే
నరయఁగ నేల, వీరి నుడు • లందున జానకి యేలరావలెన్?

శ్రీరామచంద్రుఁడు నన్నుఁ జూచి పురమున విశేషములేమని యడిగి నప్పుడు నే నీ సంగతి నెట్లు చెప్పుదును? చెప్పక యూరకుంటినేని యాతని కెట్లయినఁ దెలియక మానదు. నేనీవార్తఁ జెప్పినచో రాము నకుఁ బరితాపము గలిగెడును. ఎట్లుచేయుటకును దోచకున్నది. ఏమైననేమి చెప్పక తప్పదు. (నిష్క్రమించును)

సంపూర్ణోత్తర రామాయణము.

రంగము:—సభాభవనము.

[శ్రీరాముడును, భద్రుడును, ప్రవేశము]

శ్రీరా—భద్రా! పురంబునగల విశేషములు చెప్పుటకు నేడేల సంశ యించెదవు? నేను వినగూడని వార్త లేమయిన గలవా?

భద్రు—దేవా! నీ పరిపాలన సర్వవిధంబుల సౌఖ్యంబుగనుండెనని జనులు కడు సంతసించుచున్నారు. ఎవ్వనినోట జూచినను శ్రీరామరాజ్య మా చంద్రతారకముగ వర్ధిల్లవలయుననియే. వినవచ్చుచున్నది.

శ్రీరా—భద్రా! ఈ మాటలకేమి! ధరాతల పరిపాలనా భారము మిగుల కష్టము. ఎంతప్రయత్నించినను నేదియోని లోటుకల్గు చునే యుండును దానికేమి! నీ వేదియో విశేషముండు వార్త నే వినియుంటివి దానిని వినిపించుటకు సందియమందు చున్నావని నాకు తోచుచున్నది.

తే. గీ. మంచిదైనను గాకున్న • మనుజవిభుడు
పురమునందున్న వార్తల • సరిసి ప్రజల
చిత్తవృత్తులగన్గొని • తెలగవలయు
సంశయించెద వేటికి • సరగ జెపుమ.

ఒకవేళ ప్రజలు నా విషయమై యేదేని చెప్పుకొనుచుందురుగాక. అట్టిది నీవు నాకు దప్పక వినిపించి తీరవలయును.

భద్రు—(తనలో) అహో! ప్రభువు నొక్కినొక్కి యడుగుచున్నాడు. నేనేమిసేయుదును? నేనువిన్నవార్త యీతనికి దెలిసిన హో సీతనిచిత్తమున సంతాపము గలుగజేసినవాడ నగుదును. (ప్రకాశముగా) దేవా! పలువురు పలుతెఱంగుల జెప్పుకొను చుందురు. నేను విన్న విశేషము రాజ్యపరిపాలన సంబంధ మైనదికాదు, నీవు వినదగినదియుగాదు.

ప్రథమాంకము.

శ్రీరా—అట్లయిన నయ్యది యేదో విశేషమైన వార్తయే! అది యుంగాక యిది నా విషయమే యైయుండును. నా వద్ద వచించుటకు నీవు సంశయించుచున్నావు. నీ వట్టి సంశయం బును విడువుము.

భద్రు—మహారాజా! నేడు నేను విన్న విశేషము నీకు మనోవేదన గలిగించునని సంశయించుచున్నాను.

శ్రీరా—చెప్పినను వినదు. చెప్పకున్నచో మనోవేదనయే!

భద్రు—(తనలో) ఇక చెప్పకతప్పదు. (ప్రకాశముగా) దేవా! ఏమని చెప్పుదును? నేడు చాకలివీధిం బోవుచుండ, నయ్యెడ భార్యాభర్తలు చాకలివాండ్రు పోట్లాడుచుండిరి.

శ్రీరా—దానికేమి! ప్రతిసంసారమున నిట్టికలహములు సాధారణ ముగ గలుగుచునే యుండును. ఇదియు గాక ప్రతిమానవు డును దేని యొక చింతయుండితీరును.

మ. [illegible] చింత, [illegible] తానాధ్యాత్మచింత; [illegible]
ఖ్యము [illegible] తయును [illegible] ద్యంబుండిన [illegible]
[illegible] ఘోరసంసారకూ
పమున [illegible] వారికెల్ల నిది సం • ప్రాప్తించు సున్మార్గమం.

ఇక భార్యాభర్తల కలహం బెంతటిదా, దానింగూర్చి విశేషముగ చెప్పనక్కర లేదు.

సీ. తనలోడి తులకు • ఘన భయోదాములు [illegible]
దనకు సేవని యొప్పు • వనటగుందు
తనవారువచ్చిన • ఘనముగా [illegible] లేదే
యని మది దలంచి [illegible] • య్యంబులాను
సమితి ధనంబును • వాంఛింపలేదంచు
నిప్పుడు జూచిన • చెప్పుచుందు

చీటికిమాటికిఁ • శోకాక్షుఁజూపుచు
నే నెపంబునో, కల • హించుచుండు.

తే. గీ. [illegible] బుస • నింతులందు
సహజ[illegible] [illegible]గాములు, క • లహావహనము
నివిమెకా కారణము నే • [illegible]లదు
కలహముంపని [illegible]యో • కాస[illegible]దు.

ఆ రజకుల కలహం [illegible] [illegible]ను [illegible]శేషము నాకనితివా?

భద్రి—రామచంద్రా! [illegible] నని [illegible] వ్వక తిప్పసయ్యెను.
[illegible] తన [illegible] [illegible]ము « నేను [illegible]లుటకు,
[illegible] బడ, లొక [illegible]త్సరము లంకయం
దుంచు[illegible] సీత[illegible] [illegible] [illegible] [illegible]లుటకు శ్రీరాముఁ
డను [illegible] » [illegible].

శ్రీరా—(తనలో) [illegible] వాకి గవాక్యమువింటని!

చ. [illegible] నజ[illegible] [illegible]చు [illegible] • ధైర్యము[illegible] [illegible]
[illegible] వెచ్చ[illegible] • మొప్పగి నేఁ[illegible]చునుం[illegible] రామధూ
[illegible] [illegible] • చా మ[illegible] [illegible] నే,
మన[illegible] [illegible] చును • [illegible] [illegible] దోచ[illegible]య్యెడిఁ

[illegible]కరంబున, [illegible] మహా[illegible] యుని యగ్నిహోత్రి[illegible] చెప్పినంగదా నే నామెను గ్రహించితిని. ఇ[illegible] నేనేమిసేయుదు[illegible] దుర్యశంబంది [illegible]ంచుటక[illegible] [illegible]మే మేలుగదా! నే నెట్టుసని నిందను [illegible]సవలయును.

భద్రి—(తనలో) ఈ మాటవిన[illegible]నే రాముఁడు దీర్ఘాలోచనా త
త్పరుఁడైనాఁడు. [illegible] [illegible]యమున[illegible] ంత ప్రవేశించినది.
తుదకిది యెట్లుమూరునో [illegible]యకున్నది. (ప్రకాశముగా)

ప్రథమాంకము.

రామనరపాలా! సురాపానమత్తచిత్తుండై రజకుడు తెలియక
నిన్నుఁగూర్చి యట్లు ప్రేలిన యా రజకుని శిక్షింపవలయును.

శ్రీరా—భద్రా! నీ వెంత వెఱ్ఱివాఁడవు! ఆ రజకుఁ డేమిచేసెను
అకారణముగా వాని నేల శిక్షింపవలయును? లోక మనేక
విధములఁ జెప్పుకొనుచుండును. ప్రజలను గడుఁ బ్రేమతో
నరయవలయుఁగాని శిక్షింపరాదు.

ఉ. ధరణీభారము నిర్వహించు నతఁ డా • త్మక్షోణిలో సంచరిం
చరుఁడాయత్తమనంబుతోఁ జరియుచుం • గాపాడుటల్ మాని, ని
ష్ఠురతన్ రాజ్యమదాంధవృత్తిఁ బ్రజలం • గారింపఁగాఁ జెల్లద
ప్పురుషుం డీగతిఁ ధర్మహానియుఁ జిర • స్థాపారంబు గాకుండునే?

(కొంచె మాలోచించి) నీవు పోయి నా యాజ్ఞగాఁ దెలిపి తమ్ములను
దోడ్కొనిరమ్ము.

భద్రు—చిత్తము (నిష్క్రమించును.)

రా—(తనలో) అక్కటా! నే నెట్టియిడుమలపాలైతిని! ఈ యప
వాదుఁ బాపుకొనుటకు నే నేమిచేయుదును? (ఆలోచించి) చేయు
ట కేమున్నది? సీతను బరిత్యజించుటయే కర్తవ్యము. (ఆలో
చించి) హా! సీతను త్యజించుటయా? ఎంతకష్టము!

సీ. నను బాయఁగాలేక • నా వెంట వనవాస
మునకుఁ దాను వచ్చిన • పొలఁతిమిన్న
ప్రాణేశు సేవయే • పరమసౌఖ్యమటంచు
భావించి మించిన • పరమసాధ్వి
నను బాసి లంకలో • నను గూర్చి యెందుముఁ బ్రాణ
ములఁ దాల్చియుండిన • పూజ్యచరిత
ఘన సాధ్వియంచును • ననలుచేతను సాక్ష్య
మిప్పించి యొప్పిన • మెరుగుఁబోఁడి

సంపూర్ణోత్తర రామాయణము.

తే. గీ. అట్టిసకలసద్గుణశీల • యైన సీత
నాదుప్రియకాంత నీ యపవాదకొఱకు
విడిచి జీవింపగలఁనెటో • బుడమియందుఁ
గటకటా! యెంత కష్టంబు • కలిగెనాకు!

ఆమెను బరిత్యజింపక యుంటినేని నా యపవాదము మేరలేక యుండు ను. (విచారించుచున్నాఁడు.)

[ప్రవేశము: లక్ష్మణ భరత శత్రుఘ్నులు.]

భర—(తమ్ములఁజూచి) తమ్ములారా! మనల నింతతొందరగ నగ్రజుఁడు రావించుటకుఁ గారణ మేమైయుండునో కదా!

లక్ష్మ—ఏదియో యొక విశేషముండియుండును.

శత్రు—ఇదుగో! రాజభవనము ప్రవేశింపఁగ నున్నవారము.

భర—(పరికించి) ఏమిది! అగ్రజుఁడు చే సిగ్గున్నవాఁడు!

తే. గీ. పూర్ణచంద్రునిఁ బోలు నీ • వక్త్రము నేఁడు
కాంతి తగ్గియున్న దిదేమి • కారణంబు
చిత్తమెంతయు వికలతఁ • జెదిరియున్న
కరణిఁ దోఁచుచున్నది కనఁ • బాయకలయు

లక్ష్మ—అవును. ఏతదుద్దీక్ష విచారనిమగ్నుఁడై యున్నట్లు దోఁచెడి.

శత్రు—అన్నలారా! ఇప్పుడే మన కంతయుఁ దెలియునుగదా! అగ్రజుని సమీపింతము రాఁక.

[ముగ్గురును శ్రీరాముని సమీపించుచున్నారు.]

శ్రీరా—(తమ్ములనుజూచి) తమ్ములారా! వచ్చితిరా! ఇటఁ గూర్చుండుఁడు.

ప్రథమాంకము

[అందఱును నాసీనులగుదురు]

లక్ష్మ—(శ్రీరాముని జూచి) అగ్రజా!

చ. జనకుని సత్యశాసనము • సమ్మతిఁ బాలన సేయఁగోరి, య
వ్వనులకు నేగునాఁడయిన • భావమునందునఁ జింతయింతయుం
గన వది నేఁ డకారణము • గానఁగవచ్చెను నీదు మోమునన్
ఘనమగు చింత నేఁడు, పగఁ • గానఁగ లేని వచింతువే కృపన్?

భర—అన్నయ్యా! నిత్యసంతోషివై యుండు నీకు నేఁ డేల చింత కలిగెను?

శత్రు—అగ్రజా! [illegible] కారణమేమి?

శ్రీరా—తమ్ములారా! [illegible] మనుజునకుఁ జింతగాక సం
తోషమెట్లుండును

భర—అట్టి [illegible] నీకిప్పుడు వచ్చినది?

శ్రీరా—వచ్చుట [illegible] చింతకుఁ బాత్రుఁడ [illegible]

భర—ఏమీ! నీకేమి [illegible] వచ్చినదా?

సీ. జనులెల్ల [illegible] • [illegible]ముల్ దప్పక
ధర్మము [illegible] • [illegible]
కలవు [illegible]లు లేక • [illegible] రాజ్యంబు
[illegible] ప్రజవృక్ష • [illegible]చుండె
వర్షక్రమ[illegible] • [illegible] రాజ్యమంతయుఁ
బాడిపంటలతోడఁ • బ్రబలుచుండె
ధర్మమార్గాను వ • ర్తనను వ్యాపార మ
త్యంతమౌ వృద్ధితో • నలరుచుండె

తే. గీ. రామరాజ్య మాచంద్రతా • రకము ధరణి
వర్ధిలుంగాక యంచును • ప్రజలు ముదము
నందుచున్నార లట్టిచో • నపయశంబు
గలుగుటెందుకు నీకును • లలిత చరిత!

లక్ష్మ— సీ. చిన్నారిపొన్నారి • చిఱుతకూకటినాఁడు
గాధేయు యాగంబు • గాచినావు
పదరజంబుఁ బఱపి • పాషాణమైన ము
నీంద్రసతినిఁ గృప • నేలినావు
క్షత్రియాంతకుఁడును • గర్వశాలియునైన,
పరశురాముని భంగ • పఱచినావు
ఖరదూషణాసుల • ఖండించి వనవాస
తాపసులకు ప్రీతి • బాపినావు
తే. గీ. యొక్క కోలను వాలిని • నొంచినావు
నిఖిలదిక్తటకీర్తిని • నించినావు
మర్త్యశంబేమి! నీకేమి! • శోచదవ్యో
రవికులాంభోధిసోమ! • శ్రీరామనామ!
మ. సమరక్షోణితలంబునన్ దశముఖుం • శౌర్యంబు దీపింప, దు
ర్గమ దోర్దండ పరాక్రమంబున నెసన్ • దర్పంబు దూలించి; యు
ద్యామర శ్రేణికిఁగూర్చి మోదము; సమీ • వ్యాప్తకీర్తి న్నార్జించినా
వు; మహాత్మా! యిపుడేల మర్త్యశేముని • బొందెద్ గృపం దెల్పుమా
శత్రు— సీ. రాజేల్లుచున్నావు • రాజులెల్లరు నీదు
పాదపీఠిక దాల్చ • వందిమొక్క
పాలించుచున్నావు • ప్రజలెల్ల తండ్రిగా
యుంచును మోదంబు • నందునట్లు
కావించుచున్నావు • ఘనధర్మకార్యముల్
బృందారకులుగూడ • వెఱగునంద
రక్షించుచున్నావు • రహిసీత శరణార్థు
లను లోకమంతయు • వినుతిసేయు

తే. గీ. సకలవిషయములందు, య • శంబుగాంచి
ధర్మమూర్తి వటంచును • ధరణియందు
బరగుచుండిన నీ కప • వాద మేమి
యమ్మతముదోచెఁ జెప్పుమీ • యవనిపాల.

శ్రీరా—తమ్ములారా! ఎట్టివారైననేమి! నేటి కిట్టపవాద మందితిని లంకానాథుఁడగు రావణుఁడు గొనిపోయి యొక సంవత్సరము లంకయం దుంచిన సీతను మరల దెచ్చుకొని రాముఁడేలుచున్నాఁడని జనులు చెప్పుకొనుచుండిరట. ఇంతకంటె నప వాద మేమి గావలయును?

లక్ష్మ—(కోపముతో)

ఉ. నీచుఁ డొకింత గర్వ, ము • నిషిద్ధుఁడు గొంటు యూడ్చ, నాత్మసం
జాతులరీతి సాకుచు • సాకుచు, సజ్జనరక్షణంబు, దు
ష్టాతతశిక్షణంబు వెల • యంగను రాజ్యము సేలు రామభూ
నేతను నీగతిం బలుకు • నీచుని జిహ్వము గోల్లనేయవే.

ఆ! దురాత్మా! ఎవ్వఁడవురా నీవు? సుమిత్రాకుమారుఁ డు మహోగ్ర
ధాగ్నిసిఁ బ్రజ్వరిల్లఁ జేసితి?

శత్రు—(శ్రీరామునిఁజూచి)

మ. అనుమానం బొకయింతపూనక సము • ద్యత్పుణ్యచారిత్రుని
నిను నీరీతిని నిందలం బలుకు నా • నీచాత్ము జిహ్వంబు మ
ద్ఘనఖడ్గంబున ముక్కముక్కలుగ నే • ఖండించివైతుఁక్, మనం
బున సంతాపము మానుమయ్య! యనఘా • భూపాలచూడామణీ.

పూతచరిత్రయు, జగన్మాతయు నగు సీతను నెవ్వఁడీరీతిని సాహస
ముబూని పలికెనో యా దురాత్ముని వెదకింతుకే?

భర—(కోపమున)

[illegible] దురాత్మా! ఇది యింతయు [illegible]
[illegible] నిజాంగనను, సకల ధర్మచరిత్ర, సుశీల, సాధ్వి, న
ష్టుచినుతనీగతులంబలుకక బోలుని సాహసలీలలు, చూడుమింకని
న్నవిరళవిక్రమంబునను నాజిసిగూల్చెద దుర్మదాధమా!

(రాముని జూచి) రామచంద్రా! లోకమాతయగు సీత నీరీతి నాడిన దురాత్ముని నా ఖడ్గరాజమునకు బలియొనరించి తీరెదను.

రా—తమ్ములారా! శాంతింపుడు. మీకోప మెవ్వరిపై జూపుదురు? మనము నోరు మూసికొనవచ్చునుగాని లోకము నెట్లు మూయగలము. (కొంచెము యోచించి) మీరే నాకు జుట్టములును, బంధువులును, ధనమును, ప్రాణంబులునై యున్నారు. మీరే నన్ను భక్తివిశ్వాసములతో సేవించుచు నన్ను రాజ్యధౌరేయునిగా జేసినారు. అట్టిమొదటి [illegible]యమును మీకే [illegible] యున్నది. దానవుని చెర [illegible]కొని పోయినకాంతను సాధ్వియని తెచ్చుకొని శ్రీరాముడేలుచున్నాడని జనులాడు వాక్యములు నా హృదయమునకు నిశితాగ్రబాణములవలె నాటినవి. (లక్ష్మణుని జూచి) తమ్ముడా! లక్ష్మణా! మున్ను లంకాపురమందు రావణవధానంతరంబున సీతను స్వీకరింపనని పలికి, యగ్నిం బ్రవేశింపుమని నుడువ, నామె యట్లొనరించుటయు, దేవతలామెను నుతించుటయు నీవెఱిగియే యుంటివి. అదియుంగాక, యీ సమయమున నగ్నిహోత్రుడువచ్చి «సీత మహాసాధ్వి»యని పలుకలేదా మూఢులిట్లుపలుకు రెక్కడ పలుకుదురోయని తలంచియే నేనామెను నగ్నింబ్రవేశింప జేసితిని. మూర్ఖులదియైనను భావింపరైరి. (అందరిని జూచి) అనుజులారా! దుర్యశమంది జీవించుటకన్న మరణించుటయేమేలు. కావున నిందలో[illegible]

కొన్నటకే సీతను బరిత్యజింపఁ దలంచితిని. సీతయే యననేల? అవసరమగుచేని బ్రాణములనైన నంతకన్న నెక్కుడగు మిమ్ము లనైన విడిచెదను. సీత సాధ్వియే యగుఁగాక! లోకాపవాద భీతికై యామెను బరిత్యజించెదను. (ఇంచుక యూరకుండి భరతుని జూచి) భరతా!

తే. గీ. డెందమందున నిసుమంత • సందియంబు
బొందక, జనకభూపాల • పుత్రి నిప్డు
విపినభూములయందున • విడిచి నాకు
మోదమును గూర్పు మీ యప • వాద బాయ.

భర— [అనుబంధము 4]

మ. ఎవడో పామరుఁ డాడు వాక్యములఁ ని • ప్రీతి నాలించి శ్రీ
యవనీపుత్రిని నీవు ధర్మమను గానే • యరణ్యోర్వికిన్ బాములన్
భువిఁ గల్పింపఁగ నేలఁ? నీ యెఱుఁగవే • పావకసాక్షి సౌశీల్య మో
యవనీపాల కిరీటదీపితపదా • నానిన్ద్యయో? రాఘవా!

అగ్రజా! నేనెప్పుడును నీ యాజ్ఞకు బద్ధుఁడనై యుండువాఁడను. పరమ పావన చరిత్రయగు నామెను బరిత్యజించుట ధర్మముగాదని చెప్ప సాహసించినందులకు నన్ను మన్నింపుము.

శ్రీరా— మీ రెవ్వరును నా కడ్డగింపవలదు. (భరతుని జూచి) భరతా! నీవు సంశయింపక సీతను గాననంబున విడచిరమ్ము.

భర— రామచంద్రప్రభూ! నా చిత్తవృత్తి నీకు సంపూర్ణముగ దెలియును. ఎప్పుడును నీ యాజ్ఞను మీరినవాఁడనుగాను. కాని యీ విషయమున నా చిత్తమొకింత వెనుదీయుచున్నది.

చ. క్షితితలమెల్లఁ బుత్రుని • చేతను నేలఁగఁ జేయ; జానకీ
పతిని నరణ్యభూములకు • బంపను గైకయటంచు నచ్చె, నా

కలిశిఖరమైననింద ; యది • యట్టులెయుండఁగ ; సీత నిప్పుడే
గతిని వనాళి వీడుదు జ • గంబు హసింపదె రామవాగ్రణీ!'

దేవా! నేనీ కార్యము చేయఁజాలను. నన్ను క్షమింపుము.

శ్రీరా—(శత్రుఘ్నునిఁజూచి)

తే. గీ. చిన్నతమ్ముఁడ! నీవైన • సీత నిప్పు
విపినభూములయందున • విడచిరమ్ము
నగ్రజుండనైన నేను గు • ర్వాజ్ఞమీఁగనుట
మంచిదా? మీఱి నడచిన దో • షించి చూడ.

శత్రు— [అనుబంధము 5]

సీ. భూదేవి పుత్రిక • పొంగ నొప్పెన్, ధర్మ సమ్మో
దినకారాము కొప్పెను • నెఱవేణి
జనకభూపాలుని • వంశంబుల కతిముద్దు
గా నెరిగినయట్టి • కాంతమిన్న
సాధ్వియై యుండుచు • సర్వభక్షకునిచే
బేరంగ గెలసిన • విశుద్ధమూర్తి
నిన్నుపాదాంబుజసేవ • తప్ప నన్యమెఱుఁగ
క మెలఁగుచుండెడి • కమలనయన

తే. గీ. అట్టి పరమపావనశీల • యైన సీత
నెట్లు వనములందుఁ బడంచి • యేగుదెంతుఁ
జేయఁజాల నీ కార్యంబు • చేయఁజాల
నన్ను క్షమియింపుమయ్య భూ • నాథ చంద్ర!

అగ్రజా! ఇట్టి దారుణమైన కార్యమును నేనెట్లుచేయఁగలను?

శ్రీరా—(తనలో) శత్రుఘ్నుఁడుగూడ నామెను నరణ్యములకుఁ గొని పోవఁజాలనని పలుకుచున్నాఁడు. కల్మషరహితయుఁ బూత చరిత్రయునగు నామెను లోకాపవాదమునకు భీతిల్లి కఠినమ

తినై విడుచుటకు నేను సమ్మతింపుచుంటిని కాని వేరేల సమ్మ
తింతును? కానిమ్ము. లక్ష్మణుడు తప్పక నా యాజ్ఞ పాలిం
చును. (లక్ష్మణునిఁజూచి) సౌమిత్రీ! నీవు నాకెంతయు
గూర్చు భక్తుండవు. నన్నెడఁబాయఁజాలక సమస్తభాగ్యముల
ను, భార్యను విడచి నా వెంట నరణ్యములకరుదెంచి నిద్రాహార
ములుమాని నన్ను సేవించితివి. ఇప్పుడీ కార్యభారము నీభుజ
స్కంధమునందుఁ బెట్టుచుంటిని. సీతను నీ వరణ్యములయందు
డించి రావలయును. ఆమె నెట్లుతోడ్కొని పోవుదువా యని
నీవు చింతింపవలదు. మీ వదినె గంగానదీతీరంబుననున్న తపో
వనంబులఁ గాంచి, మునికన్యకల దర్శించి రావలెనని కోరిక కలదని
నాతో నుడివియున్నది. ఆమెను నీ వానెపంబున రేపు సూ
ర్యోదయమున సుమంత్రిచోదిత రథారూఢనుఁ గా జేసి భాగీ
రథీతీరమున వాల్మీకాశ్రమ సమీపమున విడిచి రమ్ము.

తే. గీ. పతిసుతులేమి కాముండు • క్షితితలమున
కామునకు లేదు సతి, యా • రాజముఖికి
నాకు ఋణముదీరెను నిట్లు • గాకయున్న
వచ్చునే! లక్ష్మణా! యప • వాదనేడు.

లక్ష్మ—(తనలో) అకటకటా! నేనిప్పుడేమిసేయుదును! ఇక్కార్యము
నేను సేయనని పలికితినేని యీ యనఘున కాగ్రహము
వచ్చునేమో? అతఁడు నన్నుఁ దన యాజ్ఞాశృంఖలమున
బంధించివైచినాఁడు. కానిమ్ము నెమ్మదిగా నిట్లు చెప్పిచూచె
దగాక! (ప్రకాశముగా)

సీ. ఏకాంతకై నీవు • శ్రీకంఠుచాపంబు,
ఖండించి సత్కీర్తిఁ • గాంచినావొ

ఏకోర్కెకై నీవు • క్రూరుడైన విరాధు,
నవలీలగా ద్రుంచి • యలరినావొ
ఏలేమికై నీవు • వాలిని నొక్కకోలఁ,
గూలఁజేసి యినజు • నేలినావొ
ఏయింతికై నీవు • నెల్లలోకములేచు,
దశశిరస్కునిఁగూల్చి • ననరినావొ

తే. గీ. అట్టి ప్రియభామ, గుణశీల • సలఘుచరిత
సాధ్విలోకైకమాత శ్రీ • జనకపుత్రి
సీతవిడనాడ ధర్మమే • చిత్తమందు
దలఁచిచూడుము నామాట • లలితతేజ!

మ. పదునాల్గేడులు ఘోరమౌ వని వసిం • పం బోవు నీవెంట
మ్ముదముల్ బొంచుచువచ్చియయ్యెడసుఖంబుల్ దుఃఖముల్ జూడకే
పదదాస్యంబొనరించి నీకు త్రిజగ • ద్విఖ్యాతినిం గాంచె [illegible]
మ్మది రాక్షీమణి కీర్తిపాట్లు మరల్ • బ్రాప్తింపగాజూతువే.

మ. అలలంకాపురమందు నయ్యనలు • డాహ్లాదంబుతో వచ్చి యీ
జలజాక్షీ సుశీల, సాధ్వియని యి • చ్చంజెప్పడే యట్టివోఁ
గలకంఠిన్ భవదీయ దాస్యకల నా • కామున్ ధరాపుత్రికన్
విడనంబాడితివె నీకు రామనృపతీ • వీక్షింపుమా సత్కృపన్.

శ్రీరా—లక్ష్మణా! నీకు నాయందున్న వాత్సల్యమెట్టిదో నేను సంపూర్ణముగ నెరిగియుండియే నిన్నీ కార్యమున నియోగించితిని మీవదినపైనున్న ప్రేమచే నట్లు పలుకుచుంటివి. నీవు నా మాటల కన్యథా పలుకకుము. నే నామెను లోకాపవాదఁ బాపుకొనుటకై పరిత్యజించుచున్నాఁడను.

ఉ. కాన మదాజ్ఞపైన జన • క ప్రభుకూతురు సీత నెట్టులో
కానవభూముల్ విడిచి • గ్రక్కునవచ్చి మదీయకీర్తి భూ

జానులయందు నిల్పునటు • సమ్మతిజేయఁగదయ్య తమ్ముఁడా
మానసమందుఁజేర్చ కయ • మానమొకింతయుఁ బొమ్ము పొమ్మికన్
(భరత శత్రుఘ్నులనుజూచి) తమ్ములారా! రండు.

[శ్రీరాముడు భరత శత్రుఘ్నులతో నిష్క్రమింతురు]

లక్ష్మ—(తనలో) ఇప్పుడు నేను శ్రీరాముని యాజ్ఞ ననుసరించి తీర వలయును. ఇక నేను సీతా మహాదేవినిఁ గానసంబులయందు విడచిరాక తప్పదు. (సీత నుద్దేశించి) హా! సీతా! పరమపావన చరితా! నీవుపుట్టినయింట నేమిసౌఖ్యంబుఁ గాంచితివోగాని మెట్టినయింట మాత్రము సుఖమన్నమాట యెఱుంగవైతివి. నీ జీవయాత్రయంతయు విపినములయందే గడపుమని బ్రహ్మ వ్రాసెనుకాబోలు! (ఇంచుక యూరకుండి) ఇంక నేను విచారించి నందువలనఁ బ్రయోజనము లేదు. (ప్రక్కజూచి) సేవకా!

సేవ—(ప్రవేశించి) ఏమి సెలవు?

లక్ష్మ—నీ వరిగి సుమంత్రుని నా మందిరంబునకు రమ్మని నామాటగాఁ జెప్పుము.


సేవ—చిత్తము. (నిష్క్రమించును.)

లక్ష్మ—అహా! నేనెంతదారుణమైన కార్యము జేయవలసివచ్చినది!

(అనుబంధము 6) (నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.





శ్రీ

సంపూర్ణోత్తర రామాయణము.

ద్వితీయాంకము.

—0—

రంగము:—అరణ్యము.

ప్రవేశము:—రథముపై లక్ష్మణుఁడు-సీత-సుమంత్రుఁడు.

సీత—(తనలో) అక్కటా! ఏమికారణమోగాని నా మనంబంతయుఁ గలఁతనందుచున్నది. గృహము విడిచినది మొదలుకొని నాకన్నియు నపశకునములే యగుచున్నవి. (లక్ష్మణునిజూచి) లక్ష్మణా! మునకన్నియు నపశకునములే యగుచున్నవే గాని నా చిత్తమున నదియొక విధమగు భయముఁ గలుగుచున్నది.

సుమం—(తనలో) సామాన్యముగా ముందు వచ్చు నపాయము సూచించుటకు దుర్నిమిత్తములు దోచుచుండునో, లేక చిత్తమున సంతాపములు గలుగుచుండుటచో సంభవించుచుండును.

లక్ష్మ—(తనలో) రామాజ్ఞఁగొని కఠినచిత్తుఁడనై యీమెను ఘోరారణ్యమునకుఁ జేర్చితిని.

ఉ. కాననభూమియందు నినుఁ ◆ గ్రక్కున వీడుమటంచు రామభూ
జాని యనుజ్ఞనిచ్చెనని ◆ చానకు నెట్లువచింతు; జెప్పినన్
మానసమందు దుర్భరము ◆ మాత్రియుబూనక చింతనొంది యీ
జానకి యేమిసేయునొకొ ◆ సాహసమూనుచుఁ దోచదయ్యెడిన్.

ద్వితీయాంకము.

ఇప్పుడు నే నీమాటల్లు వచింపఁగలను? (ప్రకాశముగా) అమ్మా! ఈ యుపశకునములు మనల క్షేమిసేయఁగలవు?

సీత—నీవు చెప్పినమాట నిశ్చయమే. తాపసకన్యల దర్శించి నేఁదెచ్చిన భూషణాంబరములు వారికొసంగి మనమిప్పుడే పురంబునకు మరలిపోవుదము.

చ. ధరణితలేంద్రు నానతిని • దద్దయుఁబూని పవిత్ర భూషణాం
బరములు తాపసోత్తముల • పత్నుల కీయఁగఁ బోవుచుంటి; నీ
వరయఁగ వెంటనుంటివి, శు • భప్రదకార్యముగాదె చేయఁగా
మరది! తలంచినా నిపుడు • మానసమందున భీతియేటికిన్?

లక్ష్మణా! ఇప్పుడు మనము వాల్మీకాశ్రమమునకే పోవుచుంటిమా?

లక్ష్మ—(తనలో) నే నీమెకేమని చెప్పుదును? ఆ కనిపించు మార్గము వాల్మీకాశ్రమమునకే పోవును. కాని యీమెను నే నిప్పుడు గంగాతీరమునకు జేర్చి యచ్చట విడచెదఁగాక. సమీపము నందే వాల్మీకాశ్రమమున్నది. (సుమంత్రునిజూచి) సుమంత్రా రథమును త్వరగా నడిపింపుము.

సీత—సౌమిత్రీ! నామనసేగున వంతా మంతకంతకధికమగుచున్నది.

సీ. కరుణ యించుకయు లేక • క్రూరమ్ము మనలను
నడవికి బంపించు • నప్పుడైన
మాయాకురంగంబు • మనలను వంచించి,
నాత్మేశు నెడబాపి • నప్పుడైన
తపసివేషముతోడ • దశశిరుండుఁడువచ్చి,
వేగ నన్గొనిపోవు • వేళనైన
లంకాపురమున ని • శ్శంకతో దైత్యకాం
తలు నన్ను బాధించు • తఱినినైన

తే. గీ. నాకెగియుండనిచింత నే ◆ డేమొగాని
కలుగుచున్నది మదిలోన ◆ లలితచరిత!
కారణం బిమంతయుఁ ◆ గానరాదు
మరలిపోదమా నగరికి ◆ మగడ! యిప్డు.

ఇట్టి మనోవికారము మున్నెన్నఁడును నాకెగియుండదు. మార్గమున శకునములన్నియు దుశ్శకునములేయైనవి. ఇదియంతయుఁ గాక నా మనంబున దిగులుపుట్టుచున్నది. జగంబంతయు సంధకారముతో గప్పఁబడినట్లు తోఁచుచున్నది. నా కేమియుఁ దోఁచకున్నది. నా ప్రాణనాథుఁడగు శ్రీరామచంద్రుని విడిచి వనంబులయందుండు మునిపత్నుల నేలఁజూడఁ గోరితిని? పోనిమ్ము. కాంతలు హితాహితచింతలు లేనివారని తలంచి నన్ను వారింపక యమ్మహాత్ముఁడు నా యభీష్టమును దీర్పుట కేల సమ్మతించెను? సౌమిత్రీ! వాల్మీశ్వరుఁడు నన్నుఁ గాంచి "నీ మనంబున నెట్టికోరిక కలదో తెలుపు" మని యడిగినప్పుడు పదునాల్గువత్సరము లరణ్యంబున మెలంగినది చాలక, మరల నిట్టికోరికనే యేలఁగోరితిని? మరల నేమిదుర్దశ ఘటిల్లునో కదా! అయ్యయో నాకెంతవనము లే! హీనవలన రామభూపాలునకును, నత్తలకును, సుమిత్రలకును, మఱదండ్రికును నెట్టియాపదలును గలుగకుండుఁగాక!

లక్ష్మ—(తనలో) నిరంతరమును శ్రీరామచరణసాన్నిధ్యమున మెలంగు నీమె విధికృతమున నాతని సేవ నెడబాయవలసివచ్చెను గదా! ఇదిగో! గంగాతీరమును జేరుకొంటిమి. ఆవలితీరంబున నీమెను విడువవలయును, (ప్రకాశముగా) తల్లీ! నీవేమియు దిగులుపడఁబనిలేదు. నీవు మునిపత్నులను జూచినతరువాత సత్వరముగనే మనము పురమున కేగవచ్చును.

సీత—లక్ష్మణా! మనము గంగానదీతీరమునకు వచ్చినాము, ఆహా ఇది నేత్రపర్వం బొనరించుచున్నది. ఈ పవిత్రతీరముఁ జూచినంతనె నా సంతాపము పోయినది.

ద్వితీయాంకము.

లక్ష్మ—(తనలో) ఆహా! ఈమె యెంత యమాయకురాలు! గంగను జూచి సంతసించుచున్నది. నే నిక్కడ రథంబునాపి యీమెను గంగను దాటించి విడువవలయును. అకటా! యీమెను నే నెట్లు విడువగలను? లోకాపవాదకు వెఱచి శ్రీ మనోహరుఁడు నిన్నుఁ గాననంబులయందు డించివచ్చుమ్మని నాకుఁ జెప్పెనని సంపూర్ణ గర్భవతియగు నీమెతో నెట్లు చెప్పగలను? నేనెంత కఠినచిత్తుఁడను! ఆ రామచంద్రుఁ డీ కార్యము సేయుటకు నన్నే యేల నియోగించెను.

తే. గీ. ఈమె పరిపూర్ణ గర్భిణి • యెట్లు ఘోర
కాననంబుల విడనాడ • గలుగువాఁడ
(ఇంచుక యూరకుండి)
పాపకార్యము సేయంగ • బాలుపడిన
నాకు సద్గతి కలుగునే • లోకమందు?

ఏమైన నేమి! శ్రీరాము నియాజ్ఞ తప్పరాదుకదా. (విచారించుచున్నాఁడు)

సీత—(లక్ష్మణునిఁ జూచి) మఱఁది! నిముషములో నీ ముఖంబునందున్న కళ మాఱిపోయిన దేమి! నీ వెందులకో గాని చింతనందుచున్నట్లుంటివి.

సీ. హిమాచలమునుండి • యింపార జనియించి
భాగీరథియనెడు • భవ్యనామ
మును ధరియించె యీ • వసుధపై శోభిల్లె,
భోగవతియటంచు • బొల్పొందె
పాతాళమందున • సురసిద్ధసాధ్యయ
చ్చరముని సేవ్యయై • యత్యధమున
మందాకినియను నా • మంబుఁ దాల్చె,
వెలి పార్వతీశు జ • టాగ్రభాగ

తే. గీ. మందుఁ ధరియింపఁగాఁబడి • యఖిలలోక
సేవ్యమైనట్టి గంగ నీ • డించి, ముదము
సందడి విచార మీఁకిలి • డెందమందు
వందె దేటికిఁ జెప్పుమీ • యమలచరిత!

లక్ష్మ—తల్లీ! ఎండయందు వచ్చుటం జేసి నా మొగం బించుక వాడి యుండును. అంతకంటె మరేమియుఁ గారణములేదు. ఇదిగో! మన మిప్పుడీ గంగానదిని దాఁటి యావలకుఁ బోదము. (సుమంత్రుని జూచి) సుమంత్రా! నీవు రథముతో నిచ్చటనుండుము. మేము గంగదాఁటి మునిపత్నుల సందర్శించి వచ్చెదము.

సుమం—(తనలో) అక్కటా! [illegible] కష్టము! ఇంక లక్ష్మణుఁ [illegible] నా [illegible] లితిరముల విడచివచ్చును.

చ. ధరణికుమారి నా దశర • థక్షితిపాలుని పెద్దకోడలై
పరమగుణాఢ్యయైన రఘు • వర్యుని కెంతయు నూర్పు భార్యయై
వరమణిసౌధరాజముల • వాసము జేయుచునుండు నీమె ?
కరణి విధాత వ్రాసెఁగదె • కానన ఘోరములం జనంగఁగా.

(ప్రకాశముగా) లక్ష్మణా! [illegible] నా [illegible] కొని [illegible] ను

సీతయు, లక్ష్మణుఁడును, రథము దిగఁగా సుమంత్రుఁడు రథముతో నిష్క్రమించుచున్నాఁడు]

లక్ష్మ—(సీతం జూచి) అమ్మా! గంగ దాఁటుటకు నావ యిచ్చట సిద్ధముగ నున్నది. రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు.)

ద్వితీయాంకము.

రంగము:— గంగాతీరారణ్యభూమి.

[ప్రవేశము లక్ష్మణుడు, సీత]

సీత—లక్ష్మణా! మనకొఱకు తాపసాశ్రమములను గానిపింపక యున్నదేమి? ఒకవేళ మనము మార్గము తప్పలేదుగదా!

లక్ష్మ—(కన్నులనీరు గార్చుచున్నాడు)

సీత—మఱది! నీవు విచారించెదవేల? కన్నులవెంట జలమువచ్చుటకు గారణమేమి? తలయెత్తి మాట్లాడవేల?

లక్ష్మ—అమ్మా! పరిచారికాజనంబును నిరంతరంబు సేవింప, శుద్ధాంత సౌధంబున మెలంగుచు, శ్రీరామపదదాస్యము దప్ప నన్య మెఱుంగని నిన్ని ఘోర శార్దూల నివాసభూమికిఁ జేర్చితినిగదా యని చింతించుచుంటిని.

సీత—లక్ష్మణా! అట్లు జాలిపడవేల?

తే. గీ. మునివరుల భాగ్యలంగాంచ • మోదమొదవె
నను వచియించ శ్రీరాము • డాజ్ఞనిచ్చి,
పంపె నను నిన్నుఁదోడిచ్చి • భవ్యచరిత
చింతయేటికి దీనికి • స్వాంతమందు?

మీ యన్నగారి యాజ్ఞలేకుండ నన్నుదోడ్కొని రాలేదుగదా?

లక్ష్మ—తల్లీ! నే నంత యవివేకినా! (చింతించును.)

సీత—[అనుబంధము 7.] అట్లయిన నీ విచారమేల! నిన్నుఁజూడ నాకుగూడ దిగులుకలుగుచున్నది.

సీ. వరసౌఖ్యములఁ ద్రోసి • చిరభక్తి నన్నతో
నడవికి నేతెంచు • నవ్వుడైన
అగ్రజానుమతంగ • నరుగుమాయని నన్ను
నానాఁడు దూషించి • నవ్వుడైన

మిగుల ధైర్యము జేసి • మేఘనాథుఁడు నన్ను
నాహవంబున దాకి • నప్పుడైన
దర్పించి కైకేయి • దానవేంద్రుని శక్తి
నతితీవ్రముగ నేసె • నప్పుడైన

తే. గీ. ఇంచుకేనియు జంకించి • యెఱుఁగనట్టి
వాఁడ నిక్కట నే • నిట్లు వగవనేల
చెప్పుమా కారణంబును • చిత్తమందు
చేయి పెట్టి కలచినట్లు • లాయె మఱఁది!

లక్ష్మణా! ఎంతకష్టదశ వచ్చినను ధైర్యమును గోలుపోవువాఁడవు గావు; సర్వజనులును నిన్ను సుగుణాకరుండని నుతింపుచుందురు. అట్టియెడ నీ వెవ్వరి కష్టసేయ నూహించితివి? సౌమిత్రి! పరభామలన్న మాతృభావంబునను, పరధనమును గరళంబు తెఱంగునను, జూచుచుందువు. ఎవ్వరిని బరుషవాక్యములాడవు, అసత్యము పలుకవు. శ్రీరాముని దప్ప నన్య మెఱుంగవు. నీ విచారమేమి?

లక్ష్మ—(కన్నీరు గార్చుచు) తల్లీ! నే నొక జననిందిత కృత్యము చేసితిని అందులకై వగచుచుంటిని.

సీత—నీవు చేసిన జననిందితకృత్యమేమి? మీ యగ్రజుఁడు నిన్ను మన్నింపక నిరాకరణ జేసెనా? లేక నీకేయున్న పితృ భక్తి లోఁగెనా? తల్లియైన సుమిత్రాదేవి నేమైన గావించితివా? గురుజనుల నేమైన దూషించితివా? శరణుఁబొందినవానిని చేకట్టి నిరాకరించితివా? శత్రువులకు వెన్నిచ్చితివా?

లక్ష్మ—(విచారముతో) తల్లీ! అయోనిజవై, జనకభూనాథునికి గారాబుపుత్రివై; యిక్ష్వాకువంశ పావనుండును, నిఖిలదానవగజకంఠీరవుండును నగు శ్రీరామభూపాల చూడామణికి భార్యవై యొప్పిన నీకు ఘోరారణ్యవాసము తప్పినది కాదుగదా!

తే. గీ. పాపుఁడ గర్భవతిత్తున • శాస్త్రరహిత
మంతయును గూల్పఁ జన్మంబు • నందినాఁడ
నిన్ను నేఁడిల్లు వెడలింపఁ • జేర్చినాఁడ
శాపమిచ్చిన మైథిలి • పాపమార్పు.

[అనుబంధము 8] (సీత పాదములపైఁ బడుచున్నాఁడు.)

సీత—లక్ష్మణా! ఇంత వెఱ్ఱివాఁడవేమి! కారణము చెప్పక చింతించెదవు.

లక్ష్మ—సాధ్వీమణీ! ఇంతకుమున్నే పదునాల్గుసంవత్సరము లరణ్యమున జరించి పడరాని యిడుములెన్నియో పడితివి. మరల నేఁడు నీ కట్టి దుస్థితి సంభవించినది. ఎంత రాజకులమునఁ బుట్టిన నేమి? ఎంత రాజుం బట్టఁగట్టిన నేమి? విధించినవారికి దాటుటకు శక్తులగుదురు? అమ్మా! నా దురదృష్టమిట్లుండ నోరెత్తలేక, నేను నిన్నరణ్యంబున విడచిపోవుటకే కాలుఁ ద్రొక్కియుంటిని. (ఏడ్చుచున్నాఁడు.)

సీత—అయ్యో! మఱఁది! ఏమిది! నీ దుఃఖమంతకంత కధికమగుచున్నది.

సీ. కన్నులఁబీరు నేనెప్పుడు • నానంగ లేదు మొగంబునందు, నీ
కన్నుల వెంటనీరు వది • గాఁ బ్రవహించుచున్నాఁడ నేఁడు; నీ
వున్నది యున్నయట్లుగను • నొవ్వక చెప్పుము ధైర్యమూని, నా
యన్న! విచారముం గలఁగ • నాత్మ నునాకనువిన్నుఁ జూచినన్

లక్ష్మ—(తనలో) అక్కటా! ఈమెకు రామాజ్ఞ చెప్పక తప్పదు. చెప్పుటకు నాకు నోరాడకున్నది. చెప్పినయంతనే యీమె మెట్టిపాపకార్యము సేయునో కదా! (ప్రకాశముగా)

సీ. కానలలోన విడిచిరి • గర్భిణి నని రమ్మని నాథుఁ డాజ్ఞ భూ
జాని విడిచెదె, జనములక • స్వాంతము నందున గూడుచుంటినో

మానిని! సాధుశీలవు సు • మాన్య చరిత్రవు నైన నిన్ను వి
కానలపాలిడి యెట్టు లేగ • గలుగువాడనో యని దక్కుటా!

సీత—లక్ష్మణా! నీ వాక్యము నాకు మిగుల సందేహము గలుగఁజే
యుచున్నది. నా ప్రాణేశ్వరుఁడు నన్నీ యరణ్యములయందు
విడిచిరమ్మనెనా? మరల పురంబునకుఁ దోడ్కొనిరమ్మని చెప్ప
లేదా?

లక్ష్మ—తల్లీ! ఈ దీనా లక్ష్మణుని నిన్నుమరల తోడ్కొనిపోవు భాగ్య
మును నోచుకొనలేక.

సీత—హా! ఎంతపాపాత్మురాలనైతిని! (మూర్ఛిల్లును)

లక్ష్మ—ఎంతకష్ట మెంతకష్టము!

సీత—(మూర్ఛ దేఱి లేచి)

తే. గీ. అన్నవచియించి యట్టి • వాక్యమ్ము లీవు
సరిగ వింటివో లేదో నే • నరయ జాల
మఱచి యారీతి జెప్పితో • మాఱడ' కాక
యున్న రాముడిట్లు వచించి • యున్నవాఁడె?

లక్ష్మ—అమ్మా! చెప్పుటకు నోరాడకున్నది. కాని యిట్టిదారుణకార్య
మాచరించిన నేను చెప్పుటకుమాత్రమేల వెనుదీయుదును? నిన్ను
విపినంబులయందు విడిచిరమ్మనియే శ్రీరాముని యాజ్ఞ.

సీత—(కన్నీరుగార్చుచు) హా! మఱఁదీ! ఇట్టి శిక్షపొందుటకు నే నా
సర్చిన మహాపాపమేమియున్నది?

లక్ష్మ—సాధ్వీమణీ! ఏమిచెప్పుదును! లోకకంటకుఁడైన రావణునిచే
గొనిపోఁబడి యొకవత్సరము లంకయం దుంచబడిన సీతను
మరలఁ దెచ్చుకొని శ్రీరాముఁడేలుచున్నాఁడని జనులు చెప్పు
కొనుమాటల నాలించి, లోకాపవాదమునకు భీతిల్లి యిట్లు
చేసినాఁడు.

ద్వితీయాంకము.

సీత—హా రామా! రామా! (మూర్ఛిల్లును.)

లక్ష్మ—అక్కటా! ఈమెకింక దిక్కెవ్వరోకదా!

సీత—(మూర్ఛదేరి లేచి) హా! లక్ష్మణా! నాకు ప్రాప్తించిన యీ దుర్గతికి నే నేమనువదగును? అయ్యో! ప్రాణేశ్వరుండు నామీఁద నెంతనిర్దయ వహించినాఁడు! (శ్రీరాముని నుద్దేశించి లక్ష్మణునితో)

గీ. పార్వతీవల్లభు • బాణంబు ఖండించి
దక్కించి నా నిమి • త్తంబుగాదె
మాయామృగంబైన • మారీచు వెన్నంటి
ధరఁగూల్చె నా నిమి • త్తంబుగాదె
బలశాలియగు వాలి • భంజించి చేపట్టె
తరణిజు నా నిమి • త్తంబుగాదె
అతిభయంకర యుద్ధ • మందున వధియించె
దశకంఠు నా నిమి • త్తంబుగాదె

తే. గీ. ఇట్టివన్నియుఁ గావించి • యిప్పుడకట
జనములాడు వాక్యములకు • స్వాంతమందు
భీతిఁగని కృపవీడి యీ • రీతినన్ను
బాయుటిది యెట్టిన్యాయంబు • [illegible]చేత!

(శ్రీరాముని దలంచి)

సీ. నినుఁ బాయఁగా లేక • నీ వెంట నడవిఁ
దరలివచ్చుటయైనఁ • దలఁపవలదె
ననుఁజూడ లంకకు • జనుదెంచిన సమీర
తనయుని మాటలఁ • దలఁపవలదె
నీవు రాదని ప్రాణముల్ • విడువ లంకాపురిఁ
బలుబాములందుట • దలఁపవలదె

నను నగ్నిలోఁబడు మని చెప్ప వేశ్య న
ట్లు సేయుటైనను దలఁపవలదె
తే. గీ. సేయ నేటికి వనలుండు వేగవచ్చి
సీత సాధ్వియటంచును జెప్పనట్టి
పలుకైనను నొక్కింత తలఁపవలదె
రమ్యగుణసాంద్ర! రఘుకుల రామచంద్ర!

హా! రామచంద్రా! నాగుణం బెఱింగియుండియు నన్నీ రీతి విడనాడి తివా! (ఇంచుక యూరకుండి) లక్ష్మణా! ప్రాణేశ్వరునిపదసేవ విడువ లేక యరణ్యంబుల కరుగుదెంచిన నాగుణములు నీ వెఱుంగవా? ప్రాణేశ్వరుం డెఱుంగడా? సమస్తదేవతలు చూచుచుండ నగ్నిలోనుండి దేవుం డు మాహాత్మ్యము గుఱించి సీత పరమపావన చరిత్రయని చెప్పినపలుకు లావిధము మఱచియుండెనా? సంపూర్ణగర్భవతినగు నన్ను బహిష్కరించుట మీ యన్నకు ధర్మమా! ఇదియేనా రాజధర్మము? లక్ష్మణా! ఇంక నా కీ బ్రతుకేల?

ఉ. ధర్మముదప్ప మీరు ప్రజ ఛాయపవాదము లెక్కఁగుందు నా
కర్మము, ఇది సత్యమని కానన భూమికి నన్ను బంపు. నా
మర్మమెఱుంగ కుండ విడుమా మానవనాథుని కేమిసేతు; నీ
నిర్మల గంగలోఁబడి నిక్కముగాఁ దనువుం ద్యజించెదన్.

లక్ష్మ—తల్లీ! అట్టి సాహసకృత్యము వలదు. నీ వెఱుంగని ధర్మములున్నదా?

సీత—ఎంతనిర్దయ!

చ. వనుల నలసైన రామునకు వాఘునను బాయునట్టి మనెంచ; నా
వనజభవుండు నానుదుట వ్రాసినవ్రాతకు నేమనందు, దు
ర్దినములు వచ్చె నింకేటులా కీరవిముఖమమా బాధి సూతమా
వనముల సంచరించఁగల కాంతవాలతో నేరుగాంచి లక్ష్మణా.

ద్వితీయాంకము.

మాతంది! శ్రీరామచంద్రుఁడు నా కెట్టిదుఃఖమును దెచ్చిపెట్టెను!

సీ. అనుకూల దాంపత్య • మని ప్రమోదమందితి
గాని యిట్టులగుట • గానఁనైతి
శ్రీరామదేవినై • చెలువొందితని యెంచి
తినిగాని యీరీతిఁ • దెలియనైతి
పట్టంపురాణినై • వాసికెక్కితినంచు
దలచితి, నీభంగిఁ • దలపనైతి
పరిచారికల్ గొలు • వంగ నుందునటంచు
నెంచితి నీ విధం • బెఱుగనైతి

తే. గీ. అకట! యేమని దుఃఖంతు • నాత్మలోన
మత్పురాకృతపాప మీ • మాడ్కి నన్ను
గట్టి కుడుపుచున్నది • కాకయున్న
కరుణవీడునె నాపైన • తన్మధవుండు.

అక్కటా! న్యాయాన్యాయ విచారణపటిష్ఠుఁడగు రాముఁడు ముందు వెనుక లరయకుండ నిట్టికార్యము జేసెనుగదా! పోనిమ్ము. లక్ష్మణా! లోకాపవాదకు భీతిల్లి నన్ను బరిత్యజించువాఁడు నాతోడనే యేల చెప్పరాదు? నే నా మహానుభావుని యాజ్ఞ కన్యథా వర్తింతునా? ఇంతకు నా వ్రాతఫలమిట్లున్నది.

తే. గీ. కరుణ విడనాడి నన్నునేఁ • గాననాళి
డించిరమ్మని నన్నుఁ బం • పించెఁగాన
దీర్చితివి యన్నకోరిక • ధీరచరిత!
పొమ్ము పురముచేరంగ వే • గమ్మ నీవు.

ప్రాణేశ్వరుండిట్లు జేయుచున్నానని నాతోఁ జెప్పియున్నచో నేనెంతయు ముదంబంది యుందునుగదా!

లక్ష్మ—అమ్మా! నిన్నుఁ జూచిననాఁకు దుఃఖమాగకయున్నది. సం
పూర్ణగర్భిణివగు నీ వీ యరణ్యంబున నెట్లిడుమలబడఁగలవు?
భవదీయ మానసము శ్రీరాముఁడెఱింగియుండియు, లోకాప
వాదకు భయంబంది, మునికన్యలను నీవు దర్శించి వచ్చుటకుఁ
గోర, నాపంబున నిన్ను వనంబులందు విడిచిరమ్మని నా
కాజ్ఞాపించినాఁడు. అక్కటా! రామచంద్రుఁడు నాచే నెట్టి ఘో
రమైన కార్యముచేయించెను!

సీ. కంటకావృతమైన • కాననంబులె నీకు
మణిసౌధరాజమూ • మగువమిన్న!
కమభీతిఁ గలిగించు • కాననమృగములే
నీ చెలికత్తెలా • నీరజాక్షి!
యల కీరపికనిక • రారావములె నీకు
మంగళవాద్యమూ • మాన్యచరిత!
కందదుంపలె నీకు • గమపార భక్షించు
నిష్టమృష్టాన్నమూ • యిగురుబోఁడి!

తే. గీ. కఠిన పాషాణముల్ చంద్ర • కాంతశిలలు
తగిన పొదరిండ్లు నీకు ని • ద్యానవనులు!
కటకటా నీకు నెట్టి దు • ర్గతులు కలిగె
భవ్య గుణగాత్రి! జనక భూ • పాలపుత్రి!

సీత—లక్ష్మణా! నీవు నన్నుఁగూర్చి యేల చింతించెదవు? పూర్వ జ
న్మంబున నెట్టిదంపతుల నెడబాపితినో యా పాపమిప్పుడను
భవింపవలసివచ్చినది. (ఇంచుక యూరకుండి) మఱిదీ! 'నిన్ను
బరిత్యజించుచుంటి' నని శ్రీరాముఁడు నాతోఁ జెప్పక పోయి
నను, నీవైన నేలఁ పురంబునఁ జెప్పకపోయితివి? (రాముని
నుద్దేశించి) హా! రామచంద్రా! నాకీసంగతి చెప్పియుంటివేని

ద్వితీయాంకము.

సీ. కడసారిచూపంచుఁ • గనులార నిను నేను
వీక్షింపకుందునే • విమలచరిత!
తుదిసారి మ్రొక్కటం • చెదనెంచి నీ పదం
బుల మ్రొక్కకుందునే • లలితతేజ!
చివరకౌఁగిలియని • చేరికఁ జవుఁదీరఁ
గౌఁగలింపనె నిన్ను • శ్రీగుణాఢ్య!
లలితభాషణకిదే • పొలిమేరయని మన
సార భాషింపనే • సాధుమూర్తి!

తే. గీ. మరల నినుఁజూచు భాగ్యంబు • మహితలమున
గలుగునో కల్గదో నాకు • దెలియరాదు
మోసపోతిని మఱియింత • మోసపోతి
రమ్య కరుణా స్వభావ! శ్రీ • రామదేవ!

(లక్ష్మణునిఁజూచి) సుమిత్రాత్రినూధనా! ఇంక నేను విచారింపనేల: నాకర్మ మీరీతిగ నున్నది. ఇంకు నా ప్రాణేశ్వరునిఁగాని నిన్నుగాని నిందింపవలసిన యవసరమేమియును లేదు. సత్కులీను లెవ్వరును దుర్యశము భరించుటకు సమ్మతింపరు. తనకువచ్చిన నిందకు కారణభూతురాలనైన నన్నుఁ బరిత్యజించి శ్రీరామచంద్రుఁడు తన యశశ్చంద్రికలఁ గాపాడుకొనవలసిన దే. నా కీకష్టముగలిగినందులకు విచారింపనుగాని భగవత్స్వరూపుఁడగు శ్రీరామచంద్రుని పాదపద్మసేవను విడువవలసి వచ్చెనుగదా యని చింతించుచుంటిని. లక్ష్మణా! సమస్తాభీష్టప్రదంబును, పాపవిమోచనంబును, నగు శ్రీరాముని దివ్యమంగళరూపంబును నీ జన్మంబున మరలఁ జూచుభాగ్యమిఁక నాకున్నదో లేదో!

లక్ష్మ—(విచారముతో)

శా. మాణిక్యోజ్జ్వల రత్నసంకలిత హ • ర్మ్యంబందు దాసీజనుల్
పాణిద్వంద్వముబట్టుచుఁ మిగుల నే • వల్ చేయగానొప్పుచుఁ

ప్రాణేశాంఘ్రిసరోజచింతనమునన్ • భాగ్యంబునం బొల్చునో
యేణీలోచన! నిన్నుఁజేర్చితిగదా • యీ ఘోరకాంతారమున్
మాతా! ఇట్టి దారుణకార్య మాచరించిన నాకేమిదుర్గతి కలుగునో
గదా! నిండు చూలాలవైన నిన్ని యరణ్యంబున విడిచి నే నెట్లుపోవఁ
గలను?

సీత—లక్ష్మణా! నీవు విచారింపకుము. శ్రీరామచంద్రుని యాజ్ఞ
యనుల్లంఘనీయము. ఇంక నీ వరుగుము. నాగతి యెట్లుగా
నున్నదో యట్లగును.

లక్ష్మ—(విచారించుచు)

మ. ధరణీనాథుఁడు రామమూర్తి నినుఁ గాం • తారంబునన్ డించి, స
త్వరగా రమ్మని చెప్పె; నిన్విడిచి పో • వంజాలకున్నాఁడ నీ
కరుణన్ జూచి, సహించి యెట్లురుగుదున్ • గట్టా! యికేమందు,నే
నెరు వ్రాహింతువొ తెల్పుమీకృపను నా • కీ్వరత్నమా! జానకీ!

(సీతపాదములపైఁబడి) జననీ! నాడు దండకారణ్యంబున మాయామృ
గంగమునుబట్టి తెచ్చుట కరుగ మారీచుండు మనలవంచింప హా లక్ష్మ
ణా! సీతా! యని యఱవ నీవు భీతినంది రామునివార్త నారసిరమ్మనిఁ
నాకుఁ దెలుప, నేను నిరాకరించి, నీవెన్ని యో కఠినభాషణంబుల నాడిన
గాని కదలని నేను నేడు ఘోరారణ్యమున విడిచి పోవలసి వచ్చి
నది. హా! సీతా! లోకమాతా! నీకింకెవ్వరు దిక్కు?

సీత— సౌమిత్రీ! నీవు వగవవలదు. నీయగ్రజుని యాజ్ఞాప్రకార మాచ
రించితివి. ఇంక నీవు పురంబునకు మరలుము. శ్రీరామచరణ
సాన్నిధ్యమును విడిచిన నేను జీవింతునని తలంచితివా! అదిగో!
ఎదుట గంగయున్నది కదా!

లక్ష్మ—జననీ! నీ వాక్యములుచూడ నాకు దుఃఖము పొంగి పొరలు

తే, గీ. ప్రాణనాథుఁ డీరీతి నిన్ • బాసె ననుచు
దలఁచి దుఃఖంబు నందుచుఁ • దనువు గంగ
కర్పణము సేయవలదు మా • యమ్మ! నీవు
భ్రూణహత్యా దోషంబునుఁ • బొందఁగలవు॥

సీత—లక్ష్మణా! నన్నుఁ జావకుండ గూడఁ జేసితివే! కానిమ్ము నీవింక నరుగుము. ఆర్తత్రాణ పరాయణుండును, దివ్యమంగళ విగ్రహుండును, నగు నాప్రాణేశ్వరుని పాదపద్మములకు భక్తిపూర్వకముగఁ బ్రణమిల్లితి ననుము. ఎప్పుడును దన నామ స్మరణము విడువనని చెప్పితినని చెప్పుము. అత్తలకు నమస్కారములనుము. భరతశత్రుఘ్నులను, మఱదండ్రను దీవించితినని తెలుపుము.

తే, గీ. ఉర్విపై నేను జీవించి • యున్న నిన్ను
గాంచుభాగ్యంబు నాకును • గలుగునయ్య
కానిచో నిదె తుదిచూపు • గాఁ దలంచి
పోయి రమ్మిఁక లక్ష్మణా! • పురమునకును.

లక్ష్మ—(ఏడ్చుచు) తల్లీ! నిన్ను విడనాడక తప్పదయ్యె. ఇంక నా కనుజ్ఞ నిమ్ము

మ. జననీ! రామపదారవిందముల న • శ్రాంతంబు సేవించు, నీ
వనిలో వీడుచుఁ బోవుచుంటి నిక నిన్ • దాక్షిణ్య మేపారఁగా
గని, యెల్లప్పుడుగాచుచుండెదరు గాఁ • కన్ సూర్యుఁడుఁ జంద్రుఁడున్
వనజాతోద్భవశంకరప్రముఖ దే • వశ్రేణియున్ మానుల్

(ఇవతలకు వచ్చి)

చ. జనకనృపాలమౌళిసుత, • సద్గుణపేటి, సుశీల, సాధ్వి, రా
మునిసతి, యట్టి సీత నిటు • భూరివనంబుల యందు డించి యా
జనపతి యాజ్ఞఁ జేసి; గడు • సాహసలీలను బోవుచుంటి నో

యనివిమ్మలార! యీ మౌనిక • సంచితసత్కృపమీరు బ్రోవరే.

[అనుబంధము 9] (నిష్క్రమించును.)

సీత—(తనలో) సౌమిత్రి యరిగినాఁడు. ఈ ఘోరారణ్యమున నాకెవ్వరుదిక్కు? నేనిప్పుడెచ్చటికిఁబోవుదును? (ఆలోచించి) పుట్టింటికరుగుదునా! భర్తచేవిడువఁబడి యచ్చటికేరీతి బోవుదును? ఓ వనమృగంబులారా! నన్నుఁజంపివేయరాఁదు! ఓ దివిజస్రవంతీ! నన్ను నీలోఁ జేర్చుకొనుము. (రాముని దలంచి) హా! రామచంద్రా! సుగుణసాంద్రా! నీ చరణదాస్యమువిడిచి నే నింకఁ బుడమిపై జీవింపఁజాల. ఈ గంగలోఁబడి ప్రాణంబులు విడిచెద. ఎన్నిజన్మములెత్తినను నీవే నాకు నాథుఁడవగుదువు గాక. (గంగను సమీపించి) తల్లీ! భాగీరథీ! నాకు ముక్తి దయచేయుము, (ఇంచుక యూరకుండి) అక్కటా! లక్ష్మణుఁడు నన్నుఁ జావ వలదనియు, నట్లు చేసితివేని భ్రూణహత్యా దోషమునకు పాల్పడుదువనియుఁ జెప్పినాడు లక్ష్మణా! నన్ను మరణమందకుండఁ గూడ జేసితివే!

[వాల్మీకి—ప్రవేశము.]

వాల్మీ—(ప్రవేశించి-సీతనుజూచి-తనలో) ఎవ్వరీకాంత! నట్టడవియం దొంటిగ నుండి విలపించుచున్నది. (ఆలోచించి) సరే! తెలిసినది ఈమెను సమీపించి సంతాపము బోగొట్టెదగాక. (సమీపించును.)

సీత—(వాల్మీకినిఁజూచి) మహాత్మా! నా వందనములందుకొనుము. నీ వెవ్వరవో నాకు దెలియదు. దిక్కుండియు లేనిదాననై యీ యరణ్యమునఁ జిక్కిన నన్ను రక్షింపుము.

వాల్మీ—సాధ్వీమణీ! నేను వాల్మీకిని. నీయుదంతం బంతయు నేను దివ్యదృష్టిని గనుఁగొంటిని. నీవు జనకపుత్రివి. శ్రీరామభార్య

వృ. జనాపవాదకు భీతిల్లి రాముఁడు నిన్నిట్లు చేసినాఁడు. నీవు చింతింపవలదు. నీ కిరువురు తనయులుద్భవ మందుదురు. నీవు నా యాశ్రమమునకురమ్ము. మునికన్యలు నీకు వలసిన పరిచర్యలఁ జేయుదురు. శ్రీరామునకు నీయందు దయవచ్చువరకును నా యాశ్రమంబున నుండుము. నీకు జనకుడెట్టివాఁడో యట్టివానిగ నన్ను భావింపుము. రమ్ము.

సత—మునీంద్రోత్తమా! నీ యపారప్రేమకు సంతసించితిని. ఇక నాకు దిక్కు నీవే!

వాల్మీ—అమ్మా! రమ్ము.   (నిష్క్రమింతురు)



౨ ం గ ము.

[వృతముక్రింద రథసమేతుఁడై సుమంతుఁడు ప్రవేశము.]

సుమం—(తనలో) లక్ష్మణుండింకను రాకయున్నవాఁడేమి! ఆ గర్భశ్రీమంతురాలగు జనకపుత్రికెట్టి యిడుమలు సంప్రాప్తించినవి! ఆ సాధ్వీమణి గుణంబులు తెలిసియుండియు జనాపవాదకు భయపడి యామెను విడిచిన శ్రీరాముడెంకెట్లుండునో కదా! (ఎదుటఁజూచి) అదుగో! లక్ష్మణుండు సీతను విడిచి వచ్చుచున్నాఁడు.

[లక్ష్మణుఁడు—ప్రవేశము]

[అనుబంధము 10]

లక్ష్మణుఁడు—(విచారముతో)

ఉ. ఎంతటి పాపకర్ముఁడనొ • యెంతటిక్రూరుఁడనో విదేహభూ
కాంతతనూజ! సీత, ద్విజ • గన్నుత సద్గుణశీల నట్లు దు
ర్దాంతవనాళి వీడితిని • రాముని యాజ్ఞనుబూని యింక నా
కాంత దురంతచింతఁబడి • కాయము బాయునొ యేమిసేయునో?

అక్కటా! ఇంక నా జగన్మాతయగు సీతకు దిక్కెవ్వరు!

సుమం—(లక్ష్మణునిఁజూచి) లక్ష్మణా! పూతచరిత్రయగు సీతను వా
గ్ర్యంబుగ విడచి వచ్చితివా?

లక్ష్మ—సుమంత్రా! యా కఠినాత్ముఁడా కార్యమును జేసియే వచ్చి
నాను.

సీ. కమభక్తబరిచారి • కఁగ గొల్వభాకి
యువిదవనాళి నె • ట్లుంపఁగలదొ
మందిరా రామసీ • మఁలఁ జరింపవెఱచు,
యింతి కొండలనెట్లు • లెక్కఁగలదొ
నవరసాన్నంబున • నవిలియుండిన లేమ,
వనఫలంబుల నెట్లు • దినఁగఁగలదొ
నిరతంబు పతిసేవ • నెగడుచుండెడుసాధ్వి
యొంటిగా నడవి నె • ట్లుండగలదొ

తే. గీ. ఎండవానన నేమియో • యెఱుఁగనట్టి
యమిత సుకుమారి యెట్లు వ • న్యాతపముల
కోర్వఁగలదొ; యక్కటకటా! • యుర్విపుత్రి
కిట్టి యిక్కట్లు ప్రాప్తించె • నేమిసేతు.

సుమం—సౌమిత్రీ! వలచింతించెదవు? దీనివలనఁ బ్రయోజనమేమి
యున్నది? రామాజ్ఞ నెఱవేర్చితివి. శ్రీరాముఁడు నీ రాకకై
వేచియుండును, రథంబెక్కుము. పోవుదము.

లక్ష్మ—సుమంత్రా!

తే. గీ. వచ్చునప్పుడు సీతతో • వచ్చియుంటి
శూన్యరథములోఁ బుర మెట్లు • చొచ్చువాడ
నచటి వారెల్ల సీత యే • దంచు నడుగ
జెప్ప నోరాడునే! యెట్లు • చేసితనుచు.

(ఊరించుక యూరకుండి) ఏమీ! సీత నట్లరణ్యంబులవిడిచినేను పురంబునకు రాఁదగుదునా! (కోపము దెచ్చుకొని యస్త్రమునసంధించి)


మ॥ అలుకన్ మత్కరమండితాశితధను ర్జ్యాముక్త నారాచపం
క్తుల వంచందుఁజరింపఁజేసి త్రిజగ చ్ఛోభంబు గావింతు, భూ
తలపుత్రిం గొనివచ్చి రాముఁగని, కాం తారత్నముం గొమ్ము సి
స్తులవారిత్రియటంచు చెల్పఁగను దో షస్త్రీ సర్వలోకేశులున్.

నే నట్లొనర్చితినేని లోకపాలకులు భయంబంది సీతను దోడ్కొని వచ్చి శ్రీరాముని సన్నిధింబెట్టి యామె సాధ్వియని తెలిపి యాతఁడామెననుగ్రహించునట్లు చేయుదురు.

సుమం—(లక్ష్మణుని బట్టుకొని) లక్ష్మణా! శాంతింపుము. ఇట్లొనర్చితివేని సకలలోకములును నా కులపాలొందును. ఇదియుంగాక యొక పరమరహస్యమున్నది. మున్ను దేవదానవయుద్ధమున దానవులు శ్రీహరికి భయమంది భృగుమునిభార్య శరణుఁబొందిరి. అప్పుడు శ్రీహరి యమరులను రక్షించుటకుఁ దన చక్రముచే భృగుపత్నిం దునిమెను. అందులకు భృగుమునీంద్రుండలిగి "భూమిస్థ మానవజన్మమెత్తి యాత్మపత్నీవిరహార్తి నందుదువుగాక" యని హరికి శాపమిచ్చెను. రాముఁడే శ్రీహరి. సీతయే లక్ష్మి. ఇయ్యది నీవు గుప్తముగా నుంచుము. రమ్ము. రథంబెక్కుము. పురమునకు బోవుదము.

లక్ష్మ—(రథమెక్కును. ఇరువురును నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.





సంపూర్ణోత్తర రామాయణము.

తృతీయాంకము.



రంగము:—అయోధ్యయందలి సౌధము.

[ప్రవేశము—విచారముతో శ్రీరాముఁడు]

శ్రీరా—(తనలో) ఆహా! నా హృదయమును వనజభవుఁడు కఠిన శిలతో నిర్మించెనుకాఁబోలు! కాకున్నచో నెవఁడో పామరుఁడాడిన పలుకులువిని పూతచరిత్రయగు జానకిని నరణ్యములకుఁబంపుదునా! ఇయ్యది జనకుఁడెఱిఁగి యెంతచింతించునో కదా! అక్కటా! నిరంతరమును నాసేవదప్ప నన్యమెఱుంగని సాధ్వి సర్వసంపదలను, భోగంబులను విడనాడి పితృవాక్యపరిపాలనార్థమై నే నరణ్యముల కరుగునప్పుడు నా వియోగంబును సహింపజాలక నా వెంట ఘోరాటవుల కరుదెంచి నాసుఖములు తన సుఖములుగను, నాకష్టములు తన కష్టములుగను భావించి నన్ను సేవించిన సాధుచరిత్ర, దండకారణ్యంబున మాయాకురంగమైన మారీచుఁడు మమ్ము వంచింప, "హా లక్ష్మణా! సీతా!" యని కేకవేయ, నాకేమి యాపదసంభవించినదోయని భయంబంది, పర్ణశాలయందుఁ దానొంటిగ

నుండవలసివచ్చునని మైనను దలంపక నన్నరయుటకు సౌమిత్రి ని బంపించిన వేల. అట్టి సీతకు నే నెట్టి యిడుమలఁ గల్పించి తిని ? (సీతను స్మరించి) హా! సీతా!

సీ. పావనచరిత్ర వై • భాసిల్లి తని పల్కు,
ధర నయోనిజ వై • తనరినావు
ఘనరాజఋషి యైన • జనక భూపాలుని
ముద్దులపుత్రి వై • బొలిచినావు
తరణివంశమణియగు • దశరథక్షితిపాలు
పెద్దకోడల వౌచు • వెలసినావు
దైత్యవంశాటవీ • దావానలుండ నై
యొప్పు నా భార్యవై • యొప్పినావు

తే. గీ. పరమసుగుణంబులందున • ధరణిపుత్రి
చెప్ప భావిని మనోజ్ఞ • జెప్పనలయు
నంచు నగ్నిహోత్రుని మెప్పు • నంది నాకు
సంతసంబును గూర్చితి • కాంత! నీవు.

హా! జనక రాజతనయా!

చ. జనకుని సత్యశాసనము • సమ్మతిబాలన సేయనెంచి, య
వ్వనముల వాసముల్ సలిపి • వచ్చితి వింకనయిన్ సుఖంబులన్
గనుచు జనంబుమెచ్చగను • కన్నతల మేలుచు నిన్ను గూడియుం
దునని తలంపగా నకట • తోయజసంభవుఁ డీల్లువార్చెగా.

అడవులయందుఁబడిన కష్టంబులన్నియుఁ దీరిపోయినవనియు, నింక సుఖంబుగా నుందుననియుఁ దలంచితిని ; కాని యిట్లు లోకాపవాద మువచ్చుననియు, నేను నిన్ను బరిత్యజింతుననియుఁ గలనైనఁ దలంప లేదు. హా జానకీ! నిరంతరమదీయ చరణధ్యానాసక్తచిత్తా!

సీ. నీ నిమిత్తమెకదా • నీలకంఠుని విల్లు
పృథ్వీశులీక్షింప • విఱచినాడ
నీ కొఱకేగదా • విఘ్నరారాతియౌ
మారీచునుద్ధృటిని, దు • న్మాడినాడ
నీ కోసమేకదా • నిజశౌర్యమున వాలి
నూలనేసి యినజు • నేలినాడ
నీ కతంబుననేగదా! • లోకకంటకుండైన
దశకంధరునిఁగూల్చి • తవరినాడ

తే. గీ. ఇట్టి కార్యంబులనుజేసి • చిట్టచివర
నకటకట! లోకనిందకు • నాత్మనయందు
భీతినొందుచు నిర్ [illegible] • విపినములను
విడిచి రాఁజెప్పితిగదా • విమలిమోహ్శి!

సంపూర్ణ గర్భవతివగు నిన్నరణ్యముల పాలుచేసితినిగదా! గర్భవతి వైతివనియు, సుతోదయభాగ్యము నాకుఁ గలుగుననియు సంతసించితిని నా కోరికలు నేంతెమ్మకోరికలయ్యెనుగదా హా! తరుణీ!

చ. వనములలోన నిచ్చటచి • వచ్చెడివేళ సుమిత్రిపట్టి భూ
జనములు పల్కుమాటలకు • స్వాంతమునందుఁగలంగి యిట్టులన్
ననువిడనాడె రాముఁడని • నీకునుదెల్పిన యంతనే మనం
బున ననుగూర్చి యేకరణిఁ • బొందితివో కద! యాగ్రహంబున

నా ప్రాణేశ్వరుండింతటి •కష్టదిత్తుడాయని మొట్టుకలందితివో కదా ప్రాణేశ్వరీ! నీ గుణంబులునాకు దెలిసియుంఢియు నిన్ను విడిచితిని. నావంటి నిర్భాగ్యునకు భార్యవై యుండుటచేతనే నీకిట్టి కష్టములు సంప్రాప్తించినవి. నీ జనకుని యింట నేమిసుఖంబులఁ బొందియుంటి వోకాని, నన్ను వివాహమాడినదిమొదలు నీకు కష్టములే ఘటిల్లినవి

తృతీయాంకము.

హా! విదేహరాజతనయా! నీకు సంప్రాప్తించఁజేసిన యీ దుర్గతికి నే నేమనివగతును?

చ. మనుకులపావనుండు, గను • మాన్యచరిత్రుఁడు రాఘవేశ్వరుం
డని ముదమంది నిన్ బరిణ • యంబును జేసినుగాని యిట్లు ఘో
రవనములయందు సంతతము • వాసము సల్పఁగఁజేయుమంచు నే
ననుకొనలేదు జవ్వనిరొ • సారసపత్రవిశాలలోచనా!

హా! రమణీశిరోమణీ! నిన్ను వనంబులపాలుజేసి యిప్పుడు చింత నందుచుంటి. నిన్ను నేనుమరల గాంచగల్గుదునా? అట్టి భాగ్యము నాకబ్బునా? (ఇంచుక యూరకుండి) అక్కటా! ఆ కాంతారత్న మరణ్యములయందు డిల్లుచునోకదా!

చ. అనఘుఁడు లక్ష్మణుండు జన • కాధిపుపుత్రిని వీడినంత, నే
మనుచుఁదపించెనో మునుల • యాశ్రమభూములనుండఁబోయెనో
కనులను నశ్రుబిందువులు • గార్చుచు, నాధుడెయిట్లు చేసెగా
యని మదిఁగుంది దేహమున • నాసనువీడుచు నీల్గెనోకదా.

హా! సీతా! నీవులేని యీ మందిరము కళాహీనమైయున్నది.

[లక్ష్మణుఁడు—ప్రవేశము.]

లక్ష్మ—(తనలో విచారముతో) సుమంత్రుని గృహమునకుఁ నేనిట్లు వచ్చితిని. అక్కటా! నేనెంత పాపకర్ముఁడను!

సీ. వనజాక్షి విడనాడి • వచ్చినావాయని
యడుగు మాయన్నకే • మనెదువాఁడ
ధన్యచారిత్ర సీ • తమ్మ యేమయ్యెరా
యనెడి కౌసల్యకే • మనెదుఁవాఁడ
మాదేవి జానకీ • మగువ యేదను సీత
చెలికత్తెలకు నెట్లు • చెప్పువాఁడ

అక్కటయ్యయోదంచు • నడిగెడి యూర్మిళా
దిసతులకేమందు • దెలుపువాఁడ
గీ. మహిత సాకేతనగర సా • మ్రాజ్యలక్ష్మి
సీత నవ్వోటడించి వ • చ్చితి వటంచు
నమ్రు పౌరులకేమని • నుడువువాఁడ
నక్కటా! శోచదమ్మెను • నాత్మలోన.

(శ్రీరామునిజూచి) ఇదిగో! రామచంద్రమహాంటిగ నిచ్చట సీతంగూర్చి హాబోలు విచారించుచు నున్నవాఁడు. సీతను నరణ్యంబులందు విడిచి వచ్చితిననుమాట నిప్పుడీతనికిఁ జెప్పవలయునుగదా. అక్కటా! ఎట్లు చెప్పుదును? (సమీపించి) అగ్రజా! లక్ష్మణుండిదే నమస్కరించుచున్నాఁడు.

శ్రీరా—(లక్ష్మణునిఁజూచి) తమ్ముడా! లక్ష్మణా! నా సర్వసౌఖ్యములకును నాలవాలము, నా సంతోషమునకు మూలకారణము, నా సుఖదుఃఖములకుఁ దోడునీడ, సద్గుణములయందు నాకీలోకమునకుఁ దలకట్టు, సకలసంపదలను బరిత్యజించి నావెంట నరణ్యముల కరుదెంచి నన్ను సేవించిన సాధ్వీమణి, పరమపావన చరిత్రయని యగ్నిదేవునిచే మెప్పొందిన సుగుణవధూటి, అట్టి సీత నరణ్యభూములయందు విడనాడివచ్చితివా?

లక్ష్మ—అగ్రజా! కఠినచిత్తుండనై నేనట్టికార్యమును జేసియే వచ్చినాను.

శ్రీరా—తమ్ముడా! అకారణనిందను బాటించి యా పరమపతివ్రతామణిని నరణ్యమునకుఁ బంపితినిగదా! నేనిట్టి మహాకార్యమొనరించితినని యకాంత నన్నెంతగా దూరుచున్నదో! ఎంతగా విలపించుచున్నదో! ఆ యింతిలేని నాకీ ప్రాణము లేల! సౌమిత్రీ! ఈ జన్మంబున నింక నేను సీతనుజూడనుగదా! (సీతనుద్దేశించి) హా! సీతా!

మ. కలికీ! కన్నులపంటవై లలితవై • కల్యాణ సంధామవై
లలితానంద విశేషదాయకమవై • లక్ష్మీవిలాసంబవై
వలుచందంబుల సమ్మదావహమవై • భాసిల్లు నీదివ్య మం
గళరూపంబికఁ జూడఁగాఁగలుగు భా • గ్యంబున్నదే ధారుణిన్.

లక్ష్మ—[అనుబంధము 11] అగ్రజా! నీవామెయిగూర్చి యిట్లు చింతింపదగదు. నీకు దెలియని పరమధర్మము లెందుఁగలవు? మానవునకు సుఖదుఃఖములు సహజములు. నీవు సామాన్యమానవుండవుగావు. పరమాత్ముండవు జగమునందెల్లెడ వెలింగియుంటివి. నీయందు నిశ్చలభక్తిఁబూని సేవించు మహాత్ములే పుత్రమిత్రకళత్రాదులందు మోహమును విడచి విరక్తులై యుండఁగా, నీవు చింతించుట ధర్మమగునా? నీ వీ రీతి నద్దేవికై శోకఁగొనియున్నచో, రాముఁడు భార్యను బాసి ధరాపరిపాలనము మఱచియుండెనని జనులు పలికెదరు.

[భరత శత్రుఘ్నులు—ప్రవేశము.]

భర—(శత్రుఘ్నునిజూచి) తమ్ముఁడా! అరణ్యమున సీతను విడిచి లక్ష్మణుఁడు వచ్చినాడు. మనము శ్రీరాముని సన్నింతము రమ్ము.
(రాముని సమీపింతురు)

శ్రీరా—తమ్ములారా! రండు. అటఁ గూర్చుండుఁడు.

[భరత శత్రుఘ్ను లాసీనులగుదురు.]

శ్రీరా—తమ్ములారా!

ఉ. పామరుఁడాడు వాక్యముల • బాటియొనర్చి సుశీలమైన యా
భూమిజఁ గాననంబునకుఁ • బోవఁగఁ జేసితి, నామెలేని నా
కీ మహియేల! భోగము ల • నేటికి? సంపద లేల? యింక ను
ద్దామవనాళి కేగెదను • దావనవృత్తిని సంచరింపఁగన్.

భర—అగ్రజా! గతించినదానికి నీ విట్లు విచారించుట తగదు. నీవే యరణ్యముల కేగినచో మేము మాత్రము నగరంబున నుందుమా! నీవు సామాన్యమర్త్యునిలాగున సంతాపమందెద వేల?

తే. గీ. పుడమిఁ గేవలనరుఁడవే • భూభరంబు
బాప నవతారమును దాల్చి • నట్టి యుంది
రాఘవుండవు నీవు శ్రీ • రామచంద్ర
చింతనొందెద వేటికి • స్వాంతమందు?

సీతను విడిచితినని యేల పరితపించెదవు? నీవామెను బాయలేదు. ఆమె నిన్నుఁ బాయలేదు. నీయందామె యున్నది. ఆమెయందు నీవుంటివి.

శ్రీరా—(సీతఁ దలచుకొని) హా! సీతా! నిన్నెట్టికడగండ్లపాలుఁ జేసితిని. నేనట్లు కఠినచిత్తుఁడ నగుదునని నీ వెన్నఁడును దలంపకుంటివి కదా! అయ్యో! ఘోరారణ్యమే నీకుఁ బురమయ్యెనా? కఠిన పాషాణకంటకావృతమైన రాతిలయే నీకు బూవుల పాన్పయ్యెనా? అతిభీతిఁగొలుపు ఖడ్గసింహవ్యాఘ్రభల్లూకాది ఘోరమృగారావములే నీకు వీణారవమయ్యెనా? కందమూలఫలంబులే నీకుఁ గడుపారభక్షించు నవరసభోజ్యములయ్యెనా?

భర—అన్నయ్యా! వెఱ్ఱివానివలె నీవు చింతించిన, మే మేమని నుడువఁగలము?

చ. గతజలసేతుబంధనము • గాఁ దగు నీగతిఁ గుందుచుండ, నీ
క్షితిహయమేధయాగము • చేయుము దేవతలెల్ల మెచ్చ; నీ
మతిగల తాపమంతయును • మాయును; సర్వశుభంబులున్ మహో
న్నతయశముం లభించు నర • నాథులయందున రాఘవాగ్రణీ!

శ్రీరా—తమ్ముఁడా! అశ్వమేధయాగ మనుష్ఠించుటకుఁ బ్రతిజ్ఞఁ జేసితిని. రావణుని వధించిన బ్రహ్మహత్యాపాతక నివారణార్థమై యీ యాగమును జేయవలయునని తలఁచి యిదివఱకే యు

వ్నది. (శతు్రఘ్నునిఁజూచి) తమ్ముడా! శతు్రఘ్నా! నీవరిగి వసిష్ఠమునీందు్రనిఁ దోడ్కొనిరమ్ము.

శతు్ర—(నిష్క్రమించును.)

శ్రీరా—తమ్ములారా! అశ్వమేధయాగంబునుగూర్చినతలంపు మంచి దే కాని యయ్యది నేను చేయుట కర్హుండ నగుదునో కానో తెలియదయ్యె.

భర—(ఎదుటజూచి)అగ్రజా!మనగురువగువసిష్ఠుడరుదెంచుచున్నాడు.

(శతు్రఘ్నుఁడు వసిష్ఠుఁడు ప్రవేశము.)

శ్రీరా—(వసిష్ఠునిజూచి) గురువర్యా! ఇటుఁ గూర్చుండుము.

వసి—(ఆసీనుఁడై) రామచంద్రా! నన్ను రావించుటకు గారణం బెట్టి దిఁకతుపే?

శ్రీ—మహాత్మా! మహాతపోధనుండగు నీవు గురుండవై యుండుట చేతనే మాయిక్ష్వాకు వంశం బింత పావనత వహించినది. (ఇంచుకయూరకుండి) మునీంద్రా! రావణుని వధించినందుల కు సంభవించు బ్రహ్మహత్యా పాతకనివారణార్థమై యశ్వమే ధయాగము చేయఁదలంచితిని. ఇందులకు నీయభిప్రాయ మేమి?

వసి—రామా! ఇక్ష్వాకు వంశపావనుఁడవగు నీ వాయాగమును దప్ప క చేయవలసినదే. దానిం జేయుటకు నీవెంతయుఁదగినవాఁడవు.

శ్రీరా—మహానుభావా! అపత్నీకుడు యాగమాచరించుట కర్హుండ గునా?

వసి—నేనాసంగతియే చెప్పఁబోవుచున్నాను. అగ్ని హోత్రాదికార్య ములకు సతులే మూలము. హేమమయ సీతాప్రతిరూపంబు ను గల్పించి క్రతువు జేయవచ్చును. ధర్మశాస్త్రము మిట్లు చెప్పు చున్నది. నీవానంతయు సందియంబును బొందవలదు.

శ్రీరా—అన్నిటికిని గురుండ వగు నీవే యున్నావు.

[తెరలో]

హా! కుమారా! నీకింతలోనే నూరేండ్లు నిండెనా?

శ్రీరా—లక్ష్మణా! ద్వారము ముందెవ్వరో రోదనము సేయుచున్నా
రు. అరసిరమ్ము.

లక్ష్మ—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించును.)

[వృద్ధబ్రాహ్మణుఁ డొకఁడు మృతుఁడైన తనకుమారుని కళే
బరముతో నేడ్చుచుఁ బ్రవేశించును.]

బ్రాహ్మ—(మృతశరీరమును శ్రీరామునిముందుఁ బడవైచి)
కుమారా! మమ్మొంటరి విడనాడిపోవుట నీకుధర్మమా? మావ
లన నేమి దోషము కలదు. నావంటి నిర్భాగ్యునకు నీవు దక్కు
దువా? అనేకుల వేల్పులను గొల్చి నిన్నుఁగంటిని. వంశము
నిల్పెడుకొడుకని తలంచితినిగాని, యకాలమృత్యువు నిన్ను
మ్రింగునని తలంపనైతినిగదా! నీమీఁదనే ప్రాణముల నిలు
పుకొని యున్న మీయమ్మకేమి దిక్కుఁ జూపితివి? ఇంక మా
కు దిక్కెవ్వరు?

శా. ముంచల్లాడఁగ, రావిరేకు గదలన్ • జోద్యంబుగా, ఘల్లు ఘ
ల్లంచున్ మ్రోయఁగ గజ్జెలందియలు, నా • హ్లాదంబు గల్పించు
చంచద్బాల మనోహరాకృతిని నేఁ • జందంబునన్ వీడి, జీ
వించన్ శక్తుఁడ నాదునయ్య తనయా • పృథ్విన్ ననున్ బాసితే.

అక్కటా! పుత్రునకుఁ దండ్రియా దహనాది కృత్యముల సలుపవల
యును. (ఇంచుకయూరకుండి) శ్రీరామచంద్రుఁడు ధర్మసంధు
డనియు, నారాయణునకు సముండనియు వినియుంటిని. నే
డు నీవృత్తివలన నయ్యది మృషయని తెలిసినది. వర్ణాశ్రమ ధర్మ
రక్షణము వేదములయందుఁ జెప్పఁబడిన రీతిని రాజేంద్రుఁడొన
ర్పఁడేని యాతఁడా దోషము నందును ఆ రాజదోషమున

భూజనులకిట్టి యకాలమృత్యువు మొదలగు బాధలు సంభ
వించును.

శ్రీరా—(భూసురుని వాక్యములు విని యతనిని విలోకించి) భూసురో
త్తమా! ఈబాలుని మృతశరీరమును నిచ్చటకు దెచ్చి విలపిం
చెద వేల? ఎంత విలపించినను మరణించినవారు మరల వత్తు
రా? జననమరణములు ప్రతివారికి నున్న వేకదా!

బ్రాహ్మ—రామా! విష్ణ్వంశాసంభూతుఁడగు శ్రీరామచంద్రుఁడు
రాజ్యమేలుచుండఁగా, భూసుర బాలకుండకారణముగ మృతి
నొందెనను నపవాద నీవు భరించి యనుచరులను, దమ్ములను,
నిరంతరమును సేవింప నాచంద్రార్కముగ సౌఖ్యశ్రీల నందు
చు నేలఁగలవు. ఇక్ష్వాకువంశజుల పరిపాలనమున నిట్టి యకా
లమృత్యు వెప్పుడును నెఱుంగము. అయ్యది యిప్పుడు నీవరి
పాలనమున వాటిల్లెను. బాలున కగ్నిసంస్కారము జేయుట
నాకుచితముగాదు. కావున నేనును నాభార్యయుఁ గూడ శరీర
ములద్యజించెదము. ఈ మూఁడు హత్యల ఫలంబును నీవు
గాంచి సుఖింపుము.

శ్రీరా—బ్రాహ్మణోత్తమా! ఇంచుక యూరడిల్లుము. (వసిష్ఠునిఁజూ
చి) మునీంద్రా! ఏమి యీ ఘోరము ఈ బ్రాహ్మణోత్త
ముఁడు నన్ను నిందించుచున్నాడే. నేనేమిచేయుదును?

వసి—రామచంద్రా! నానాటికి ధర్మము తగ్గుచున్నది. యుగయుగ
మున గలుగుచున్న మార్పులన్నియు నిప్పుడు నీకుఁ జెప్పు
చున్నచోఁ గాలవిలంబన మగును. ఇప్పుడు నేను తపోదృష్టినిఁ
జూచితిని ఇచ్చటకు సమీపారణ్యమునందే యొక శూద్రుఁడు
పరమనిష్ఠంబూని ఘోరతపము జేయుచున్నాఁడు. కావున నీ
వు కాలవిలంబము సేయక యా శూద్రుని వధించి యీ బ్రా

బ్రాహ్మణకుమారుని బ్రదికింపుము రామా! రాజధర్మము వచించితివిగాని నీకుఁదెలియని ధర్మము లేకున్నవి?

తే. గీ, "రామ"యని చిత్తమున నొక • మారు నిన్ను
సంస్మరించినఁ బాపముల్ • సమసిపోవు
నట్టిచో నీకు స్వల్ప కా • ర్యంబుగాదె
బాలకుని వీని బ్రదికించి • పరలుమన్న.

శ్రీరా—(బ్రాహ్మణుని జూచి)

తే. గీ, బ్రాహ్మణోత్తమ! సంతాప • భరమువిడుము
నీకుమారుని బ్రదికించి • నెగడువాఁడ
బ్రదుకఁ జేయకయున్న నా • ప్రతిన వినుము
నేను విడిచెద దేహంబు • నిశ్చయముగ.

(లక్ష్మణునిఁజూచి) లక్ష్మణా! నీ వా ధరామరునకు ధైర్యముఁజెప్పుచు తత్తనయుని శరీరము సుగంధతైలమున సురక్షితముగ జేసియుంచుము. భూసురకుమార ప్రాణసంరక్షణార్థమై నేనాద్రితాపసవరేణ్యోగ్ర తపము వహించి నేనరిగి వచ్చెదఁగాక.

లక్ష్మ—చిత్తము

శ్రీరా—(నిష్క్రమించును.)

లక్ష్మ—(భూసురునిఁజూచి) భూసురోత్తమా! శోకముమాని యాఁక కళేబరంబు నిటు దోడ్కొనిరమ్ము. శ్రీరామాజ్ఞ ననుసరించి సుగంధతైలమున రసుతిక్తము సేయవలయును.

(బ్రాహ్మణుఁడు బాలుని కళేబరము గొనిపోవును. అందరు నిష్క్రమింతురు.)

స్థలము—అరణ్యము శంబుకుఁడు తపము సేయుచుండును.

[ప్రవేశము-శ్రీరాముడు]

శ్రీరా—(తపము సేయుచున్న శంబుకునిఁ జూచి) అహో! ఈతఁడెవ్వఁడో కదా! యధోముఖుఁడై తపము సేయుచున్నాఁడు. ఈతని తపము మహాద్భుతము గలిగించుచున్నది. ఎవ్వరో యారయవలయును (శంబుకుని సమీపించి)

సీ॥ అనఘా! యెవ్వఁడ వెట్టి కార్యమునకై • యత్యంతనిష్ఠఁ దమసం
బున నీరీతిని యిప్పనిఁ దపం • బుఁ సల్పుచున్నావు నా
కును విన్పింపుము సంతసంబుదవు నీ • కోర్కెఁ మహైశ్వర్యమై
చనదే నీకు మిక్కిలి భంగి ధరణిఁ • గావింపనే నెవ్వరుఁ.

నేను దశరథపుత్రుఁడ శ్రీరాముడను.

శంబు—(కన్నులు దెఱచి) ఇక్ష్వాకులవారాశిచంద్రా! రామచంద్రా! భవదీయదివ్య మంగళవిగ్రహ సందర్శనమున నేను ధన్యుఁడనైతిని. సముద్రబంధన సమయమున నిన్ను సేవించుచు నెంతో సహాయొనర్చిన కపులకన్న నెక్కుడు ప్రేమతో నుడుతను లాలించినావు. పరమనిష్ఠాగరిష్ఠులై తపంబొనర్చిన మునీంద్రులతో సమానముచేసి పక్షినాథుఁడగు జటాయువునకు మోక్షంబొసంగినావు. రావణవధానంతరంబున నయోధ్యకు మరలివచ్చుచు, భరతునికన్నను ముందుగాఁ గిరాతనాథుఁడగు గుహుని క్షేమ మరయ హనుమంతునిఁ బంపినావు. భరద్వాజ మునీంద్రుఁడును, శబరియిచ్చిన పండ్లను నొక్కరీతిగ భావించినావు. నీవు సాక్షాచ్ఛ్రీమన్నారాయణుండవుగాని సామాన్య మానవుఁడవుగావు. సీతాధారుణము గాపాడు కీర్తిశాలివై కుశంబున నవతరించినావు. బ్రహ్మరుద్రేంద్రాది దేవతలు తావకాంశంబులు. (ఇంచుక యూరకుండి) దేవా! నాసంగతి సరయువలంచి నీకు

డుగ, నేనసత్యమేల పలికెదను? నేను శూద్రుఁడను. శంబు కుండనువాఁడ. బొందితోడ స్వర్గమున కరుగఁదలంచి, యిట్టి ఘోరతపము సేయుచున్నాఁడ.

శ్రీరా—(తనలో) బ్రాహ్మణకుమారుని యకాలమృత్యువున కీశూద్రుని ఘోరమైన తపమేకదా! కారణము. అక్కటా! ఇప్పుడు నాకేమిచేయుటకును దోచకున్నది.

తే. గీ. పరమునిష్ఠను బూని యీ • వ్వనమునందు
ముక్తిఁబడయంగఁ గోరి యు • మోఘమైన
తపము గావించు వీనిని • దయనువీడి
చంపఁ జేతులాడునె నాకు • సాహసమునఁ.

(ఆలోచించి) ఏమనేమి? భూసుర కుమారుని ప్రాణరక్షణార్థమై వీనిని వధింప వలయును. వీని వధవలన నాకుఁ బాపము సంభవింపకుండుఁగాక, (యొరనుండి ఖడ్గముదీసి శంబుకుని శిరము ఖండించును.)

[అ శ ర ము వ]


రామచంద్రా! మేము దేవతలము. నీవు రాజధర్మమును గాపాడుటను నందుల సంతియు సంతసించితిమి. నీక్పాణముచే నరికిన యీ శూద్రుఁడు దేహముతోడనే దివికరుగును. ఇంకనీకుఁ గావలసిన వరంబొందఁ గోరుము.

శ్రీరా—(ఆకసమువంకఁజూచి) ఓహో! దేవతలు నాకుఁ బ్రసన్నులైరి. (ప్రకాశముగా నింటనున్న దేవతలజూచి) బృందారకులారా! మీరు నాయెడలఁజూపిన కరుణకు సంతసించితిని. మృతుండైన భూసుర కుమారుని బ్రతికింపుడు.

[అ శ ర ము న]

తంమకఁజెప్పినను నీచేఁ దెగనో యీ క్షణమునసే యీ బ్రాహ్మణబాలుఁడు సజీవుఁడైనాఁడు.

శ్రీరా—(తనలో) అహా! ఇప్పుడు నాకెంతయు సంతసము గలిగినది. శూద్రుని యభీష్టమూ దీరినది. బ్రాహ్మణాత్మజుడూ జీవించినాడు. (ఇంచుక యూరకుండి) ఇంక నేనిక్కడ దడయనేల? పురమునకే గెదగాక. (నిష్క్రమించును.)



రంగము:—అయోధ్య—సభామందిరము.

(ప్రవేశము—శ్రీరాములక్ష్మణ భరతశత్రుఘ్నులు, వసిష్ఠుడు.)

శ్రీరా—(వసిష్ఠునిజూచి) మునీంద్రా! యాగము జేయించుభారమంత యు నీదై యున్నది.

వసి—రామచంద్రా! నీవాపంతయు సందియ మందవలదు. సాక్షాద్విష్ణుడవగు నీ సర్వ క్రతువున కేవిధమగు భంగము కలుగదు. బంధువులను మిత్రులను నానా దేశాధీశులను రావించి క్రతుదీక్షబూనుము. యజ్ఞప్రారంభమునకు ముందు యజ్ఞబిరుదు పట్టముగట్టి యశ్వమును భూచక్రమెల్ల జరించిరా విడువవలయును. అశ్వ్యది యెవ్వరిచేతనైనను బట్టుబడెనేని క్రతువునకు భంగమొదవును.

శ్రీరా—మునీంద్రా! క్రతువాజివెంబడి శత్రుఘ్నుండరుగును. బంధుజనులను బిలచుటకు భరతుండేగును. జనక మహారాజును దోడి తెచ్చుటకు సౌమిత్రిని బంపెదను, (లక్ష్మణునిజూచి) లక్ష్మణా! సుగ్రీవ హనుమదాది వానరులను, విభీషణుని సత్వరముగ రాబంపుము. (శత్రుఘ్నునిజూచి) తమ్ముడా! శత్రుఘ్నా! మఖాశ్వమువెంట నీవరుగుము. ఎవ్వరైనం బరాక్రమమున నెదుర్కొంచి యశ్వమును బంధించిరేని దశకంఠవధచే గలిగిన పాతకము బోగొట్టుకొనదలంచి యామఖ మొనర్పం బడుచున్నది గాని, నరపాలురయందు గొప్పవాడనని ఖ్యాతి

నందుటకుఁ జేయబడుటలేదని చెప్పుము. నీపలుకుల కర్థమును బంధించినవారు వినక, యత్నంబును వదలనిచో వారిపై నీవర్ష మంతయుఁ జూపక యేదో విధమున భయపెట్టుము (భరతునిఁ జూచి) భరతా! మనబంధువులను, సకలనృపాలురను, యాగమును జూడరమ్మని వినయ పూర్వకముగ బలికి తోడితెమ్ము. (లక్ష్మణునిఁజూచి) సౌమిత్రీ! జనక మహారాజుం దోడితెచ్చుటకు నీవే తగినవాడవు. నీ వామహాత్మునితో నా పలుకులుగా నిట్లు చెప్పుము.

శా. కూతుంగానకు బంపినాడని మహా ♦ క్రోధంబునొక్కింత యుగ్
చేతంబందున బూనకుండ గరుణా ♦ సింధుండవై యజ్ఞముం
బ్రీతిం జూడగఁ నేగుదెంచి యతఁడున్ ♦ జేకూర్చుమా వాకు, నా
చేతంబందున నిప్పుఁ దండ్రివలె నీ ♦ కింకర్యు గదా భూవరా.

తే. గీ. పృథ్విపుత్రిక యుండిన ♦ బిలువకుండ
వచ్చియుండుదు నీవె భూ ♦ పాలచంద్ర!
యామె లేనప్పుడువచ్చి నీ ♦ యలఘు కరుణ
జూపవలె నాపయినఁ బరి ♦ శుద్ధమతిని.


లక్ష్మ—అన్నయ్యా! అట్లనే చెప్పెదను.

శ్రీరా—మాసీందారి! మన మరుగుదము.

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది తృతీయాంకము.





శ్రీ

సంపూర్ణోత్తర రామాయణము.

చతుర్థాంకము.

రంగము:—వాల్మీకాశ్రమప్రాంతవనము.

[లవుఁడును, గాలవుఁడును మునిబాలురును ప్రవేశించుచున్నారు]

లవు—మిత్రమా! గాలవా! ఈవనంబునందున్న విశేషమేమియో కంటివా?

సీ. పగియుండి దిగనాడి • హరికురంగములకుఁ
బాలిచ్చుచుండెడి • వ్యాఘ్రసమితి
ఫణియింతయు లేక • ప్రీతితో హరులతోఁ
గలిసి చరించెడి • గజచయంబు
సరమార్జాలముతోడ • బావురు పిల్లితోఁ
గలిసియుండిన మూషక • ప్రకరము
కొంకుఁబూనక యింత • సాళువంబుల ముందు
బరువెత్తుచుండెడి • పక్షికులము

తే. గీ. కలిగి, చూచువారలకు నెంతో • కనులపండు
వై తనరుచున్న యీమహా • వనముగాంచి
నావ? యిట్లుండఁగారణం • బరసినావ?
మనగురుండగు వాల్మీకి • మహిమనుమ్ము!!

గాల—మనగురుండు సామాన్యమహిమ గలవాడుకాడు. ఎంతటి ప్రభావము గలిగినవాడు కాకపోయినచో, బ్రహ్మ యీతనినేల రామాయణ మహాకావ్యము రచించుటకు నియోగించును?

లవు—మిత్రమా! రామాయణమనిన జ్ఞాపకమువచ్చినది. మనగురుడు వరుణ లోకమునకుఁ బోవునప్పుడు "నేను మరలివచ్చునప్పటికి రామాయణములోని నాలుగటి శ్లోకములన్నియు జదివియుండు" మని చెప్పినాడు. నేనాఁగతియే మఱచిపోయినాను. ఇదిగో! గ్రంథము దగ్గఱనేయున్నది ఒక్కసారి చూచుకొందును

శ్లో. మానిషాద ప్రతిష్ఠాంత్వ మగమశ్శాశ్వతీస్సమాః।
యత్క్రౌంచ్చ మిథునా దేకమవధీః కామ మోహితమ్.

(అని చదువుచున్నాఁడు.)

[తెరలో ధ్వని]

గాల—లవా! ఏదియో పెద్దధ్వని వినవచ్చుచున్నది.

లవు—(ఎదుటఁజూచి) అటుఁజూడుము. ఎవ్వరిదో యశ్వ మీదారిని బరుగెత్తుకొని వచ్చుచున్నది. దాని పాదసంఘట్టనధ్వనికి భూమి యదరుచున్నది. అదిగో! అయ్యది మనవలను సమీపించుచున్నది. దాని లలాటంబున నేదియో కట్టబడియున్నది. పోయి చూచెదఁగాక. (నిష్క్రమించి వెంటనే గుఱ్ఱముతో ప్రవేశించి) గాలవా! చూచితివా! దీని లలాటంబున నెట్టి నిగుడుపట్టంబు కట్టఁబడియున్నదో?

తే. గీ. సవనవాయు బుద్ధి మనువంశ • జలధిశశియు
వీరుఁడునునైన రాముచే • విడువఁబడియె
శూరులెవ్వరైన నున్నచో • సొంపుమీర
దీనిఁ బట్టంగవచ్చును • తెగువబూని.

అని వ్రాయఁబడియున్నది.

గాల—లవకుమారా! ఈ హయముతో మనకేమి పనియున్నది? ఇత్యాది యే మహారాజుచేతనో విడువఁబడిన క్రతువాజి.

లవ—సఖుఁడా! అట్లుగాదు. శూరులెవ్వరైన నున్నఁ బట్టుకొని విరుద పట్టమున వ్రాయఁబడి యున్నది. నేను శూరుండనగుటచే దీనిని బంధించెదఁ. ఎవరడ్డమువచ్చెదరో చూచెదఁగాక!

గాల—లవా! మునికుమారులమగు మనకుఁ బౌరుషముతో నేమి పనియున్నది? దీనిని నీవు బంధించితివేని మనకు ముప్పు వాటిల్లును. ఈ యశ్వమొంటిగా నిట్లు వచ్చినదని తలఁచకుము. దీనివెనుక ననేకమంది వీరులుందురు.

లవ—ఉండిన నుందురుగాక! వారు నన్నేమి సేయఁగలరు? శూరులున్నఁ బట్టవచ్చునని విరుదపట్టంబున లిఖింపఁబడియే యున్నది కదా. నేను వీరుండను గాన బంధించెదను.

గాల—మిత్రమా! దీనివలనఁ గలహము సంప్రాప్తించును. మనము కలహమున కర్హులముగాము. స్నానసంధ్యాహోమ జపతపంబులే మనకు ధర్మము.

లవ—సఖుఁడా నీవు భయమందకుము. (గుఱ్ఱమును దన యుత్తరీయముతో నొక వృక్షమునకుఁ గట్టుచున్నాఁడు)

గాల—లవా! ఏమి నీ సాహసము!

[అనుబంధము. 18.]

నీవు బాలుఁడవు. ఈ హయము నిట్లు బంధించియుంచితివేని వెనుక నుండి వీరులువచ్చి నిన్ను జుట్టుముట్టెదరు. అప్పుడు నీ వేమిసేయుదువు.

లవ—ఇదియా! నీకు గలిగిన భయము. ఈ యజ్ఞహయమును విడచిన వాడు కౌసల్యాసుతుఁడఁట ఆమె వీరమాతయఁట. కానిమ్ము

మాతల్లిమాత్రము నేల నీరమాత కాదో నేనేల నీకుఁడఁ
గానో చూచెద !

చ. నవనహాయంబుఁబట్టితిని • సాహసశౌర్యములుంట చేతనే
శివుడరుదెంచినన్ భయము • జెందను నమ్మది; వామలూరుదం
భవుఁడిడినట్టి విద్యలచే • భావముఁ జూపఁగవచ్చు; వీరులన్
బవరమునందు దాకి సుర • వర్గము మెచ్చఁగఁ బోరునల్పదన్

గాల—మిత్రమా ! నామాటవినవా ? ఇట్టి సాహసకార్యము నేలచేయ
నిచ్చితివని మీయమ్మ నాపై నాగ్రహించును.

లవు—గాలవా ! ఈ విషయమున నీకు దెలియదు. (ఎదుటఁజూచి)
అదిగో! ఎవ్వరో వచ్చుచున్నారు.

[జయవర్మ—ప్రవేశించును.]

జయ—(లవునిఁజూచి తనలో) ఏమిటి! ఈ బాలకుండెవఁడో కదా
యశ్వమును బంధించినాఁడు. వేషమునుజూడఁగా మునికుమా
రునివలెను, ముఖలక్షణమునుజూడ క్షత్రియ బాలకునివలెను
దోఁచుచున్నాఁడు. (ప్రకాశముగా లవునిఁజూచి)

తే. గీ. ముందువెనుకలఁజూడక • మందగతిని
గ్రిదు తురంగము నేటికిఁ • గట్టినావు?
బ్రాహ్మణుండవు గావున • భావమందు
దమదయ్యెఁ గినుక లేదు • విడువుమింక.

లవు—ఏమేమి! బ్రాహ్మణుడవు గావున నీకు నాపైఁ గినుక రాద
మలేదా! ఏమి కరుణార్ద్రహృదయము! ఈమాటలతో నేను
పనియున్నది. ఈయశ్వమును నేను బంధించితిని. నీచేత నయ్యె
నని విడిపించుకొనుము.

జయ—బాలకా! నీసాహసముఁజూడ నాకు నవ్వువచ్చుచున్నది. బా
ల్యచాపల్యంబున నెఱుఁగక కట్టితివి. ఇంకదీనివిడిచి పుచ్చుము.

లవు — విడువవలయుననఁ దలంపున్నచో బంధించుట యేల తటస్థించును? శూరులున్నచోఁ బట్టుడని దీనిముఖంబునఁ గట్టఁబడిన బిరుదపట్టంబు గాంచి నేనిట్లు బంధించితిని.

జయ — మునిబాలుండవగు నీకిట్టి సాహస మెట్లు వచ్చెను?

మ. మునిబాలుండవు నీకు నేమి తెలియున్ • భూరిప్రతాపుండు రా
ముని యజ్ఞాశ్వము దీని బట్టఁగరమే • ముక్కంటికిన్ సాహసం
బున బంధించుట శక్తి గాద వపురా • భూమీసురుం డిట్టి చే
తను గావించుట యెందునైనఁ గలదే • ధాత్రీతలంబందునన్.

లవు — బ్రాహ్మణులంత పరాక్రమహీనులనియా నీయభిప్రాయము?

మ. ధరలో నిర్వదియొక్కమారులు సకు • క్షత్రకాంతారమున్
బరిచ్ఛేదించిన జామదగ్న్యుఁ డనఁడో • బాహాబలప్రౌఢిమన్
వరియొక్కొర్తనిన్ జయించఁగను నే • వ్యాధీశుచేఁ గల్గవి
ల్వ్వర నిష్ఠాత్రిత నాదుభూసురతయున్ • బాల్యార వీక్షింపుమా

[వింట నారి సారించుచున్నాఁడు.]

జయ — (తనలో) ఏమి! యీ బాలుని ధైర్యము! ఈతఁడు సామాన్య మునిబాలునివలె లేఁడు. కాకున్నచో నీతఁడేమి! యజ్ఞాశ్వములు బంధించుటేమి! (ప్రకాశముగా) మునికుమారా! నీ వాక్యములు నీ వయసునకు మించియున్నవి. పరశురాముని గూర్చి యధికముగాఁ బలికితివి.

తే. గీ. పరశురాముని సని భంగ • పఱచినట్టి
వీరుఁడైన శ్రీరామ భూ • ధ్వపతి విడిచి
నట్టి ఘనమఖవాజియై • యలరు నిద్ది
దీని బంధింప నీకిట్టి • తెగువ తగునె?

చాలు. చాలు. (గుఱ్ఱమును కట్టిన వృక్షమును సమీపించుచున్నాఁడు)

లవు — (అడ్డముఁబోయి) సాహసింపకుము.

తే. గీ. శౌర్యముంచుటచేతన • సాహసించి
బట్టినాడను నీ క్రిఁకు • వాజి నిపుడు
వీరు లెవరైన నేతెంచి • ఘోర రణము
సలిపి కీర్తిని దోడ్కొని • చనగవలయు.

అంతియేగాని, బంధించిన యీ హయమును నేను మాటలతో విడుచు వాఁడనుగాను.

జయ—చిఱుతవాడవగు నీ వాక్యములు నాకు నవ్వుబుట్టించుచున్నవి. ఇంక నీ ప్రగల్భవాక్యములాపి గుఱ్ఱమును విడువుము.

లవు—నాకు మాటలతోఁ బనిలేదు.

ఉ. చిచ్చఱకన్నునందెఱచి వేత • త్రిశూలముఁ దాల్చి రుద్రుఁడే
వచ్చునుగాక యిప్పుడకు; • స్వాంతమునన్ భయమందకుండ న
న్నచ్చటులాస్త్రసంతతుల • సంగరభూమిని గెల్చువాఁడ; నీ
వచ్చునిమాటలేటికి ర • ణంబునకున్ దిగుశక్తి గల్గినన్.

జయ—నీవు నాతో రణము చేయఁదలంచితివా? గుఱ్ఱమును విడువవా?

లవు—విడువను. ముమ్మాటికిని విడువను.

జయ—బాలుండవగు నీతోఁ బోరుటకు నాకుఁ జేతులెట్లాడును? నాచేత నొప్పింపఁబడితివేని నీ తలిదండ్రులు నీకై యెంతగుందుదురో?

లవు—ఈ వెఱ్ఱిమాటల విడువుము. చేతనైనచోఁ గయ్యమునకు రమ్ము లేదేని తొలఁగిపొమ్ము.

జయ—(తనలో) ఈ బాలుఁడెవరోగాని హయమును మాటలతో విడుచునట్లు లేదు. ఒక్క శరమును బ్రయోగించి భయపెట్టిచూచెదగాక! (ప్రకాశముగా) అట్లనా! కానిమ్ము. హయమును గొని పోవుటకు నీవు మార్గమీయకపోయినచో నాశరమైనను మార్గ మునిపింపక యుండునా? (శరప్రయోగము సేయును)

లవు—(శరమునఖండించి) ఇదిగో! నాశరమును గాచుకొనుము.
(ప్రయోగించుచున్నాఁడు)

కేయ—(తనలో) ఈ బాలుని శరసంధానసామర్థ్య మెంతయు నద్భుతంబుఁగ గలిగించుచున్నది. అది యేమికారణముగాని బాలుఁడైన వీనితో సమరము సేయుటకే నాకుభయముగలుగుచున్నది.

[శత్రుఘ్నుఁడు—ప్రవేశించుచున్నాఁడు] [అనుబంధము. 13]

శత్రు—(తనలో) ఈ బాలుఁడెవఁడో హయమును బంధించుటయేగాక, ఔద్ధత్యతో నిర్భయముగా మాటలాడుచున్నాఁడు. (ఎదుట జూచి) మాటలేకాదు శరము ధరించి నిలిచినాఁడు. ఆహా ఏమి ఈ కుమారుని యాకారము!

మ. మొగమా! పూర్ణశశాంకకోటులకు దెప్పర్పఁగన్నులా! యెంచఁగా
నగుఁ బద్మంబుల; కుంతలంబులను నె • న్నక వచ్చు నీలంబులే;
మగసౌబాహువుల తీరుజూడ భళిరా • శుండాలతుండంబులే
యగు; నీబాలకుఁడెవ్వఁడో కద! యనూ • నాశ్చర్యమయ్యెన్; మదిన్

ఈతని ముఖవికాసము నన్ను సంపూర్ణముగ నాకర్షించి, యొకవిధమగు ప్రేమను జనింపఁజేయుచున్నది. పలుకరించెదగాక. (లవునుసమీపించి)

చ. ఎవఁడవు నీవు యజ్ఞహయ • మేటికిఁ గట్టితివయ్య; రామభూ
ధవమణి దీని పెంచెనని • తద్దయు నీమది దోచలేదె, మా
నవవరుఁజూడరమ్మికఁ • బ్రతి వినూత్న చిరత్నచేలముల్
ధవనమునిండ నీకొసఁగి • భవ్యముగాఁ భుజియింపఁజేసెదన్

కుమారా! సాకేతపురీనుండగు శ్రీరామచంద్రునిచే నీక్రతుతురంగము విడువఁబడినది. దీని నెవ్వరును బంధింపరాదు. మునిబాలుఁడవగు నీ విది యెఱుంగక పట్టితివి. ఇంక విడిపుచ్చుము. వీరక్షత్రియార్హమైన కార్యము బ్రాహ్మణుఁడవగు నీవు చేసితివనుటకు నవ్వు వచ్చుచున్నది.

—నీముఖలక్షణము చూడగా నీ వొక రాజేంద్రుడవని తోచు
చున్నది. అయిననేమి! ఈ హయమునకు లలాటంబునఁ గట్టఁ
బడియున్న బిరుదపట్టముఁజూచి నేను దీనిఁ బట్టితిని. నేను బ్రా
హ్మణుడనైననేమి! మునికుమారుఁడనైననేమి! బాహుబల
శౌర్యవిక్రమంబులు ప్రధానము.

శత్రు—వత్సా! నీచిన్నతనపుమాటలను విడువుము. ఈహయముతో
నీకేమియు బనిలేదు. నావెంట సాకేతపురమునకు రమ్ము.
శ్రీరామచంద్ర నృపాలసార్వభౌము. డశ్వమేధ యాగమును
జేయుచున్నాడు. నీ యిచ్చవచ్చినట్లు భుజింపజేసెదను. వలసిన
రత్నాంబరములు నిప్పించెద. ఇంతియేగాక, నీకు నశ్వమేధావ
లసియున్నచో వేఱొకదాని నిచ్చెద. దీనిని విడువుము.

లవు—ఇవి యన్నియు మాకేల! రాజవుగావున నిట్టి దానముల
జేయఁగలవు

తే. గీ. ఆహవంబును గోరియే • హయము నిట్లు
సాహసంబునఁ బట్టితి • క్ష్మాతలేంద్ర!
భవుడు వచ్చిన మదిలోన • భయమునంద
మాటలేటికి వేగమే • మరలు పురికి.

శత్రు—

ఉ. బాలుఁడవీవు క్షత్రియుల • భంగు లెఱుంగ భవంగవంగ రా
ఖ్యలరమైన మాయెడల • ఖిలినొకింతయుఁ జూపకుండనే
యాలముఁగోరుచుంటివి హ • యంబును బట్టి, త్రినేత్రుడైనను
జాలఁడె మమ్ముఁ గెల్వఁగను • సాహసమానకుఁ డాపనార్భకా.

మ. వరమాణిక్యములో, మహారథములో • వస్త్రంబులో మాడలో
కరులో గాంచనమో తురంగతతులో • గాకున్న నింకెద్దియో

చతుర్థాంకము.

ధరణీదేవకుమార! యిప్పుడను మా • జంగాగ నైకొంచు, నీ
తురగంబున్ విడనాడుమయ్య, యిటు దోడ్తేరుదున్ మాపురిన్.

కుమారా! మందిరంబులుగాని, భూషణంబులుగాని గోరుకొనుము.

లవు—

సీ. కంద దుంపల మెక్కు • తమ్మెదేవు లగు మాకు
సవరస పాయసా • న్నంబు దేల,
నారలంగట్టి యుంగ • పారు దిరుగు మాకు
మణిమయ భూషణాం • బరము లేల,
వనములం దిరుగుచు • వరలుచుండెడి మాకు
స్థిరముగా నుండు మం • దిరము లేల,
ఘనతపోవృత్తిని • గాలి చుండెడి మాకు
జనులుండు నగర వా • సంబు దేల,

తే. గీ. ఎంత! దూరంబునైన నొ • క్కింత శ్రమము
నందక నడువ గల మాకు • వాహనము లేల
స్యందనము లేల మదసామ • జంబు లేల
పంతమే మాకు ముఖ్యమై • పరగు భూప!

నేను బంధించిన యీ హయంబును నివ్వదు కాని నీ వెంటం బురంబు
నకు వచ్చితినేని, యచ్చటి వారెల్ల నన్నుజూచి నవ్వరా! మన మిరువు
రమును సంగ్రామ కేళిలోం దేలినపిమ్మట వలయునేని బురంబునకుం
బోవచ్చును.

ఉ. ధీరుడు గాడు, మాని, వన • దేశనివాసి; వివారణంబులోం
బోరంగ లేదు వీడనుచు • బుద్ధి విచారణ సేయవద్దు, నీ
పౌరుషముం బరాక్రమము • ఖండన పాంసితి నేడు చూపు, నే
వీరుడ నంచు జెప్పుచును • విలు కరంబునం బట్టి నిల్చితిన్.

సంగరరంగంబునం జచ్చినను బ్రతికినను గీర్తియే లభించును, జయము

నకుఁగాని నపజయంబునకుఁగాని నేను వెనుదీయువాఁడను గాను. వాల్మీకి మహామునీంద్ర కృపాసమాసాదితశాస్త్ర విద్యాధురంధరుఁడ నగు నేను నీవుగాక చతుర్దశభువనంబు లెత్తివచ్చినను భయంబందను.

శత్రు—మునికుమారకా! నీవు నామాటలు పెడచెవిం బెట్టి రణమే ప్రధానమని చెప్పుచున్నావు. యుద్ధమనఁగా నేమిగాఁ దలం చితివి?

సీ. ఘోటక స్యందన • కుంజరంబులుగాని;
వనులమందు కురంగ • పంక్తిగాదు
అగ్నిజిహ్వాది నానా • శస్త్రసమితిగాని
పూజార్హమైనట్టి • పూలుగావు
ఘనరక్త సిక్త సం • కాశ కాయముగాని
పాలుపార ధరియింప • ధాతికాదు
విరాధి వీరుల • విక్రమార్భటిగాని,
కోకిలనించెడి వేద • ఘోషగాదు

తే. గీ. వలనొప్పఁ గలహింప • నెంతువయ్య
తోడిబాలురఁ గూడుచు • నాడుకొనఁగ
బొమ్మ సంతోష మందవ దిరా • యున్న మదిని
బాలకా! కయ్యమేటికి • వలదు వలదు.

సీ. ముద్దుమ్మో నీసగు • మోము వికసింపంగ,
వర శరాసన మెట్లు • బట్టువాఁడ
కరుణ గలెను నీదు • కాయంబుఁ దిలకింప
సంగరం జేరితి • జనువువాఁడ
వనురాఁగ మొదవె నీ • యాతి మృదోక్తులఁజూడ
వాఁడి బాణము లెట్లు • బరపువాఁడ

నానందమూయె బా • ల్యంపు చేష్టలఁ జూడ
గూర్తరత విన్నట్లు • గూల్చువాఁడ

తే. గీ. ఏడ సివేద సమరంబు • దేడ; శరణుఁ
బొందు మింక నిన్ బ్రోచి మా • పురమునకును
దోడ్కొనుచు బోవువాఁడ సం • తోష మొసఁగ
నచట గలయట్టివింతల • నరయవచ్చు.

లవు—రాజా! పౌరుషహీనమైన వాక్యముల నేల పలికెదవు!

ఉ. పోరుటమాని వాఁడుగాని • పొమ్మని చెప్పను, పిల్లిఁ జూడఁగన్
శేరను బ్రోవుమా యనుచు • నీ శరణంబును బొందఁ; వస్తువుల్
గోరను; బోడిబాలకులఁ • గూడను నాటలు నేయునేటికిన్
నాయుమసాహసంబు తెలెఁ • బాయువు నామది నెన్ని చెప్పినన్.

శతు—అట్లనా! నాశరముల వేడిమి నీకు ఇదివఱకుగాని తెలియదు

[అనుబంధము. 14]

లవు—[అనుబంధము. 15] ఇదిగో! నేను సంసిద్ధుఁడనై యున్నా
డను. నేను విడిచెడి యీశరము నామహిమ నీకుఁ జూపును
గాక! (శరమును విడుచును.)

శతు—(శరమును ఖండించి, తనలో) ఓహో! ఏమిది! ఇతఁడు
సమానాస్త్ర విద్యానుసంధరునివలె నున్నాఁడు. ఇతనియెడ
నేను నిర్లక్ష్యముగా నుండరాదు. (ప్రకాశముగా) ఇదిగో!
ఈశరమును గాచుకొమ్ము. (శరము ప్రయోగించును.)

లవు—హా! (మూర్ఛిల్లును.)

శతు—అహో! ఈమునికుమారుఁడు నాబాణప్రహారమున మూర్ఛి
ల్లినాఁడు. అయ్యో! మునిబాలకా! నే నెంతచెప్పినను విన
వైతివి.

చ. కలకలలాడు నీనగుమొ • గంబును, గన్నుల యందచందముల్
లలిత వయోవిలాసమును • లక్షణముల్ ఘన దేహకాంతులుల్
దలఁచి త్వదీయమాత యటుఁ • దద్దయు జింతను బొందునో కదా
యిలపయి నిన్నుఁ గూల్చితి ని • కేమి యొనర్తును దాపసాత్మజా

కారణమేమో నేనూహింపఁ జాలను గాని యీకుమారునియెడల నాకుఁ బుత్రవాత్సల్య మొదవినది. ఇప్పుడు నే నేమనుకొన్న నేమి లాభము? (పడియున్న లవునిఁ జూచి) ఈతఁడు మూర్ఛయందు మునింగినాఁడు. కానిమ్ము. నేను వీనిని శ్రీరాముని సన్నిధికిఁ జేర్చెద. (లవుని రథముపైఁ బెట్టుకొని హయముతో నిష్క్రమించును.)

గాలవుడు—(ప్రవేశించి) అయ్యో! అయ్యో! అరాజేంద్రుఁడు మా లవుని మూర్ఛపుచ్చి రథముపైఁ బెట్టుకొని పోవుచున్నాఁడు. మాగురుండగు వాల్మీకిగూడ యాశ్రమంబున లేడే. సత్వరముగ నేనరిగి యీవార్తఁ సీతామహాదేవి కెఱిగించెదఁగాక! (నిష్క్రమించును.)

రంగము:—వాల్మీకాశ్రమము.

[మూర్ఛలో నున్న సీతయు—గాలవుఁడు ప్రవేశము.]

గాల—అక్కటా! కే నా లవకుమారుని సంగతిఁ జెప్పినంతనే యీ సాధ్వి మూర్ఛనందినది.

[అనుబంధము. 16]

సీత—(మూర్ఛనుండి లేచి) హా! లవకుమారా! సంపూర్ణపూర్ణిమా చంద్రమండలమును ధిక్కరించు నీముఖమును దిలకించినంతనే యెవ్వరైన ముద్దుపెట్టుకొందురే. అట్టిచో నీపైకఠినశరంబులఁ బ్రయోగించుట కాభూపాలుని చిత్తమెట్లు సమ్మతించినది? వత్సా! బాలుండవగు నీ వారాజేంద్రుని నేల యెదిరించితివి?

ఉ. నన్నుఁగన తండ్రి! నీమొగము • నాకును జూపితివేని పాపమా
సని తలపోసి; శౌర్యమున • యజ్ఞహయంబును బట్టి, వీరుఁడౌ
జనపతిచేతఁగూలితివె • సాహస మిట్టులు సేయవచ్చునే
వనముల నుండువారలకుఁ • బౌరుషమేటికిఁ బుత్రరత్నమా.

విధివశంబున భర్తచే విడువఁబడి యరణ్యములఁ పాలయినను, మీయిరువురకుమారులను జూచుకొనుచు నాదుఃఖమును గొంత మ్రింగియుంటిని. నాయనా! నీవు నేఁడిట్లయితివి. నే నేమి సేయుదును? నాకు బ్రొద్దుపోవుటకు నీవాడుచుండు నీముద్దుమాటల నెట్లు మఱతును? అనుదినంబును నరణ్యమున కరిగి నాకొఱకు శ్రమపడి ఫలంబులును, పుష్పంబులును గొనితెచ్చి యిచ్చు నీప్రేమ నిప్పుడేమి చేసితివి? ఒక్కనిమిషమేని నన్నుఁ బాసి యుండఁగని నీయన్నను విడుచుటకు నీచిత్తమెట్లు సమ్మతించినది?

సీ. నినుఁబాసి నేనెట్లు • నిలువనోపుదునయ్య
కాననంబులయందు • గన్నకొడుక!
మిముజూచియేకదా • మ్రింగియుంటిని చిత్త
మందున దుఃఖంబు • నాత్మజాత!
యన్నయ్య యేతెంచి • యనుఁగు దమ్ముని జూపు
మంచు నడిగిన నే • మందు బుత్ర!
వనమందు జరియించు • వాఁడవు నీవేల
హయము బంధించినా • వయ్య తనయ!

తే. గీ. బట్టితివిగాక నిన్ను భూ • పాలవరుఁడు
విడువు మనిచెప్పి నంతనె • విడువకుండ
సాహసించితి నేటికి • శౌర్యమునను
లలితకందర్ప శృంగార • లవకుమార.

తండ్రీ! బాల్యవయస్కుఁడవగు నీతో ఘోరసమరము సేయ సాహసించిన యారాజేంద్రుఁ డెవఁడో కదా!

సీ. జనక భూపాలుచే • స్తముల బెఱింగినదాన
నయ్యు నిట్టిదవుల • నడలవలసె
దశరథమేదినీ • ధవు పెద్దకోడల
నయ్యు నిట్టి పగవు • నంద వలసె
రవివంశమణియైన • రామునిసతి నయ్యు
ఘోరసంకటములఁ • గుంద వలసె
పుణ్యచారిత్రులౌ • ముగురు మఱదులకు
వదిన నయ్యును నిట్లు • వగవ వలసె

తే. గీ. అక్కటా! పూర్వజన్మంబు • నందు నెట్టి
పాప మాచరించితినో యీ • భవము నందు
నిన్నుఁ బాయంగఁ గంటిని • కన్నకొమరు!
యేమిచేయుదు నింక నా • కేమి తెరువు?

హా! లవకుమారా! మూర్ఛమునింగిన నిన్నుఁ దన రథముపైఁ బెట్టుకొనిపోయి యాభూపాలుఁ డేమిచేసెనో కదా! తండ్రీ! నీ విట్లయితివని వినిన నాశరీరమునుండి యింకను బ్రాణములు పోవక యున్నవి.

గాల—సాధ్వీమణీ! ఊరడిల్లుము. కుశకుమారుం డరుదెంచి కర్తవ్యము విచారింప గలడు.

సీత—తాపసకుమారా! ఇంక నేమి కర్తవ్యము;

తే. గీ. బాలుఁ డంచునైన భా • వమునఁ దలపఁ
బూనక, సుకుమారు, సుతుని • మూర్ఛఁ బుచ్చి
రథముపై నిడుకొని పోగ • రాజవరుఁడు,
చిన్నికొమరు నేనింక నీ • క్షింపఁగలనె!

(కుమారుని నుద్దేశించి) హా! వత్సా! నాయాకలి దీర్చుట కరణ్యమున

తిరిగి పరిపక్వఫలంబుల నింకెవ్వరు తెచ్చి యిచ్చెదరు! నాకు దాహము
నకై యనుదినంబును విమలభాగీరథీసలిలంబు లెవ్వరు దెచ్చి యిచ్చె
దరు? తల్లీ! నా విక్రమంబును జూడుమని చెప్పి యరణ్యంబున నున్న
సింహవ్యాఘ్రాది సత్వంబులఁ బట్టి తెచ్చి యాశ్రమము ముందింకె
వ్వరు గట్టు చుందురు!

ఉ. హా సుకుమార! హా సుగు • ణాకర! హాహితచంద్రబింబ! హా
మోసముఁ జేసి యెచ్చటికి • బోయితివయ్య, వనాళి లోపలన్
గాసి పడంగ నేటికని • కాయము వాయఁ దలంచిఁ యుద్ధముం
జేసి నృపాలుతోడ, పటుఁ • జిక్కితివా! ననువీడి వందనా!

[కుశుఁడు—ప్రవేశము.]

కుశు—(తనలో) ఏమిండీ! ఈయాశ్రమ మంతయు నేఁడు చిన్నబో
యి నట్లున్నది.

సీ. అనుదినంబును వేడ్క • మునిసుతుల్ జదివెడి
వేదపాఠములేల • వినఁగరావు
ననుజూచినంతనే • మునికన్య లందఱుఁ
జేరు చుండుటకేమి • కారణంబొ
భూరిమోదమ్మునఁ గూర్చు • ముద్దుతమ్ముఁ డదేల,
యాటలాడక యుండె • నాశ్రమమున
ఏను వచ్చినజాడ • నెఱిఁగి తొందరగా వ
చ్చెడి తల్లి నన్నేల • చేరకుండె

తే. గీ. మునికుమారకు లెల్ల నా • మోముఁ జూచి
శిరములెత్తక యుండిరి • చింత బడుచు
గారణం బదియేమియో • కానుపింప
దేమియును దోచకున్నది • హృదయమందు.

నాచిత్తమంతయుఁ గలత నందుచున్నది. (ఇంచుక నడచి) ఇదుగో

నాతల్లి యిచ్చట నున్నది. ఏమికారణమోగాని, యీమె మిగుల విచారమున మునింగి యుండినట్లు గనంబడుచున్నది. సమీపించి కారణం బరసెదంగాక. (సీతను సమీపించి) అమ్మా!

చ. కనులను నీరు గాలువలు • గట్టఁగ నెందు కేడ్చెదమ్మ? నా
యనుజుఁడు గానరాఁ డెటకు • నాటలకేగెను జెప్పుమమ్మ; యా
మునిసుతులెల్లఁ జిన్నఁగని • మోములు వంచిరదేల; నామనం
బునఁ బరితాప మొక్కపరి • పూర్ణతరంబగు భక్తి మ్రొక్కెదన్

సీత—(కుశునిఁజూచి) నాయనా! కుశా! వచ్చితివా! ఏమిచెప్పుదును.
నీతమ్ముఁడగు లవకుమారుఁడు గాలవునితో వనప్రాంతమున కేగఁగా నచ్చటి కొక యశ్వహయము వచ్చినదఁట. గాలవుఁడు వలదనుచున్నను లవుఁడు దానిని బంధించెనఁట. అంతట నెవరో యొక భూపాలుం డరుదెంచి లవునితోఁ గయ్యమొనరించి వానిని మూర్ఛబుచ్చి తనరథమునఁ బెట్టుకొని పోవుచున్నాఁడఁట. తండ్రీ! ఇంక నే నెట్లు బ్రతుకుదునోయి

కుశుఁడు—(లవుని నన్వేషించి) హా లవా. [అనుబంధము. 17]

తే. గీ. పూర్ణచంద్రుని బోలు నీ • మోముఁజూచి
కరుణ వహియించు నెంతటి • కఠినుఁడైన
నట్టిచో నిన్నుఁ గృపలేక • యాహవమున
భూమినాథుఁ డే రీతి నిట్లు • మూర్ఛబుచ్చె?

తనలో) నే నిప్పుడు తమ్మునిఁగూర్చి మిక్కిలి సంతాప మందినచో నాతల్లి మఱియింత శోకించును. శ్రీవాల్మీకి మహాముని ప్రార్థితుఁడగు నాతని కొక్కింతయు హాని సంభవించియుండదు. ఇప్పటికిని నేను మాతల్లిని నూరడించి సత్వరముగా బోయి తమ్ముని తనరథముపైఁ బెట్టుకొని పోవుచున్న నృపాలుని గలిసికొని యాతని గర్వమడంచి తమ్ముని దోడ్కొని వచ్చెదఁగాక! (ప్రకాశముగా) అమ్మా! నీవు శోకింపవలదు.

తే. గీ. నామయూగ సంభవసత్కృ ...
శాస్త్రవిద్యాధురంధరుం డగుచు నాప్తు
లవుని నేవిధమైనఁగా ల్పంగఁగ
మూర్ఖులను ముంచునయ్యాది ...

నీవు దుఃఖమును విడిచి ధైర్యమును నుండుమా.

(అనుబంధము. 13)

చ. ... దనముమీఁద నాయనుజు • నావిధి కోల్పోసి పోవుచున్నయా
పరశోభ దాకి వాఁడు భుజ • దర్పమెల్లఁ జోఁ నేలపై
నొరగఁగఁ జేసి యాతఁడు ధము, • నొప్పఁగ దమ్ముఁడు దోడితెచ్చెదన్
గుణకరధైర్యముం గనుచుఁ • గుందక యుండుము మానసంబునన్.

సీత—నాయనా! కుశా! నాకు మఱియొక శోకము దెచ్చిపెట్టెదవా
నీవైన నుండుము. నివేద! ఈ రాజేంద్రునితోఁ బోయెదవా! మ
మ్ములను బాసి కాని నేనిట్టిలో కాఖమున మిఁగిలి యా
సనంబులతో ... పయాణ ... నుండెదను.

కుశు—తల్లీ! నీవు నాకు వమ్మైన పంపిన నుండదనలము.

చ. కెరమును బూని హస్తమున • సాహసమేర్పడ నిల్చియున్న, నం
గరమున నన్ను నాకుఁ • నాలుని కైనను శక్తిగల్గునే
పురహరుఁ డేగుదెంచినను • బోర జయింతును భీతియేల? న
త్వరగ మనంబునన్ లవుని • దప్పక తెచ్చెద నాజ్ఞనీయుమా.

అమ్మా! పదునాలుగోకములను. నేకమైవచ్చినను రణంబునకునీకుమా
రుఁడగు కుశుఁడు భీతిల్లువాఁడు గాఁడని యెఱుంగుము. (ఇంచుక
యూరకుండి) జననీ! ఆలస్య మొనరించుటకు నాచిత్త ము
మాత్రమును నమ్మతింపకయున్నది. వైరిని గెల్చి తమ్ముని దె
చ్చుటకుఁ బోవు నాకు నీమహాశీర్వచనం బొసంగి పంపుము.

సీత — వత్సా! ఈశా! నీ శౌర్యమే నిన్ను రక్షించుగాక! వాల్మీకి యొసంగిన నీయస్త్రవిద్యాపరిజ్ఞానమున కెందును సాటిలేక యుండుగాక!

చ. జనపతి సత్య శాసనము • సమ్మతి బాలన సేయ నెంచి, య
వ్వనముల కేగువేళ రఘు • నన్యను కాతని మాతయిచ్చు దీ
వనలె సదా నినుగ్ గనును • భవ్య సుఖంబుల నిచ్చు ధాత్రి కా
యనిమిషులెల్ల నీకు జయ • మబ్బగ జేతురు సంగరంబునన్.

నిను దిగ్మూర్తులును, సూర్యచంద్రాదులును, సప్తఋషులును రక్షించెదరుగాక! మఱియు,


తే. గీ. అమృతము గొనితెచ్చుటకునై • యరుగువట్టి
గరుడునకు తల్లి వినత స • త్కరుణతోడ
నిడిన మంగళాశీస్సులే • నీకు నిలచు
గాత నీయందు, విజయంబు • గాంచి రమ్ము.

కుశ — తల్లీ! నమస్కారము. నీవు లోనికేగుము. (గాలవుని జూచి) గాలవా! ఆ రాజేంద్రుని తమ్ముని రథము నెక్కి పోయిన మార్గము జూపుదువుగాక! రమ్ము.

(అందఱును నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.





సంపూర్ణోత్తర రామాయణము.

పంచమాంకము.



రంగము—వాల్మీకాశ్రమప్రాంతభూమి.

[ప్రవేశము—ధనుర్ధరుఁడై కుశుఁడు.]

కవిరాజ విరాజితము.

నిలు నిలు మెచ్చటికేఁగెద విప్రుఁడ • నేనిదె వచ్చితి, నీ
చలము బలంబును వేగమె చూపుము • సంగర రంగమునన్
గలిత పరాక్రమ శౌర్యము లుండెను • గా యని తమ్ముని మూ
ర్ఛలనొనరించెదవా! నిను నిప్పుడెఁ • జంపక వీడుదునే!

[అను పద్యమును జదువుచు కుశుఁడు ప్రవేశించి తనలో]

అదిగో! ఆవచ్చు రథముపై నున్నవాఁడే కాఁబోలు భూపాలుఁడు. (పరికించి) సందియ మేమున్నది! మూర్ఛనందిన తమ్ముఁడుగూడ నున్నాఁడు. రానిమ్ము.

[రథముపై శత్రుఘ్నుఁడు—ప్రవేశము.]

కుశు—(శత్రుఘ్నునిఁజూచి)

మ. పసిబాలుండగు నాదు తమ్ముని ననిన్ • బాహాబల ప్రౌఢిమన్
వెస మూర్ఛిల్లగ జేసి యుల్లరుగుదే వీరాధివీరుండవే

యనవహోయుండగు కుఱ్ఱవానిపయి బా • హాదర్పముఁ జూపుదే
కుశుఁడఁ వచ్చితి నిన్నుఁ గూల్చుటకునై • ఘోషింపనీబాంధవుల్.
రథం బాపుము. నిన్నింక నొక యమునైన నవతలకుఁ బోనీయక నీద
ర్పమడఁచి నాతమ్ముని దోడ్కొని పోయెదఁగాక!

శత్రు—(తనలో) ఈతఁడెవడు? నాశరములచే మూర్ఛనొందిన యా
మునిబాలుని వలెనే యున్నాఁడు. ఇంత పసితనమునందే వీనికి
శౌర్యసాహసంబు లెట్లు గలిగినవో కదా!

ఉ. బాలుఁడు చూడ రాముని • పోలుని భంగిని దోఁచుచుండె, భూ
పాలసుతుండొ కాఁడొ, ముని • పల్లెల యాశ్రమ మందునుండు నీ
బాలుని పోరుమండగుచు • బాసి తెరంచుఁ దలంతుఁ గానిచో
నాలము సేయ నావయికి • నద్భుతశౌర్యముఁ జూపె నిప్పుడే.

ఈబాలుని ముఖముచూడ నాకధికానురాగముజనించుచున్నది. ఈతని
తోడ నే నెట్లు సమర మొనర్తును? ఈకుమారుల నిజమైన సంగతియే
తెలియలేదు. వీరి యాకారములు శ్రీరామచంద్రుని బోలియున్నవి.

చ. వనమున రాముచేత విడ • నంబడినట్టి విదేహపుత్రికిన్
జననము నొందినారనుచు • స్వాంతమునం దలపోతుఁ గానిచో
మనసిజరూప చారుసుకు • మారత గల్గిన వీరి మోములన్
గసినఁ గృపారసం బొదవె • గా యిపుడెంతయు నాకుఁజూడఁగన్.

ఇప్పుడు నేనేమి సేయుదును? రథము పోగకుండ నీబాలుఁ డడ్డము
వచ్చి నిలచినాడు. యజ్ఞహయంబును గొనిపోకుండఁ బురంబున కేగితి
నేని యాగము జరుగదు. కావున్ను సామవాక్యములతో నీబాలుని
మనంబు ద్రిప్పుటకుఁ బ్రయత్నించెదను. (ప్రకాశముగా) ఓయీ!
మునిబాలకా!

చ. నిలునిలుమంచు నారథము • నిల్పితి వెంతయు శౌర్యవృత్తినన్
గలని యెదుర్పఁగాఁగలవె • కాంచితివే కద! నీదు తమ్ముఁడున్

బడిన పౌరంబు నంతయును • బాలుడ యిట్టు విడనాడి ప్రాణము ని-
శ్చలగతి నాశ్రమంబునకు • వంతననుగాగ నీవు తల్లియున్.

తాపసకుమారుడవగు నీకు మాతో గలహమేటికి?

కుశు—

ఉ. బాలుడ నంచు నెంచకుము • భావము నందున నీదుపాలికిన్
గాలుడ నేను వచ్చితిని • గావున ధైర్యముఁ బూని విల్లువా
ళీల రణంబునం దిప్పుడు • ఖ్యాతి జనించిన నన్ను వేడుమా
పాలన సేయువాఁడ! నర • పాలక! చెప్పితి మాటలేటికిన్.

శత్రు—అవురా! ఎట్టి సాహసప్రగల్భాలఁ బలికితివి. నిన్ను నేను శరణంబు వేడవలయునా! చాలుఁజాలు. నీ వాక్ప్రవాహము నొక్కింత యాపి నామాటవినుము.

చ. లలితమృగాక్షి ప్రాణవి • లాసము మించునట్టి నీపరిక్షా
హాలల నటుదిప్పుచున్ బలుకులాడగి నాకును, మునువచ్చినా
నరిత వరాక్రమంబు చెలులు • గస్పష్ట చేయుదు నిన్ను దాఁగ, నా
పలుకుల విశ్వసింపు; ముని • బాలుర కేల రణప్రచారముల్.

చే. మనసిజరూప చారు సుకు • మారకుమారుని నిన్నుఁ జూడఁగా
ఘనకృప బుట్టెఁ గారణము • గాంచగనైతి నొకింత యట్టిచో
నని మొన నిన్నుఁ దాకి మహా • దాస్త్ర పరంపర పాలు సేయ నా
మనసు వెటు సమ్మతించు నను • మానము వీడి వచించితిన్ సుతా!

కుశ—రాజా! సమరముఖము నుండి తప్పించుకొనిపోవుటకుఁ బ్రియత్నింపకుము. నీవు నిజమైన వీరుండవేని రణంబున నిలువుము.

[రథముపై నున్న లవుఁడు మూర్ఛనుండి లేచును.]

లవ—(తొందరగా లేచి రథముపైనుండి నేలకు లంఘించి శత్రుఘ్నునిఁజూచి)

మ. అనిలో మూర్ఛిలినంతమాత్రమున, నా • తా! ఏమి సీతకు
చ్చెనటంచున్ దలపోయుచే వగల తే • దా నిన్ను దాశరథి ము
ద్దున నారాచ పరంపరాహతిని నీ • దర్పంబు నూలింతు నీ
రణరంగంబు విడి పోవగ సాహసా • రాజాన్వయాగ్రేసరా.

[ఏమటనుచు శత్రుని గాంచి.

అన్నయ్యా! కుశా! ఎప్పుడు వచ్చితివి?

కుశు—తమ్ముడా! లేచితివా!

లవు—అన్నయ్యా! మన మాతరువాత మాట్లాడుకొనవచ్చును. ముందు మన విరోధులను గెలిచి సవనహయంబును మరల బంధింపవలయును. (శత్రుఘ్నునిఁజూచి) నృపాలా! ఇప్పుడు చెప్పటికిఁబోయెదవు! రణమున మూర్ఛిల్లగా రథమున పెట్టుకొని పోవుచుంటివా! ఇదియేనా నీపరాక్రమము!

తే. గీ. అన్నదమ్ముల మిరువురు • మాఱయాదు
నిలచినారము, రారమ్ము • నిలువు మిప్పుడు
భవ్యుఁడ యెఱించి నీకు • వశినగాని
భయమునందక నీము • ...

(శరములు సవరించుకొనుచున్నాఁడు.)

శత్రు—(తనలో) వీరువురును నశ్వినీకుమారులవలెఁ గన్పట్టుచుఁ బరాక్రమంబున విజృంభించుచున్నారు. నేనింకఁ గరుణావహింపరాదు. (ప్రకాశముగా)

తే. గీ. బాలురనార్భకులకు నేల • భండనంబ
టంచు; వదిలియుంచితిని గాని • యాజికేపుడు
భయమును నందువాడను గాను • బాలులార
రండు; కోర్కెయుండిన సంగ • రమ్మునేయ.

కుశు—ఇదిగో! మేము సంసిద్ధులమై యుంటిమి.

లవు—ఇదిగో! ఈయస్త్రమును గాచుకొనుము. (శరప్రయోగము సేయును.)

శత్రు—ఇదిగో! నీశరంబును ఖండించితిని. (తనలో) లవణాసురునితో పోరినప్పుడైన ధైర్యమును విడువని నాచిత్త మేటికోగాని చెదరియున్నది. (ప్రకాశము) బాలకులారా! ఈయస్త్రరాజము మిమ్ము దప్పక నేలఁగూల్చును.

(శరము విడుచును.)

కుశు—(అస్త్రమును ఖండించి)

మ. వనపాతాళములోని కేగిన, నభో భాగంబునం జొచ్చినన్
శరధిన్ మున్గి యడంగినన్ భుజగ లోకంబు నిలింపకులం బ్రార్థిపన్
పరు దష్టాంగుళులై విను మను ప్రాణంబు నిప్పట్టునన్
ధరణిం గూల్పక యుండునే నిలువ నా ధైర్యంబునన్ భూవరా.

(శరప్రయోగము సేయును.)

శత్రు—హా! (నేలఁగూలును.)

లవు—అగ్రజా! మనము తొందరగాఁ బోయి యాసేనలను పాఱఁబఱచి హయంబును బంధించుకొని పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

రంగము:—[వాల్మీకాశ్రమప్రాంతవనము:—కదలిపోవునట్లు కట్టఁబడిన యాశ్వముతో కుశలవులు ప్రవేశము.]

లవు—అన్నయ్యా! మనశరంబులచే మూర్ఛనొందిన యాశత్రుఘ్నుని వార్త విని యతనియన్నయని చెప్పుచు లక్ష్మణుండు వచ్చి యాతఁడుగూడ నమ్మునిపాలునే పొందెనుగదా! ఇంకెవ్వరు వచ్చెదరో!

కుశు—తమ్ముఁడా! ఎవ్వరు వచ్చిననేమి?

తే. గీ. మా మహిమము చేరి నైతి • భూరివిక్రి
మ యని వచ్చెను, రానిమ్ము • సమరమందు
భీ ర్చింత యుండక • భీకరాస్త్ర
వహ్నలో వేగి విజయంబుఁ బడయువాఁడ.
తమ్ముడా! రమ్ము. మన మార్యునిన్ సంకము.
(ఇనువురు నిష్క్రమింతురు.
[శ్రీరాముఁడు — భరతుఁడు — ప్రవేశింతురు.]
శ్రీరా— (అనుబంధము 20)
భరతా! లోకమునకు వైన యాలవాలముగని భావించిన మనసేతు,
ఘ్నుఁడేమి! ఎ మిక మాటలాడె నేఁడు బాలుఁడయేమి! శౌర్య
నుండగు వాఁడు కల్పాంతము గలుగునని యెన్నఁడైనఁ దలంచితినా? ఇది
యట్లుండ లక్ష్మణునకున్ జయము కల్గి నా యుపసూద్రేకంబు కలుగఁ
జేయుచున్నది. ఆహా! నేఁడు యాగమేపయాగంబు నేఁడు సేయ
బ్రారంభించి. కాలిన్నవములగు నా యూపుర తమ్ములను గోల్పోవ
టకే కాఁబోలు. (పన్నని నవేశించి) హా! సుమిత్రాపుత్రా!

సీ. అతికాయ నాశ్రి • నమరిలి సాహ
భవనీ మహార్ణ మే • ఎంచాదిగ
కుంభ నికుంభాది • మూరాసురుల నూల్చ్
విక్రిమాలోక మే • వృద్ధిఁదెచ్చె
కడుకోపి ధూమ్రాక్షు • కాయంబు బాపిన
మహానీయశక్తి రౌ • మంటుఁగలిసె
మేటివీరుండైన • మేఘనాథుని జంకిఁ
నట్టిచాతుర్య మొం • దడఁగియుండె
తే. గీ. అక్కటా యింతశక్తి నీ • యందు నలను
చుండినను మఖవాజిక • ఖండనమున

మునికుమారుల నెదిరించి • ఘాతమిడియుండు
బాణముల్ గాచితే సుమీ • రాజకుమార.

సీ. నినుఁ బాయలేనంచు • ఘనసౌఖ్యముల వీడి
వనులకు నావెంట • వచ్చినావు
పదునాల్గువర్షముల్ • బవళింపకే నాకు,
శుశ్రూషలను • సలిపినావు
నాకష్టసుఖములే • నీకష్టసుఖముల
టంచు నెంచుచు జరి • యించినావు
నిరతంబు నాయాజ్ఞ • శిరముపై ధరియించి,
సేవకుఁ డైవడి • చెలఁగినావు

తే. గీ. కటకటా! నేఁడు నామీఁద • గల భక్తి
విడిచి యస్వాస్థ్యమున నిట్లు • పుడమి బడితె
నిన్ను విడనాడి యింకెట్లు • నిలువఁగలను
తమ్ముఁడా! లక్ష్మణా! నను • రాజకుమార.

భర—అగ్రజా! నీవు సౌమిత్రీ! విక్రమించినను లక్ష్మణ శత్రుఘ్ను లోకరిచే నేలబడువారా! వారు మూర్ఛలో మునింగియున్నారు.

శ్రీరా—తమ్ముఁడా! ఏమిమూర్ఛ! తమ్ములు చచ్చిపోఁగా నేను వీక్షించెదనా! అట్టిభాగ్యము నాకున్నదా!

చ. సతులు ననేకులుం గలుగు • సంపద లెట్టివి నైన వచ్చు సం
గతిని ననేక బంధువులు • గల్గుచునుందురు; పుత్రపుత్రికా
తతియు జనించుచుండును; ర • థంబులు నేన్గులు వచ్చుఁగాని; యీ
క్షితితలమందు సోదరులు • చేకుర రిట్లు దలంచిచూడఁగన్.

భర—అగ్రజా! నీవు విచారింపవలదు. మన లక్ష్మణశత్రుఘ్నులు త్వరలోనే మూర్ఛనుండి లేవఁగలరు.

శ్రీరా—(కోపముతో) తమ్ముఁడా! మనలక్ష్మణశత్రుఘ్నుల కట్టిపాటు సంభవింపజేసి యశ్వమును బంధించిన యామునికుమారు లెవ్వరో, వారి సహోద్యోగమునఁ బరిశీలించుటకునాచిత్తము తత్తరముందుచున్నది. ఏమైననుసరే! ఆ తాపసకుమారులింకఁ బుడమిపై లేనివారనిగనే భావింపవలయును.

భర—అన్నయ్యా! అనుమానము. మఖహయంబును నావృతము పట్టుకొనియున్నప్పుడున్న యాబాలకులే మనసైన్యంబులఁ జీకాకుపఱచి తమ్ములతోఁ గయ్యము జేసినవారని తలంచెదను.

[కుశలవులు—గాలవునితోఁ బ్రవేశము.]

కుశ—(గాలవునిఁజూచి) గాలవా! నేఁజెప్పిన రంగమంతయు చూచి వచ్చితివా? అచ్చట మహాసైన్యము నెవరెవ్వరెట్టి వీరా గ్రణులో గనుఁగొంటివా!

గాల—కుశకుమారా! అంతయు చూచివచ్చితినిగాని, యాసైన్యముఁ జూడఁగా నేలయీనినదంపముగ నుండి నాకు మిక్కిలి భయమును గలుగఁజేయుచున్నది. శ్రీరాముఁడే స్వయముగాఁ దనతమ్ముఁడగు భరతునితోఁ గయ్యమునకు వచ్చినాఁడు.

లవు—గాలవా! మా యాగపురక్షకై యెంతసైన్యము వచ్చినదో చూచితివా!

గాల—మిత్రులారా! ఏగినదానిం దలపక యశ్వమునువిడిచినచో మహాశ్రమమునకుఁ బోవుదము.

కుశ—గాలవా! భీతిబొందక నీవు తెలిసికొని వచ్చినంతవఱకు నామహాసైన్యములోఁ బ్రముఖులైన వీరులెవ్వరో తెలియఁజేయుము.

గాల—నేను గనుఁగొని వచ్చినంతవఱకు వినిపించెదను. ఎట్లైనను మనకు సమరములోఁ బనిలేకుండ హయమునువిడిచిపోవుదము

లవు—గాలవా! పిరికిమాటలువిడిచి యావీరు లెవ్వరెవ్వరో చెప్పుము.

గాల—మిత్రులారా! ఇటు వినుఁడు.

సీ. మిడిగ్రుడ్లు ద్రిప్పుచు • భీమరూపంబుల
వ్రేలాడి వానర • వీరులరుగొ
పిడుగుమూఁతి స • ద్విభకేసరులు నతి
దీర్ఘదేహంబు లైన • దైత్యులరుగొ
కహకహారావముల • గాండ్రిలుచు భయము గొ
ల్పెడి మేటి భల్లూక • వీరులరుగొ
పరువెత్తిన గదా • ఘాతంబులను దాల్చి
జగముమించిన నర • పాలురరుగొ

తే. గీ. కంటికే భయమైన • కరుణను
సేనఁ గూడి యాదినయంత • చిత్తమందు
భయముగల్గు నెంతటి • వానికైన
మహితశౌర్యులు సేతాకు • మానవులరా.

లవు—ఈకోతులను కొండముచ్చులను జూచిన నెవరికి భయముగల్గు
గును! (పరికించి) గాలవా! అచ్చట సంభాషించుచున్న యా
వారెవ్వరో నీవు చెప్పఁగలవా?

గాల—వారి విషయమైన సంగతివచ్చితిని. వినుము. ఆమొదటివా
లుమన్నవాడు సుగ్రీవుఁడట. వెనుక రామరావణయుద్ధమున
సీతఁ దద్ద్వితీయపరాక్రమంబున మెలఁగిన వానరవీరుఁడఁట. ఆ
రెండవవాఁడు హనుమంతుఁడు.

సీ. బాల్యంబునందును • వ్యాకరణాది శా
స్త్రములు సూర్యునికడఁ • జదివినాఁడు
రామకార్యార్థియై • రహిఁ లంక కేగువా
ర్వారాసి లంఘించి • చనినాఁడు

శంక యింతయులేక • లంకాపురంబెల్ల
చిచ్చులోపలఁబెట్టి • చెలఁగినాఁడు
నిరతంబు శ్రీరామ • చరణసేవకుఁడౌచు
నతిభక్తిభావముతోడ • నలరినాఁడు

తే. గీ. వాయు దేవుని వరమున • వరలినాఁడు
కవులయందున విఖ్యాతిఁ • గాంచినాఁడు
పేరు హనుమంతుఁడండ్రు • శ్రీరా
వతీసాకుట నష్టమో • యనఘులార.

వ. శా.—గాలవా! ఆకోతులను జూచి భయమందగాను. వీరు వరులు
మన మాశ్రమము [illegible].

గాల.—(ఎదురుజూచి)ఆతనివద్ద నున్నవాఁడు లోకకంటకుఁడైన రావ
ణుని తమ్ముఁడగు విభీషణుఁడట. రావణుని [illegible] ముని
శ్రీరాముఁడు మహాత్ముఁడై [illegible] [illegible] [illegible]
యాతనిని లంకకు రాజుగా జేసినాడు. ([illegible]
కుశలవులారా! ఇటురండు. (అ మహాపురుషునివిఁ శ్రీరాముని
జూపుచు)

సీ. శతకోటిసూర్యప్రకాశ • సమానదేహము వాఁడు
కరిరాజుతొండము • కరము వాఁడు
వజ్రపంజరనిభ • వక్షస్థలము వాఁడు
మందారకుసుమ దా • మంబువాఁడు
మహనీయ మాణిక్య • మకుటంబుముగవాఁడు
కమనీయరత్న కం • కణమువాఁడు
నీలమేఘచ్ఛాయ • నిరసింపఁజాలువాఁడు
కరుణాంతరంగంబు • గలుగువాఁడు

తే. గీ. పూర్ణచంద్రునిబోలు నె • మ్మోమువాఁడు
భక్తజన రక్షణంబుఁ జేయుచుఁ • బరగువాఁడు
విల్లు నమ్ములు కరముల • వెలయువాఁడు
రవికులాంబుధిశశియైన • రాముఁడతఁడె.

అతని ప్రక్కనున్నవాఁ డతనితమ్ముఁడగు భరతుఁడు.

లవ—(కుశునిఁజూచి) అన్నయ్యా! వాల్మీకిమహాముని మనకుఁ జెప్పిన రామాయణకావ్యమునందుఁ గథానాయకుఁడగు రాముఁ డితఁడేనా?

కుశ—తమ్ముఁడా! ఇప్పుడు మనకా విచారణ యేల?

లవ—హా! శూరులారా! చూచితిరా! సైన్యమెట్లున్నదో! ఎంతమంది వానరులో! ఎంతమంది దైత్యులో!

లవ—

క. వానరులైననేమి సుర • వర్గము లైననేమి? క్రూరుల
దానవులైననేమి? నగ • ధైర్యమునన్నెరిగాంచి మించు నా
మానవులైననేమి! యను • మానము కించితయుఁ బూనకుండ, యీ
నానరాక్షసుల నా • నొప్పుగఁ జూపుచుఁ ద్రుంచివైచెదన్.

కుశ—

తే. గీ. అమరనాథుఁడుగాని, పు • రారిగాని
యంతకుఁడెగాని, పరమేష్ఠి • యైనఁగాని
భయమునొక్కింత బొందక • బవరమందు
వారి విజయంబుగాంచెద • దథ్యముగను.

తమ్ముఁడా! మనమిచ్చటనుండుటఁజూచి హయము నెవ్వరైన దీసికొని పోవుదురేమో! మనము దానిసమీపమునందే యుందము రమ్ము.
(నిష్క్రమింతురు.)

శ్రీరా—(భరతునిఁజూచి) తమ్ముఁడా! చూచితివా!

ఉ. కంతుజయంతులన్ దెగడి • గ్రాలుచునుండిన వీరలీ వన
ప్రాంతమునందుఁ దాపసుల • భంగినినుండుట కేమి హేతువో,
స్వాంతమునందు సందియము • జాలఁగఁదోఁచెను; గాకయున్న దు
ర్దాంత పరాక్రమింబిటులు • తాపసులందున గల్గియుండునే:

వీరివేషములఁజూడ మునికుమారులవలె నున్నారు. ముని సుతులకీ రూపలావణ్యంబులుగాని, పరాక్రమధైర్యసాహసంబులుగాని యుండుట యెందైన గనివినియుంటిమా ?

[తెరలో]

ఓహో! వానరవీరులారా! మునికుమారుల యస్త్రజ్వాలల తాళలేక పరుగిడదరేల!

శ్రీరా—ఆహా! ఏమిది! భరతా! అటుచూడుము. మనమిక్కడ నుండగనే, యీయిరువురి మునికుమారులును మన సైన్యమును గవిసి చీకాకుపఱచుచున్నారు. వీరిధైర్యసాహసము లద్భుతము గలిగించుచున్నవే! అదిగో సుగ్రీవుఁడా కుమారుల దాకుచున్నాడు. వారియ్యెడకే యరుదెంచుచున్నారు. మనమాప్రక్క నుండి వీక్షింతము రమ్ము (ఇరువురును నిష్క్రమింతురు.)

[అంత సుగ్రీవుఁడు-కుశలవులు ప్రవేశము]

సుగ్రీ—(కుశలవులంజూచి)

ఉ. బాలకులార నేఁబలుకు • వాక్యములన్ విని యింకనైన, నీ
యాలముమాని యేగుఁడు, ద • శాననమర్దనుఁడైన రామ భూ
పాలుఁడు బంపినట్టి మఖ • వాజినిబట్టఁ ద్రినేత్రుఁడైనన్
జాలునె, సాహసంబికను • సాగదు సత్యముగా వచించితిన్

లవు—ఓయీ! నీకోతిగంతుల కిక్కడ నెవ్వరును భీతిల్లువారు లేరు.

తే. గీ. పౌరుషంబునఁబట్టితి • మఖహయంబు
ఫాలలోచనుఁ డేతెంచి • బవరమందు

నిలిచినను నిల్చుగాక వె • న్నియు మెంపుమా
వేయిమాటలికేల వే • వేగ రమ్ము.

సుగ్రీ—మీపాలిటికిఁ దగ్రీనేతుగ్రీఁడు రావలయునా? మీరుబాలకులగు
టచే నింతవఱకుఁ జెప్పితిని, లేకున్న మదీయ గదాదండముచే
మీతల లిదివఱకే పిండిజేసియుందును. (లవునిజూచి)

చ. నిలువుము ఘోరయుద్ధమున • నీబలమెట్టిదో చూచువాడ నా
దలపడ నెంచినావవు గ • దా! యిక సంశయమందనేల! నే
గెలిచెద మూడులోకములఁ • గ్రిందికిద్రొక్కుచు నాగనాథు దో
ర్బలుఁడగు భానుపుత్రుడని • భావమునందు నెఱుంగుమీ ననున్.

కుశ—సరి సరి, నీవు సుగ్రీవుడవా! అట్లయిన నీవిషయము మే మతి
తీవ్రముగ విచారింపవలయును.

సుగ్రీ—

చ. అనిమొన నన్నుదాకి, త్రిపు • రారియు గెల్వఁగజాలఁ డట్టిచో
వనములు లోపలన్ దిరుగు • బాలిశహీనపుత్రికులైన మీరలా
నను నిట గెల్చువారలు, వి • సంగడు నచ్చెరువయ్యె! గావునన్
జనుఁడిక మీగృహంబునకుఁ • జయ్యన బ్రాణములుండఁగోరినన్

కుశు—ఆత్మశ్లాఘావరాయణా!

చ. ధనువులుబూని యీకరణి • దర్పముజెర్చి రణంబులోపలన్
నినువెనదాకి గెల్చుఁగొన • నిల్చినవారము; భీతిలేదు; నీ
ఘనభుజదర్పమంతయును • గన్బడజేయుము గాక యున్న, ని
య్యని మొనవీడిపొమ్ము శరణార్థిగఁ బ్రోతుమునిన్ను వత్సృవన్

సుగ్రీ—కానిమ్ము, మీకుఁ గాలము సమీపించినది.

(యుద్ధమునకు మొనయుచున్నాఁడు.)

కుశు—ఇదిగో! ఈశరము నీప్రాణములఁ దీయును.

సుగ్రీ—(శరమును దప్పించుకొని) కాలదండసన్నిభమగు మదీయ గదాదండప్రహారము గాచుకొనుము.

కుశు—(తప్పించుకొని)

చ. ఘనమగు వారుణాస్త్ర మిది • క్రోన్నన నీకుచునుంటి నీవయి
...చర! యెందుబోయెదవు! వార్ధినిముగ్గిన, భూమిజొచ్చినన్
మునికులుడైన రామనర • నాథుని పక్షుడాగి యుండినన్
నిను వెనువెంటనే తగిలి • నీయసువుల్ హరియించు మర్కటా!

(అస్త్రమును విడుచును)

సుగ్రీ—హా! (నేలబడును)

లవు—అన్నయ్యా! రక్షోవానర సైన్యంబులయందు మేటివీరులమని పేర్జీగుచు మనలను దాకినవారిదర్ప మడగినది.

కుశు—(ఎదుటఁజూచి) తమ్ముడా! అవచ్చునది యింతకుమున్ను మన కు గాలవుడు చెప్పిన రామునితమ్మునివలె నున్నాడు.

లవు—అవును.

[భరతుడు—ప్రవేశము]

భర—(తనలో) సుందరరూపులగు నీకుమారద్వయంబును జూచిన నాకద్ది యొకవిధమగు ననుమానము వొడముచున్నది. వీరు వనవాసులగు మునికుమారు లేలయగుదురు? లోకోపవాదభీతిల్లి పరమపావనచరిత్రయగు సీతామహాదేవి నిందుమూలాలని తలంపక రామచంద్రుడు వనంబులయందు విడిచెనుగదా ఆసాధ్వీరత్నమున కీసుతులుద యించిరని నేభావించెద. ముఖలక్షణములన్నియు రామచంద్రుని బోలియున్నవి. కాకున్న మునిబాలురేమైనచో లక్ష్మణ శత్రుఘ్నులు వీరిచే రణంబున స్మృతిదప్పి బడియుందురా? సుగ్రీవాది వానర వీరు లోడుదురా? ఆదిశక్తియు పరంజ్యోతియు నైన సీతామహాదేవి

జనించినవారగుట నిక్కంబు. కాని నేనిప్పుడీసంగతి రాము
నితోఁజెప్పి వీరిని ననుగ్రహింపుమని నడుగవరాదు. అమ్మహా
త్ముని యాజ్ఞను నేను బాలింపవలయును. నేను వీరిని సమీ
పించి శాంతవచనములతో క్రతుతురంగంబును విడువుడని
చెప్పెదను. (కుశలవులనుసమీపించి)

తే. గీ. రాముబంపున వచ్చిన • క్రతుహయంబు
బట్టి బంధింపనేటికి • బాలులార
ప్రీతిరికాక నేలల • గొట్టనేల
తగునె సాహసంబిదేల • తాపసులకు.

ఉ. ఘనతరుడ నేను రామునకు • వాలుని తమ్ముడ మిమ్ముఁ జూచినన్
గపుణ జనించె నామదిని • గావున యుద్ధము సేయవొల్లని
ప్రకటించి కోర్కెలను • దాకి యుద్ధమునన్ నృపాలకుల్
బొగడిన హాయము • పార్థివ ప్రశాంతయు సంతసించెదన్.

శ్రీరాముఁడాశ్రితరక్షాపరాయణుఁడు. జగత్కర్త, అవతారపురుషుడు

ఉ. సుగుణాభిరామ విరామముల • మానవనాథుని వేమడయ్య, ము
నిగముల వేల్పుతండగుట • సత్యము, దీనశరణ్యమూర్తి, మా
పాలిక సాగిరాష్ట్ర క్రితు • వాని పిడుగు కోర్కెతీరెగా
నగిన హాయముబులు మాములు సంశయంబును మీకునిచ్చెదన్

శ్రీరాముఁడనినఁ సామాన్యమానవుఁడుగాఁడు. దైత్యకులసంహారము
గావించి భూభారంబువాపుట కవతారమందిన విష్ణుమూర్తి.

మ. దశదిగ్భాగములన్ బ్రతాపమహిమల్ • దట్టంబుగానిండ, న
స్తశకంఠన్ముఖకంఠ పంక్తులను వై • త్యశ్రేణి ఖిత్తిల్ల, ను
ద్రిశాలిన్ రణమందుమన్ని సుమన • స్త్రీశ్రేణిమెచ్చన్ మహా
యశమున్ గాంచెను, నట్టి రాఘవుఁడిను • గాఁజిన్ వెనంగెల్తురే

లవు—రాజేంద్రా! నీవు చెప్పవలసిన మాటలన్నియుఁ జెప్పితివి. ఇఁక మావాక్యముల వినుము.

ఉ. ధారుణి వ్రయ్యలైన హిమ • ధాముడు సూర్యుడు ద్రోవఁదప్పినన్
వారిధులెల్ల నింకినను • బర్వతముల్ చలనంబునందినన్
వీరులమంచు బేర్వడగ • వేడ్కను బట్టిన యశ్వరాజమున్
ధారుణియందు వీడ మిఁక • తథ్యముగా వచియింతుమో నృపా!

కుశు—తే. గీ. బ్రతుకులా! యస్థిరములు సం • పదలు చంచ
లంబు గావున నీనిభా • వంబు గాని
యశముచే గోరి నిరతంబు • గనునవాఁడు
పుణ్యలోకంబు బొందును • బుడమిపాల!

మేము కీర్తికొఱకే యీయశ్వరాజమును బట్టి యింతసమరం బొన రించితిమి. అట్టిచో మీకు మణిమయభూషణంబులును, కరులును, హయములును మందిరంబులును నొసంగెద, నశ్వమును విడువుమని యేల పలికెదవు? ఇవి యన్నియు మాకేల?

సీ. హీరరత్నయుతమైన • హారావళులు మీకు,
బరమిచ్చు రుద్రాక్ష • సరులుమాకు
హాటకస్థగిత ది • వ్యాంబరంబులు మీకు
నజినమా నారచే • లములు మాకు
వైభవాస్పదమైన • వరసౌధతతి మీకు
సౌఖ్యమిచ్చెడి పర్ణ • శాల మాకు
బహువిధభోజన • భాగ్యగరిమ మీకు,
బహువిధ ఫలహార • వసతిమాకు

తే. గీ. బహుళ గజరథ జవనాశ్వ • బలము మీకు
బహుభయంకర వనమృగ • బలము మాకు

సతత ఘనరాష్ట్రపాలనా సక్తియాకు
సతత పరమేశ చింతనా సక్తియాకు

లవు—రాజేంద్రా! నీవు శ్రీరాముడు సాక్షాద్విష్ణుస్వరూపుడని చెప్పుటచేత మాకు సమరోత్సాహము మఱింత యధికమగుచున్నది. నా కడసారి వాక్యము వినుము.

మ. వర రాజావనిపాలచంద్రుఁడు పర • బ్రహ్మంబుగాఁ జక్క మహో
ద్ధురసంగ్రామతలంబునందు వినుమా • దోశ్శక్తి మైగెల్చినన్
స్థిరమౌ కీర్తి లభించు; గాక యతఁడే • చెండాడినన్ మమ్ము మో
క్షరమంబొంది సుఖింపఁగల్గుదుము దే • వౌఘంబు శ్లాఘింపఁగన్.

కుశు—నిశ్చయము. నిశ్చయము.

భర—(తనలో) అహా! ఏమి! ఈ బాలురయొక్క ధైర్యసాహసములు. ఇప్పుడు నేనేమి చేయుదును? (ఆలోచించి) చేయుటకేమున్నది? సమరమే కర్తవ్యము. (కోపముతో)

ఉ. ధారుణిలోన మీరు ఘన • తాపసవృత్తిఁ గలాట మిమ్ములన్
ఘోరరణంబునం దివుడు • కూల్పఁగఁ జేతులు రాక యిట్టులిం
పారఁగఁ జెప్పినాఁడ నిఁక • సాహసమే యొనరింపఁ గోరినన్
ధీరమనస్కులై నిలుఁడు • దేవత లచ్చెరువంది మెచ్చఁగన్.

కుశు—మే మింతకు మున్నే సంసిద్ధులమైయుంటిమి. నీవేమైన నెవరి తోనైనఁ జెప్పిరావలసినచో జెప్పిరమ్ము.

భర—ఆ! ఏమంటివి. ఇదిగో శరము! (ప్రయోగించును.)

కుశు—(శరమును దప్పించుకొని)

తే. గీ. గురుని సత్కృప నాపైనఁ • బరగెనేని
గురుని నిరతంబు నాత్మలోఁ • గొలుతునేని
జనని మునిజనామరనుత • సాధ్వియేని
యస్త్రమా! వేగఁ గూల్చుమీ • యవనిపాలు.

(శరమును విడుచును.)

భర — హా! (నేలఁబడును.)

(తెర లో)

శా. ఓహోహో యిది యెంతయెంత ఘనత • న్యత్యోగిలోఁ దమ్ములన్
ధీరోదారుల శౌర్యమూర్తులను న • ద్ధిం గూల్పఁగా జాలినా
రా! రాదండికి నెందులో యెవరు శ్రీ • రామాంధవన్ జూడుఁడీ
ఘోరాస్త్రంబులఁబుచ్చి మిమ్ము నిపుడే • గూల్పన్ దలంపూనితిన్

కుశ — లవునిఁజూచి)

వ. తమ్ముని బాటుఁజూచి, కనుఁ • దమ్ముల కెంపులు రాల కోపశో
ణమ్ములకూని యీ త్రిపుర • భంజనుఁడై యుల గాడుపుదు ప్రచం
డమ్మున వచ్చుచున్నవిటు • ధాత్రీవిభుండగు రామమూర్తి; యు
ద్ధమ్మున దాకఁగా మనల • ధైర్యము పీడకయుండు తమ్ముడా.

లవు —

మ. ఎవఁడైనన్ మనకేమి సంగరములో • నింద్రాదిముఖ్యశ్రేణితో
భవుఁడే తెంచియు నిల్వఁగాఁ డిను భయం • బావంతయున్ బొందనా
జవసత్వంబులు నీకునుం దెలియవా • శౌర్యంబు చూపింప, భూ
ధవుఁడన్ రాముని దాకెదన్. భరతుని • ద్యత్కీర్తి నార్జించెదన్

కుశ — తమ్ముడా! ఎవఁడో వానరుఁడిట్లు వచ్చుచున్నాఁడు.

[హనుమంతుఁడు — ప్రవేశము.]

హను — ఆహా! ఏమిది! బాలురెంతటి పరాక్రమవంతులైనారు! మహా
శౌర్యధురంధరులైన భరత లక్ష్మణశత్రుఘ్నులఁ దురగంబున నొక
కొలఁకు దెచ్చిరే! వీరలకు సుగ్రీవాదులోడిపోయిరి. (ఎదుటఁజూచి)
అదుగో! భరతుపాటుఁజూచి శ్రీరాముఁడు ప్రళయరుద్రుని
చందంబున వెలుఁగుచు నీ శాసకుమారులను దాకుటకుఁ
గాఁబోలు నిట్లు వచ్చుచున్నాఁడు. అతనిరూపము మిగుల
భయము గలుగఁ జేయుచున్నది.

సీ. భానుపుత్రుని బ్రోవ • వాలిని దునుమాడు
సమయమందైన నీ • శక్తి లేదు
వారాశి బంధింప • వడి చాపమెత్తిన
సమయమందైన నీ • క్రమము లేదు
గంభీరుడైన యా • కుంభకర్ణుని గూల్చు
నప్పుడైన నింత • ధైర్యంబు లేదు
భువనకంటకుడైన • పౌలసుదింపులకేని
పగ వ్రేయునప్పు డింత • తెగువ లేదు

తే. గీ. నేటిశౌర్యంబు, చాపంబు • నిరుపమాన
సాహసంబును వీక్షింప • జగములెల్ల
భస్మముగ జేయునో యను • భయము తోచె
వీరరాఘవమూర్తంబు • వెలయు కతన.

నేనిప్పు డీమహాత్ముని సన్నిధికరిగి యీరాత్రి నివారించి, నేనీముని కుమారులతోఁ బోరాటంబునకుఁ గడంగెదఁగాక! (విశ్రమించుచును)

హను—ఏతమ్ముడా! ఈవానరుఁ డిట్లువచ్చి మరల రామునికడ కరిగి యేమియో చెప్పుచున్నాడు కానిమ్ము. ఒకనినిమిత్తమై మనము వేచియుండనేల? మనమే శ్రీరాముని దగ్గరకు బోవుదము. రమ్ము. (ఇంచుక నడచును)

(తెరలో)

ఉ. నిలుఁడు నిలుండు బాలకులు! • నేనిదె వచ్చుచునుంటిఁ బోవగా
వలె దనురాంతకుండనయి • వన్నెకు నెక్కిన వాయుచుండు, దో
ర్బల ఘనవిక్రమాఢ్యుఁడగు • భానుకుమారుసమాత్యుఁడన్ మహో
జ్జ్వల చరితుండు రామనర • పాలుని దాసుఁడ వచ్చె నిల్వుఁడీ.
(అను పద్యమును జదువుచు హనుమంతుఁడు ప్రవేశించును.)

లవు—(హనుమంతుని జూచి) ఓహో! నీవు రాలేదనియే, మేము.

చూచుచుంటిమి. నీవు సుగ్రీవుని మంత్రివా ? ఓరీ! మమ్మెది
రించి సుగ్రీవుఁడేమయ్యెనో చూచితివా ? నీవును నట్లే యగు
దువు సుమ్ము.

హను—(తనలో) ఆహా! వీరి మాటకారితనములు నాకెంతయు సమ్మోదము
గొలుపుచున్నవి. ఈ యువకుల, శ్రీరామచంద్రుని ముఖలక్ష
ణములన్నియు గలిగియుండి తల పారుచున్నవి. లోకాపవాదభ
యమునఁ రామునిచే నంపఁబడిన సీతామహాదేవి గర్భమున
నీకుమారు లుదయించిరని తలంచుచున్నాఁడను. సందియము
లేదు. కానిచో, నిట్టి బలవిక్రమశౌర్యము లెట్లువచ్చును!
నిశ్చయముగా వీరిం గెల్చుట కాపురుషునకైనను శక్యము
కాదు.

ఉ. బాలుర కిట్టి సాహసము • వచ్చుట వింతగదోచె నిఁకితో
నాలము సేయఁగా నరరె • యస్త్రభవాదులకైనఁగాని; యా
భీలత మున్ను దానవుల • నీచ మడంచిన యట్లుగాదు; నీ
తాలలనాటు మునోహకు • తప్పక దీనినిఁ దీర్పఁగావలెన్.

అయినను వీరిని నామవాక్యములచే భయపఱచి చూచెదఁగాక ! (ప్ర
కాశముగా) బాలురారా!

సీ. గతమోజనంబైన • జలరాశి నొకగొప్ప
కుంటగా భావించి • దాటినాఁడ
లంకాపురముగాయు • లంకిణీ యను నిశా
చరి గర్వమును నార్చి • వఱలినాఁడ
అక్షీణబలుఁడైన • రాకును సతయు,
గుణశౌర్యమున నాజిఁ • గూల్చినాఁడ
శంకయించుకయులేక • లంకాపురంబెల్ల
నగ్నిలోపలఁ బెట్టి • యలరినాఁడ

పంచమాంకము.

తే. గీ. ధీరబాహుబల రాక్షస • విభునితోడ
జేరి రామునిఁ గూర్చి భా • షించినాఁడ
నట్టి వానిని డీకొని • యాఁగనేడ
బాలకులు మరలఁగఁ జాల • బాలులార!

కుశు—అందఱు నిస్త్రాణులై మూర్ఛితులైనారు.

లవు—మర్కటా! నీపరిగల్భవాక్యములఁ జాలించి శక్తియున్న నో గడనమునకు రమ్ము.

హను—ఏమీ! ఇదిగో! నాప్రతాపముఁ జూపెదను. నావాలంబునకు మిమ్ము గట్టి శ్రీరాముని చరణసన్నిధియందు బెట్టెదఁగాక!
(వాలమును త్రిప్పుచు సమీపించును.)

కుశు—(లవునితో) తమ్ముఁడా! ఈమర్కటుఁడు విశేషమహిమగలవాఁడని, ధైర్యము గలవాఁడునై యున్నాఁడు. వీనితో [illegible] సంహారణము సేయుటకు నామనంబు సమ్మతింపక యున్నది. కావున, గురువరుఁ డొసంగిన సమ్మోహనాస్త్రమాత్రముచే వీని బంధించెదఁగాక.

(సమ్మోహనాస్త్రము ప్రయోగించును.)

హను—(తనలో) ఆహా! ఏమి యీబాలకుల ప్రభావము! అస్త్రప్రయోగమున నన్ను నిర్వీర్యహీనునిఁగఁ జేసినారే!

లవు—హనుమంతా! మేమెక్కడికిఁ బోయిన నక్కడకుఁ బెంపుడు కోఁతివలె వచ్చుచుండుము. (హనుమంతుని తనప్రక్కకు తీసికొనివచ్చి నిలఁబెట్టును.)

కుశు—(ఎదురుజూచి) తమ్ముఁడా! అదుగో! శ్రీరాముఁడు స్వయముగ మనతోఁ గూడఁ బోరు సల్పుటకుఁ గాఁబోలు వచ్చుచున్నాఁడు.

లవు—రానిమ్ము.

[శ్రీరాముడు—ప్రవేశము]

శ్రీరా—(తనలో)

చ. పడిరి ధరాధినాయకులు • పారిరి మునాసిరి నాన [illegible]
పడిపడియుయ్యె మేకపథములుఁ జవనాశ్వములుఁ గ[illegible]
బడియె నిదేమివింత మురి • నాధకుమారుల [illegible] సాహసం
బలవదు లెంచు నేను గ[illegible] • [illegible]

(ఎదుటజూచి) అహహో! హాహా మంత్రముని [illegible] మోహనాస్త్రముచే [illegible] చివైచి వారిచ్చటనేయున్నారు. అహా! [illegible] వీరి[illegible] నా[illegible] శ్రమ నాకగ్లించివేయుచున్నది. [illegible]

తే. గీ. మారునకు వంకదిద్దు [illegible]
గాంచి[illegible]తెని నా[illegible] • [illegible]
తలంపునకు వచ్చుచుండె [illegible] మ
గారణంబది యేమి[illegible] • [illegible]

(పరికించి) సందియము లేదు. [illegible] సిద్ధియముగా సీతకు జనించిన[illegible]

చ. అవనిజనావిధంబున వ • నా[illegible]ంపగ నామె యంతేకాయు
చు వనముల్ జరించి, ముని • పుంగవు [illegible] రామాధిపా[illegible]
కవలనిగాంచియుండు (సీమ [illegible] కలంచుకొని)
జన • కక్షితినాథతనూజ! ని[illegible]
భువి నపవాదకుఁ భయము • బొందిపనాలికి బంపితి గదా.

(ఇంచుక యూరకుండి) వీరు సీతాపుత్రకులు గానిచో నిట్టి పరాక్రమ మెట్లుగలుగును! సీత మోమునన్న లక్షణములన్నియు వీరిమోము నందు[illegible]గా నవచ్చుచున్నవి. (ఆలోచించి) ఇప్పుడు నేనీసమరరంగంబున విచారించుచు నుంటినేని వారందరును నవ్వుదురు. కావున వ్యాదయము వనుండి పొంగిపొరలివచ్చుచున్న చింత నాపుకొని, యీకుమారులకు

సామవాక్యములఁ జెప్పి హయమును గొనిపోవఁ జూచెదను గాక! (కుశలవులకు సమీపించి, ప్రకాశముగా) బాలకులారా!

ఉ. కానలలోపలన్ గనఁగ • గాయల మెక్కుచునుండు మీకు తే
మానవిక్రమసారసంబున స • మగ్రతరంబుగ శస్త్రవిద్యలన్
గానఁగఁజాలినారు, కను • గా మది [illegible] నెంతయున్
మానితసౌకుమార్యములు • మమ్ముల [illegible] మీకు ధర్మమే!

మీరలు వీరులైన నగుదురుగాక! రాజులమగు మాతో విరోధమేల! మీ తపంబున కిట్లు భంగముకాదా?

చ. సమరపరాక్రమక్రమము • సాహసశౌర్యము మీకు నేల! భూ
రమణుల సొమ్ము లయ్యవి; వి • రాగత శాస్త్రము లభ్యసించు నే
మములఁ దపోనిధానులకు • తాపసమాత్రులైన మీకు; భూ
రమణుఁడు జెప్పరాదె [illegible] • రాము [illegible] గాఁడనన్.

కుశు—([illegible])

మ. జనపాలోత్తమ! [illegible] నిజము ని • [illegible]
ఘనశౌర్యంబు [illegible] మ • [illegible]
గనలేదే జమదగ్ని నందనుని లో • కస్తుత్య శౌర్యంబుతో
మనుజాధీశుల [illegible] • మాయింపఁడే భూమి[illegible]

శ్రీరా—ము కుమారులారా! ప్రశ్నింప వచ్చినది కావున నిప్పక తప్పదయ్యెను. దీనివలన నాత్మస్తుతిఁ జేసికొంటినని తలంపవలదు. మీ రిప్పుడు నుడివిన పరశురాముఁడే నాచే నాయందు భంగపడినాఁడు.

చ. సమరమునందు నాయెదుట • సాగునె మీబలవిక్రమంబు, లా
యమరులతోడఁ గూడి త్రిపు • రారియు వచ్చిన గెల్వలేఁడు న[illegible]
గమలదళాక్షులార మిముఁ • గాంచిన నెంతయుఁ బ్రీతియయ్యెఁ బ
స్తమున శరంబు నేఁగెలిని • దాల్తును మిమ్ములఁ గూల్ప నిత్తఱిన్

వత్సలారా! మీతోఁ గయ్యమొనర్చుటకు నాచిత్తము సమ్మతింపక
యున్నది. పవనహయముతో మీ కేమియు బనిలేదు. తాపసులగు
మీపై మాహృదయమునఁ గోపాగ్ని జనింపఁజేయకుఁడు. మీమేలును
గోరి పలికెడు నాపలుకులు విని పవనాశ్వమును విడిచి, నావెంట సా
కేతమునకు రండు. అచ్చట యాగంబును జూడవచ్చును. మీకు వల
సిన మణిమయభూషణ కనకాంబరాదుల నొసంగెద.

లవు—రామా! రవికులజలనిధి సోమా!

మ. తగ సీతాసతి సేయుకన్న నిఁకఁ బ్రీ • త్యర్థమైన సత్కార్యమీ
జగతిన్ లేదు మఱొండు, కాని విలస • చ్ఛౌర్యంబుచేఁ గీర్తి గాం
చఁగ బంధించిన యశ్వరాజ మిక నే • దానంబునన్ వీడఁగా
దు; సందేహము లేమి లేదు • మా నాకున్ మముం గెల్వుమా

కుశు—

ఉ. పోరును గోరియే తుదకు • మున్ వదలి బ్రాతిమిత్రులల, నిక్
ఘోరరణంబునందున సం • కటరాశి కొలియు తోడదాఁకి, వి
స్తారయశంబుగాంచెదము; • ధారుణి బాలురమేము మాతల
స్స్మరమతిఁ బరించెదము • చిత్తమునందున శంక యేటికిన్

రఘునందనా! నీవు సంశయింపఁ బనిలేదు.

తే. గీ. మణిమయంబైన భూషణాం • బరము లిడెద
నంచుఁ బలుకనేల, కరుణవా • యందుఁబూని
వేడెద మొసంగుమీ రణ • భిక్ష మాకు
రమ్యగుణసాంద్ర శ్రీరఘు • రామచంద్ర.

శ్రీరా—(తనలో) ఆహా! అమృత మొలుకు వీరిమాటలు నాకు
మఱింత యనురాగ మొదవజేయుచు సంగరముఖమునుండి
తప్పించుచున్నవి. (ప్రకాశముగా) బాలకులారా! ఇంత తే

బాల్యమునందే యిట్టి శౌర్యసాహసము లెట్లలవడినవి? మీ తల్లి దండ్రులెవరు? మీ రేగురునియొద్ద నభ్యసించితిరి?

లవు—మహారాజా! మాతోడ నీ వేమైన సంబంధము జేయుదువా! మే మెక్కడ విద్యల నభ్యసించిన నేమి? మాతల్లిదండ్రు లెవ రైన నేమి? మా శౌర్య పరాక్రమములు సంగ్రామరంగంబున జూచెదవుగాక!

శ్రీరా— మీరు సంగ్రామ మనుమాటనువదలకయున్నారు. పోనిండు నామాటలవినుడు. మీరిప్పుడు మీతల్లికడకరిగి,

మ. జననీ! రామనృపాల శేఖరుని యం॰ జ్ఞాశ్వంబు బంధించి, యాతని సైన్యంబు సమస్తమున్ మనుమఁగా • ధాత్రీశుఁడేవచ్చె; మే మని లో నాతని జూచి నమ్మెనె నము • న్నాచెప్పుమా మేపారఁగా నని ప్రశ్నించి నమస్త్రంబు గొన • యాసైన వీక్షించెదన్.

లవు—రామచంద్రా! రణరంగంబున విజయలక్ష్మి లాలితులము గాకుండ మాతల్లికడ కరిగినచో నామె మాముఖంబుల దిలకించునా! (ఎంచుక యూరకుండి) రామచంద్రా! ఈ యనవసరమైన సంభాషణములతో నేల కాలయాపనము జేసెదవు? నీవెంత చెప్పినను మేము రణరంగమునుండి మరలిపోము

శ్రీరా—(తనలో)ఇంక వీరికి భయముగొల్పి చూపవలయును.(ప్రకాశముగా) బాలులారా!

ను. అరయన్ బాలకయున్నవారు గద; బా • హా శౌర్యమేపార, సం గరరంగంబున నున్న నన్ను జెనకం • గా బాలు రెవ్వారు? భీ కరులై లోకము లేమ పాతకుల ర • క్షశ్శ్రేణి దున్మాడి, యి ద్ధరణీభారము బాపినాడ నని చి • త్తంబందు మీరెంచుడీ.

అనేక నక్తంచరుల వధించి మించిన నాకు మీరెంతవారు? బాలకులగుటచే నింతవఱకుఁ జెప్పితిని.

కుశు— నీవు దైత్యాంతకుడవనియు భగవత్స్వరూపుండవనియు మే మెఱుంగుదుము.

ఉ. నీదగు సత్కథాతతియు • నీమహిమాతిశయంబు లన్నెల్ల, న
త్యాదరలీలఁ గావ్యముగ • ధారుణియందు రచించి మాకు వ
మ్మోదముతోఁ బఠింప మునిపుంగవుఁ డిచ్చెను మాగురుండు; నిశ్
శ్రీదయితుండవే యనుచుఁ • బ్రస్తుతులందిన కంతుమోహనాకారా.

లవు— (శ్రీరామునిఁ జూచి)

సీ. పతిశాపవశమునఁ • బాషాణమైయున్న,
పడఁతి శాపంబును • బాపినావు
అతిలోకకృపబూని • పక్షినాథుఁ గాంచి
దివ్యలోకంబు నం • దించినావు
శబరి యిచ్చిన పండ్లు • చవిఁజూచి, తృప్తిఁ బ్ర
హించి సత్కృపను భా • వించినావు
వారిధిబంధనవేళ • లలితకారుణ్యంబు
నించి యుడుతను లా • లించినావు

తే. గీ. దైత్యవిభునమ్ముకొనియైనఁ • దలఁపకుండ
నిందుకృప విభీషణుని ర • క్షించినావు
రాజమాత్రుండవే నీవు • రామచంద్ర
హరి వటంచును నిన్ను మే • మరయవలదె.

యుద్ధముఁ జేసిన నీతోడనే చేయవలయు.

శ్రీరా— (తనలో) నాచరిత్రము నొక మునీంద్రుఁడు కావ్యముగఁ గూడ వ్రాసినాడట. (ప్రకాశముగా) బాలులారా! ఇంక మీరు నామాట వినరు. కానిండు. (శరమును చేఁబూని) బాలకా!

మ. ఖరునిం ఘోరరణంబులో హతునిఁగా • గావించి మించెన్ మహో
ద్ధుర బాహాబలశాలి వాలిని త్రుటిన్ • దున్మాడె; లంకాపురీ
శ్వరుఁ డైనట్టి దశాననున్ దునిమె దే • వశ్రేణి రక్షించె; నే
వరచాపంబు యదేసుమీ యిదియు, మీపై నేఁబ్రయోగించెదన్

[శరముచేఁబూని]

బాలకులారా! ఇప్పటికైనను మీరుబాగుగ యోచించుకొనుఁడు. నా శరము కరమునుండి వెడలెనేని మీప్రాణములు దక్కవు.

కుశు—రామా! మమ్ము భయపెట్టవలదు.

మ. ధరణీభారనివారణంబునకు నై • దైత్యశ్రేణిఁ గూల్పంగ, భూ
సురవంశంబున జన్మమందిన రమా • కాంతుండవౌ నిన్ను నం
గరమందున్ గెలువంగఁగల్గినఁ ద్రిలో • కఖ్యాతి చేకూరు; నీ
శరమందున్ బడినన్ లభించుఁగద • మోక్షశ్రీసమాశ్లేష, మో
వరలక్ష్మీధర సంశయింప కిఁక నీ • బాణంబు సంధింపవే!

లవు—

చ. జగములకెల్ల దండ్రివట • సత్యము మాకును దండ్రివౌదువో
నిగమ విహార! నీలగళ • నీరజసంభవ సన్నుతా! నినున్
నగ రణమందు దాకి సము • దగ్రబలంబున గెల్వఁగొన్నచో
జగమునఁ గీర్తి గాంతు, మది • సాగక నీదు శరాళిచేతనే
తెగిపడినన్ సుఖించెదము • దివ్యపదంబును జేరి రాఘవా!

అంతియేగాని మేము సమరపరాఙ్ముఖులము గాము. అట్లొనర్చినచో వాల్మీకిశిష్యులనియు, సీతాసుతులనియు చెప్పుకొందురా!


శ్రీరా—(ఆశ్చర్యముతో) హా! సీతాపుత్రులా! హా సీతా! సీతా!
(మూర్ఛిల్లును)

లవు—అన్నయ్యా! ఈనృపాలుడు మనము యుద్ధము సేయకుండనే మూర్ఛఁబొందినాఁడేమి?

కుశు—నాకును వింతగనేయున్నది. కానిమ్ము ఇదియు మంచిదే. మనచే బంధింపఁబడిన యీవానరుని దోడ్కొని యాశ్రమము నకుఁబోవుదము. అమ్మ మనకై విచారించుచుండును. రమ్ము.

ఇది పంచమాంకము.





—:o:—

షష్ఠాంకము.



రంగము:—వాల్మీకాశ్రమము.

[ప్రవేశము:—పరిచారముతో సీత (మూర్ఛలోనుండును)- కుశలవులు]

లవు—అగ్రజా! మన మా సమరవిధంబంతయుఁ జెప్పినయంతనే యమ్మ యీవిధంబున మూర్ఛనందిన దేమికారణమో కదా

కుశు:—నాకును నేమియు దోచకున్నది.

[అనుబంధము 21]

సీత—(మూర్ఛనుండి లేచి) హా! ప్రాణేశ్వరా! నీ కెట్టిపాటు సంభవించినది! లోకాపవాదకు భయంబంది నీవు నన్నుఁ బరిత్యజించినను నిరంతరమును నాహృదయపీఠమున నీమూర్తినే బాదుకొలిపి నీసౌఖ్యమే గోరుచు నీయరణ్యంబున దినములఁ బుచ్చుచుంటిని.

ఉ. హా! రఘువంశదీప! విబు • ధావన! హా చిరపుణ్యశీల! యా
హా! రమణీయగాత్ర! సక • లామరసన్నుతపాదపద్మ! వి
స్తారయశఃప్రకాశ! సము • దారగుణాకర! రామచంద్ర! నీ
వా రణమందు నాకరణి • నైతివె పుత్రులచే, మనోహరా!

ఇంక నా కీ జన్మమేల!

సీ. రాష్ట్రపరాధు వి • రాధుని నానాఁడు
నాకునై గాదె దు • న్మాడినావు
భానుజుఁ జేపట్టి • నానిమిత్తము గాదె
వాలిదర్పము భంగ • పఱచినావు
మఱినుంతుఁ బ్రా హను • మంతు నాకై కాదె
మించి లంకకును బం • పించినావు
శంకయింతయు లేక • జలరాశిపైన నా
కై కాదె సేతువు • గట్టినావు
తే. గీ. నాకొఱకుఁ గాదె వీరవా • నరులఁ గూడి
లంక కరుదెంచి దైత్యుల • బింకమార్చి
దశశిరస్కుని దున్మాడి • తనరినావు
రఘుకులాంభోధిచంద్ర శ్రీ • రామచంద్ర!

అట్టి నీవు నేడిట్లయితివా! హా! నాథా! నీదివ్యమంగళ విగ్రహసందర్శనమునకును, నీపాదసేవకును నేను దూరంబయినను నిరంతరమును నీనామస్మరణమే సేయుచుఁ గాలము గడుపుచుండ నీవిట్లయితివా! అయ్యో! ప్రాణేశ్వరా! ఇంక నాకేమిగతి?

కుశ—(సీతఁ జూచి) తల్లీ! నీవేరీతి శోకించెదవేల! మాకేమియు తోఁచకున్నది!

సీత—కుమారులారా! ఏమిచెప్పుదును? మీరెంత సాహసకార్యమును జేసినారు!

చ. జనకుఁడు మీకు భానుకుల • సాగరచంద్రుఁడు రామచంద్రుఁడౌ
తని నిటుఁ జేసినారుకద • ధర్మము దప్పి; కుమారులెందునన్
జనకుల కగ్గుసేయుదురె • సాహసమొప్పను మీకు గాన; నా
తను వెటు నిల్చు నింక గుణ • ధాముని రాముని జూడకుండినన్

కుశు—ఏమి! శ్రీరామచంద్రుఁడు మాజనకుడా! ఈసంగతి మాకెన్నఁడును దెలుపవైతివే!

లవు—అమ్మా! నిన్నున్నినాఁడు మేము మాతండ్రి యెవ్వఁడు? కుండెడు అతని పేరేమి? యని యడుగ, నెన్నఁడును జెప్పవైతివే!

సీత—నాభాగ్యవంతుఁడగు నాశ్రీరాముఁడే మీతండ్రి. మీచే గూలిన భరత లక్ష్మణ శత్రుఘ్నులు మీపినతండ్రులు.

లవు—(విచారముతో) హా! మేమెంత సాహసకార్యమాచరించితిమి!

ఉ. జనకుఁడు సేయు యజ్ఞమున • న్యాయపథమున మాపవోయకుండ, నా
తనిమఖవాజిఁ బట్టి, పిన • తండ్రుల మువ్వురఁ బుణ్యమూర్తులన్
ఘనరణమందు గెల్చి త్రి • గంబులలోఁ బితృహంతలంచు మ
మ్మనుకొనఁగా నొనర్చితిమి • హా! యిక నేక్రియ నుందుమమ్మరో!

కుశు—అమ్మా! శ్రీరాముఁడు మాతండ్రి యని యెన్నఁడును జెప్పియుండవైతివి కదా! మాకీసంగతి దెలిసియున్నచో నింత సాహస కార్యమాచరించి, పాపముగట్టుకొందుమా? ఇట్టి పాపకార్యం బాచరించి మేమిఁక ప్రాణములఁ బట్టుకొనఁజాలము. రణరంగంబున మూర్ఛనొందియున్న మాతండ్రి చరణసన్నిధికరిగి, యచ్చటనే ప్రాణములఁ బాసెదము.

సీత—ఎంతకష్టమెంతకష్టము! పుత్రులారా! మీజనకుని దివ్యమంగళ విగ్రహముఁ జూచినప్పుడైన మీకు రణోత్సాహము తగ్గలేదా? అమ్మహాత్మునిపై మీరేల శరంబుల బఱపితిరి?

లవు—అమ్మా! మేమాతనితో యుద్ధమే సేయలేదు. రణముఖమున మేమతి భక్తివినయములతో సంభాషించినాము. మాటలాడుచునే యాతఁడు మూర్ఛనందినాఁడు. నీవు మామాటనమ్మవేని మేము తోడ్కొనివచ్చిన హనుమంతుఁడను వానరుని నడిగి తెలిసికొనుము.

సీత—హనుమంతుడా ? ఎచటనున్నాడు?

కుశు—రణమున మేమాతనిని సమ్మోహనాస్త్రంబున బంధించి, తీసి కొనివచ్చి యాశ్రమముందు కట్టివైచినాము.

సీత—హనుమంతుడే మీచేత బంధింపబడినాడా ! (తనలో) వీరి చర్యలన్నియు మిగుల నద్భుతంబును గలుగఁజేయుచున్నవి. (ప్రకాశముగా) కుమారులారా! ఎంతపనిజేసితిరి ? హనుమంతుని బంధించితిరా? చాలుచాలు. శీఘ్రముగా నాతనిని బంధవిముక్తుఁజేసి, తోడ్కొనిరండు.

లవు—(నిష్క్రమించి వెంటనే హనుమంతునితోఁ బ్రవేశించును.)

హనుమంతుడు—(ప్రవేశించి) [అనుబంధము 22] తల్లీ! వందనములు

సీత—హనుమంతా! సమస్తకార్య నిర్వాహకుఁడవగు నీవుండియుఁ గూడ నింతకార్యముఁ జేయించితివా?

సీ. పరమహర్షముతోడ • భానుజు విభునకు
హితునిగాఁ గావించి • రయుపగినావు
వారాశిఁ దరియించి • వార్తాసు క్షేమంబు
జెప్పి నాప్రాణముల్ • నిల్పినావు
రణరంగమందు మూ • ర్ఛమునింగిన సుమిత్రి
పట్టివి రక్షించి • బరగినావు
రాముపై నొక్కొక • రంబైనఁ బడకుండ,
నాజిలో పతనిముం • దలరినావు

తే. గీ. మించుభక్తిని రాముచా • ప్పించి యతని
భూరికృపకు పాత్రుండవై • బాలిచినావు
నీవ్రభావంబునెన్నంగ • నేరితరము!
శౌర్యగుణసాంద్ర! హనుమంత • సచ్చరిత్ర!

వాయునందనా! నీవుండియుఁ గుమారుల బాల్యచాపల్యము నుమపలేక

పోయితివా! రణరంగంబున నట్లు పార్శ్వేశ్వరుఁడు పడియుండెనని విని యింక నేనెట్లు బ్రతుకుదును?

హను—తల్లీ! శ్రీరామచంద్రునకుఁ దెలియని విషయ మొక్కటియు లేదు. అతఁడు సమస్తమును గ్రహించియే బాలకులతో బోరాడకుండ యోగనిద్రను బొందినాడని తలంచెదను. అతఁడు త్వరలోనే లేచి మనకానందము గలుగఁజేయును.

తే. గీ. ఆదిశక్తివి నీవు మా • యమ్మ; నీకు
జననమందిన సుతు లతి • శౌర్యధనులు
సమరమున వీరి గెల్వంగఁ • జాలడమ్మ
మూఁడు కన్నుల వేల్పైన • భూమిజాత

లవు—అమ్మా! తాత వచ్చుచున్నాఁడు.

వాల్మీ—(ప్రవేశించి) అవురా! ఎంతలో నెంతయ్యె!

[అనుబంధము 23]

సీత—(వాల్మీకిపాదములపైఁబడి) మహాత్మా! మునీంద్రా! ఇంక మాకేమి తెరువుఁ జూపెదవు? నీవు లేనిసమయమునఁ గుమారులు పార్శ్వేశ్వరుని యజ్ఞహయంబును బట్టి సైన్యములఁ జీకాకుపఱచి మఱదులగు భరత లక్ష్మణ శత్రుఘ్నులను రణంబున గూల్చినారట. భగవత్స్వరూపుండగు మన్నాథుండు గూడ మూర్ఛబొందియున్నాఁడఁట.

కుశు—(వాల్మీకి పాదములపైఁబడి)

తే. గీ. జనకుక్రతువాజి బంధించి, సాహసమున
పినతండ్రుల గూల్చిన • వీరులనుచు
జగములో నింద లేకుండు • నరణి నరసి
మమ్ము రక్షింపుమా నీవు • మౌనిచంద్ర!

[అనుబంధము 24.]

లవు—

తే. గీ. బాల్యచాపలంబున గిత్తు • వాఁడఁబట్టి
సాహసంబొనర్చితి మట్లు • సంయమీంద్ర!
చిన్నతండ్రులుఁ దండ్రియు • బృథ్వీపైన
బ్రతుకు మార్గంబు సేయుమీ • మహితకృపను

వాల్మీ—(సీతనుజూచి) సాధ్వీమణీ! నీవు చింతింపవలదు. (కుశలవులం జూచి) కుమారులారా! వినుఁడు. నేను వరుణాలోకము వెనుక నిగనియుండుటచే నిట్లు సంభవించినది. ఇదియంతయు నేను దివ్యదృష్టినిఁ గనిపెట్టి వచ్చితిని. మదీయతపః ప్రభావంబున రణరంగంబునఁ గూలినవారెల్ల జీవించిరి. మోహనిద్రావశులైన శ్రీరామభరతాదులు నిదుర లేచినారు.

మం. జనకక్ష్మాధవపుత్రి! నీదుపతితో • సంతాపముల్ వీడి యిం
క, నిఁకఁ దాయుడను గ్రహించుఁగాక మిది • గర్భంబొప్పగా రేపునా
డనసంబుల్ సఫలత్వముల్ గనియె, నీ • సత్పుత్త్రికుల్ శిష్యులై
మనుటల్ ధాత్రిని నింతకన్నను గదా • భాగ్యంబు వేరున్నదే.

తల్లీ! రేపటిలో నీయిక్కట్లన్నియు గట్టెక్కును. అఖిలజనసభామధ్యంబున రేపు శ్రీరామచంద్రుఁడు నీచేత శపథముఁ జేయించి నిన్ను గ్రహించును. నేనందులకు సమ్మతించితిని.

కుశ—గురువర్యా! మాజనకుని జూచుటకు మాచిత్తములు తత్తరమందుచున్నవి.

[అనుబంధము 25.]

వాల్మీ—కుమారులారా! రేపు మనము సాకేతపురమున కరుగుదము. రామాయణకావ్యమును మీరచ్చట నిండుసభయందు మీతండ్రియగు రామునకు వినిపింప వలయును.

హను—(తనలో) శ్రీరామచంద్రుడు మరల సీతాదేవిచే నేల శపథము జేయింపఁ దలంచెనో కదా!

వాల్మీ—(హనుమంతునిజూచి) రామసేవాపరాయణా! హనుమా! మన మందరమును గలిసియే సాకేతమున కేగుదము.

హను—మహాభాగ్యము!

వాల్మీ—(సీతను కుశలవులనుజూచి) అమ్మా! రమ్ము. కుమారులారా! రండు! మారుతీ! రమ్ము.

(అందఱును నిష్క్రమింతురు.)

రంగము—సాకేతపురప్రాంతమున యాగశాల.

(శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు - హనుమంతుఁడు అనేకమంది రాజులు - మునులు - ప్రవేశము.)

శ్రీరా—(లక్ష్మణునిఁజూచి) తమ్ముఁడా! ఆ వాల్మీకి నా చరిత్రమునే కావ్యముగ వ్రాయుట కేల యవసరము వచ్చెనో కదా!

లక్ష్మ—సాక్షాదిందిరానాథుండగు నీ చరిత్రము వ్రాయుట యాతని భాగ్యవిశేషమే కదా!

భర—అంజలి పదగుంఫన, యర్థచమత్కారము వర్ణనాతీతము.

శత్రు—కుమారులగు కుశలవుల గానము కావ్యమునకు మఱింత వన్నె దెచ్చినదని నుడువఁదగును.

శ్రీరా—(లక్ష్మణునిజూచి) తమ్ముఁడా! లక్ష్మణా! నేఁడు సీత శపథము సేయునని సభ్యులందఱును వేచియున్నారు. ఋషిపుంగవుం డగు వాల్మీకి జానకి నింకను గొనిరాఁడేమి!

శత్రు—(ఎదుటజూచి) అదుగో! అనుకొన్నంతలోనే కుశలవకుమార సమేతయగు సీతామహాదేవితో గూడ సమ్మహాత్ముం డరుదెంచుచున్నాఁడు.

(వాల్మీకి-సీత-కుశలవులు-ప్రవేశము)

అందఱు—(వాల్మీకికి నమస్కరింతురు.)

శ్రీరా—(వాల్మీకినిఁజూచి)

సీ. పసుతానఁ జిక్కిన • పుడమిపుత్రినిఁగాంచి
మించు సత్కృప నాద • రించినావు
నాదు సంతసములకు • మోదంబుమీఱంగ
సకలవిద్యల నేర్పఁ • జాలినావు
నా చరిత్రం బిల • నాచంద్రతారకం
బైయుండ గావ్యంబు • వ్రాసినావు
బవరమందున్న మొన్న • ప్రాణముల్ విడిచిన
వారిని బ్రదికించి • పరలినావు
తే. గీ. మునికులోత్తమ భవదీయ • ఋణముదీర్ప
నేను మున్నెన్ని జన్మములకైన • భక్తితోడ
సత్ప్రణామము సేయు సంతసం • బందుకొనుము
దివ్యగుణసాంద్ర వాల్మీకి • తాపసేంద్ర.

(వాల్మీకికి నమస్కరించును)

సీత—(శ్రీరాముని జూచి)

సీ. అడవి కంపినఁగాని • యాత్మలోపల నిన్నె
సేవించుచుంటిని • శ్రీరఘునాథ!
ఎంతచూచినను నా • కేదారి తోచక,
యుండనిలేదు బ్రోచె • నుర్వీశుడ!
అతిశౌర్యధనుఁడౌచు • నలరు నీకొమరుల
నరసి రక్షింపుమా • శ్యామలాంగ!
కన్నడ యిక మాని • కరుణ మీరఁగ నాకు
నీసేవ నొసఁగుమా • నీరజాక్ష!

తే. గీ. చేయుమన్నట్టి శపథంబు • నేయుదాన
బాగు బాగని నన్మెచ్చ • భవ్యజనులు
సందియంబును బొందకు • డెందమందు
భవ్యగుణసాంద్ర రామభూ • పాలచంద్ర.

సీతా— ప్రాణేశ్వరా! ఇన్నాళ్ళకు నామీద నీకుఁ గరుణవచ్చినది. నేనెంతయు ధన్యురాలను.

లవు—(శ్రీరామునిజూచి)

చ. జనకుని యశ్వరాజమని • స్వాంతమునందు నొకింత యెంచకే
ఘనముగ సాహసంబునను • గట్టిచలంబును బూని యట్టులన్.
రణమునరించినామని మ • నంబున గిన్క వహింపకుండ నీ
తనయులమైన మమ్మికను • ధన్యులజేయగదయ్య మ్రొక్కెదన్.

కుశు—తే. గీ. అదినారాయణుండవై • యలరు నీకు
సుతులమై యుంట మాపూర్వ • సుకృతము సుమ
మా యొనర్చిన దోషముల్ • మదిని మఱచి
మమ్ము రక్షింపుమా యింక • మహిత కృపను.

చ. జనకజ మాకుఁ దల్లియగు • సద్గుణపేటి, నిరంతరంబు నె
మ్మనమున నీదుపాదముల • మానక గొల్చెడి సాధ్విమిన్న; మ
మ్మును గనినట్టి నీవె యిఁక • భూరికృపారస ముప్పతిల్లగా
గనుమని నీదుదివ్యపద • కంజములన్ శిరముంచి మ్రొక్కెదన్.

(రామునకు మ్రొక్కును)

[అనుబంధము 26.]

వాల్మీ—(శ్రీరామునిఁజూచి) రామా! దిననాథకులాభరణా! ఈజనకపుత్రి పాతివ్రత్యమునుగూర్చి నీవెఱింగియుండియు జననిందకు భీతిల్లి గర్భిణియనియైనఁ దలంపక కాననంబులకుఁ బంపితివి.

ఈమె నాచే నదీతీరాశ్రమంబునకుం గొనిపోఁబడిన మునికన్య [illegible] నిష్కళంకయై యీమె శంకింపఁ [illegible]. సీత [illegible]యు సుస్వభావయు, సాధ్వీమణియునై యున్నది. ఈమెను గ్రహింపుము. బుద్ధిజననమ్మునందైన [illegible]చేతను దుష్కృతమన్న యధిక తపోనిష్ఠాగరిష్ఠుఁడనై కొన్నివేలసంవత్సరములను. ఈమె నానో [illegible]యల [illegible] వనవాసంబున [illegible]. సీత [illegible] [illegible]నేని, యొంటి [illegible] [illegible]కాలము [illegible] [illegible] నిష్ఫలమై పోవుఁగాక! [illegible] [illegible] [illegible] [illegible] నమస్కరించి [illegible] [illegible] [illegible] [illegible]ంబుఁ జేయుము.

శ్రీరా—(వాల్మీకిం జూచి)

సీ. అగ్రహింపక నన్ను • [illegible]

[illegible] • [illegible]

లంకయందున మున్ను • శంకయింతయు లే

యగ్నిదేవుఁడె చెప్పె • [illegible]

[illegible]న వొందు[illegible] • సకలలోకములు తె

రంచు; నిజంబె మో • యమునలదరిని

యనుటకు సంశయం • బావంతయును లేదు;

ప్రజలాడునిందకు • భయము చెంది

తే. గీ. వనములకుఁ బంపితిని; కాని • [illegible]ల నాదు

నీదు పల్కులకన్న ఘ • నీరజాక్షి

చేయు శపథంబె యాధిక్యమై • చెలఁగునయ్య

ధన్యగుణసాంద్ర వాల్మీకి • తాపసేంద్ర.

వాల్మీ—(సీతం జూచి) సాధ్వీమణీ! జనకపుత్రీ! ఇంక నీవు శపథమొనర్చి నీనాధునకు సంతసము గలుగఁజేయుము.

లక్ష్మ—(తనలో) అగ్రజాఁడు మరల నేదియో శపథమనుచున్నాఁడు.
దీనివలన నేమగునో తెలియకున్నది.

సీత—(శ్రీరాముని విలోకించి) ప్రాణేశ్వరా!

తే. గీ. అగ్ని దేవుడు వచ్చి యీ • యతివసాధ్వి
యంచు పచియింప వినుచు నా • శ్లాఘ మంది
తుదకు మరల నీగతిని శ • పథమొనర్చి
ప్రజల సంశయంబును బాప • వలయుననుచు
నాజ్ఞనిడుట నాపూర్వ పు • ణ్యంబె సుమ్మ

నీయాజ్ఞ ననుసరించి శపథమొనర్చుటకు సంశయించు దానఁగాను. ఇదిగో నేను శపథము సేయుచున్నాను. (కరంబులుమోడ్చి భూమిపై చూచుచు)

సీ. వరుఁడైన శ్రీరాము • చరణపద్మంబుల
లలితభక్తిని నెప్డు • గొలుతునేని
పలికిన నాజ్ఞయే • రతనాల మూటగా
స్వాంతమందున నెంచి • పరలుదేని
రామనామంబు హృ • త్ప్రాణవనమున నిల్పి
నిమ్మళంక నగుచు • నెగడుదేని
శ్రీరామచంద్రునే • చిత్తమందున నెప్డు
దేవదేవునిగ ఁజిం • తింతునేని

తే. గీ. ప్రాణనాథుని ఘననామ • భజనదప్ప
నితర సౌఖ్యంబుగోరక • యుసఁగుదేని
నన్ను నిలోనఁ జేర్చుకో • నంగదమ్మ
పూర్ణకృపఁబూని నాయందు • భూమిదేవి!

(పెద్దధ్వని వినిపించి భూమి బ్రద్దలగును. సీత భూమిలోనికి బోవుచు సభ్యులెల్లరును నాశ్చర్యములో జూతురు)

శ్రీరా—హా! సీతా! పూతచరిత్రా!

కుశు } హా! తల్లీ!
లవు }

లక్ష్మ—హా! తల్లీ! జనకపుత్రీ! ఇంక నిన్ను మేము చూడముగాబోలు!

భర—హా! ఎంతకష్ట మెంతకష్టము!

శత్రు—హా! పాడులోకంబున నుండుట కిచ్ఛలేక భూమిం బ్రవేశించితివా!

శ్రీరా—(తనలో విచారముతో)

చ. జనములు పల్కుమాటలకు • జాలభయంబును బొంది నిన్ను, స
వ్యసనముల కంపి తండులకు • భావమునందున శాంతిమూనియూ
జనములు చూచుచుండ నిటు • సాహసమేర్పడ నిచ్ఛవెట్టి నం
తు వలిగి నన్ను వీడి భువిం • జొచ్చితివే కృపలేక జానకీ!

[అనుబంధము 27.]

హా! జానకీ! నాయెడల నేరమెంచుట నీకు ధర్మమా! అరణ్యము లందు దురంత సంతాపము నొందుచున్న నిన్నప్పుడు గ్రహించుటకే శపథమను నెపమును గల్పించితిని గాన నీవిట్లొనరింతువని కలనైన దలంపనైతిని. నీచిత్తము నే నెఱింగియుంటినేని యిట్లొనర్చి యుందునా? నేను నీకు బాధలుగల్పించితి నని మోహాలతను త్రెంచివేసి మాయమై పోతివిగదా! నాయెడల నెంత కృపారహితవైతివి! నీ వెక్కడనుంటివని వెదకింపుదు! శివునివిల్లు విఱచుటయు, సుగ్రీవునితో సఖ్యంబు పాటించుటయు వాలిని నిగ్రహించుటయు సాగరబంధంబు సేయుటయు, దశకంఠుని పుత్రామాత్యభృత్యాదివర్గముతో నాశనము సేయుటయు, నీనిమిత్తమే కదా! ఒకనేరమాయం దొకటి రెండు తప్పులుండిన నుండుంగాక! అంతమాత్రమునకుం గోపించి నన్ను విడుచుట తగునా? నీయనురాగము, నీభక్తి, నీగుణములు నాకు మఱపునకురావు.

కుశు—(సీతనుద్దేశించి)

చ. జనకునితోడ యుద్ధమటు • సాహసలీల నొనర్చినట్టి, యీ
తనయులయొద్దనుండు టది • ధర్మముగాదనియెంచి యేగితే

లవు—

జననిరో నిన్నువీడి యుండఁగ • జన్మతలమందున నేవిధంబునన్
మనఁగలవారమమ్మ యిటు • మాయెడ నిర్దయఁబూన నేటికిన్

[అనుబంధము 28]

శ్రీరా—(కోపముతో) సభ్యులారా! ఈదినమునుమీరు చూచితి
రిగదా! జానకి వేడుకొనినంతనే భూదేవి యామెకుఁ దెరువిచ్చి
తనలోనికిఁ గొనిపోయెను. ఇంక నేనిప్పుడు శాంతమువహింపరాదు

మ. జలధిన్ బాధఁజేసి వానరమహా • సైన్యంబుతోఁగూడ; ను
జ్జ్వల శౌర్యంబున లంకఁజొచ్చియనిలోఁ • జక్కాడి దైత్యేంద్రు; నీ
తలిరుంబోడిని దెచ్చినాఁడనుగదా • దర్పంబుతో; నిప్డు భూ
తలముల్ వ్రచ్చెదఁ దెచ్చెదన్ సతిని నం • తాపంబు నాకేటికిన్

ఈభూమిదేవి నాకాగ్రహము గలుగకపూర్వము సీతను దెచ్చియిచ్చిన
నసరి. లేకున్న భువనక్షోభంబుఁ గావించెదగాక!

(బాణమును బూనును)

(ఆకసమున)

రామా! నీవుసామాన్యమానవుని చందమున నిట్లుక్రోధము దాల్చుట
ధర్మముకాదు. నీవు శ్రీమన్నారాయణుండవు. భూదేవి యొనర్చిన
యపరాధమేమియు లేదు. నిత్యానపాయినియగు సీత నిన్నెడబాయ
లేదు. ఇందిరాదేవియే భూమియందు సీతయైజనించి శ్రీమన్నారాయ
ణుండవైన నిన్నుఁబొంది యిప్పుడు తన స్వస్థానముచేరి నీరాగమ
మునుగోరుచున్నది. ఏకాంతామణిపాదపద్మములనుసమస్తదేవతలును

నిరంతరమును హృదయపీఠంబుల బాదుకొల్పి సేవించుచుందురో, ఏ నారీశిరోమణిని సేవించినంతనే యర్థిజనుల దారిద్ర్యము వాయునో యా లక్ష్మీదేవి సీతయై కొన్నాళ్లు నిన్ను భజించినది. నీవామెంగూర్చి చింత నొందవలదు ఆమెయందున్న ప్రేమయంతయు నీకుమారులయిన కుశ లవులపై నిలుపుము.

వాల్మీ—(శ్రీ రామునిజూచి) రామా! ఇంటివికదా! మింటనిలిచి చతు ర్ముఖుం డెట్లు పలికెనో.

తే. గీ. మహిత విద్యాసముద్భాసి • మాన్యగుణుల
నీ కుమారుల వీక్షించి • ప్రాకటముగ
మానినీమణిపై ప్రేమ • మఱచిపొమ్ము
రామ! జితకామ! జగనిధి • రామనామ!

ఇంక నన్యచింతలనువిడిచి యాగము సమాప్తిచేయుము.

శ్రీరా—మునీంద్రా! యాగము నేటితోడనే పూర్తియగును. కావు ననీవు నాయుండుగృహాంతరంగుడవై యాగసమాప్తినటకును నుండుము.


వాల్మీ—అట్లనే కానిమ్ము.

శ్రీరా—(కుమారులనుజూచి) పుత్రులారా! రండు. (ఎదుటజూచి ఇంక నేను యాగకార్యమునందు వర్తింపవలయును.

(తెరవాలును.)

ఇది షష్ఠాంకము.





సంపూర్ణోత్తర రామాయణము.

సప్తమాంకము.

రంగము:—అయోధ్య—శ్రీరాముని మందిరము.

[ద్వారమునందు లక్ష్మణుఁడు-ప్రవేశము.]

లక్ష్మ—(తనలో)అగ్రజుండగు శ్రీరాముడిప్పుడు లోపలకరిగిన మునీంద్రునితో రహస్యముగ సంభాషింపవలయుననియు, వారిరువురును సంభాషించునమయమున నెవ్వరరుదెంచినను, వారిశిరము ఖండింపబడుననియుఁ జెప్పినాడు. కావున నే నతిజాగరూకతతో నుండవలయును. (ఇంచుక యూరకుండి) ఇప్పుడువచ్చిన మునీంద్రుని మున్ను నేనెప్పుడును వీక్షించియుండలేదు. ఈతఁడెవరో మహానామునిశేఖరునివలెఁ గన్పట్టుచున్నాఁడు (ఎదుట జూచి) అదిగో! ఎవరో మునీంద్రుఁడు వచ్చుచున్నాఁడు. (పరికించి) ఓహో! ఈతఁడీసమయమునందే యేల వచ్చుచుండెనో కదా!

[దుర్వాసుఁడు—ప్రవేశము.]

లక్ష్మ—(దుర్వాసుగాంచి) మునీంద్రా! రామానుజుండగు లక్ష్మణుం డిదే నమస్కరించుచున్నాఁడు.

దుర్వా—లక్ష్మణుడా! (ఇంచుక యూరకుండి) సౌమిత్రీ! నీవు సత్వరముగ శ్రీరామునకు నారాకఁ దెలుపుము.

లక్ష్మ—మునీంద్రా! శ్రీరాముండొక మునీంద్రునితో నేదియో రహస్య సంభాషణ గావించుచున్నాఁడు. లోనికెవ్వరును రావలదని యాజ్ఞనిచ్చినాఁడు. వారిసంభాషణము త్వరలోనే పూర్తియాయగును. అంతవఱకును నాయందుఁ గృపఁబూని యిచ్చట విశ్రమించియుండుము.

దుర్వా—శ్రీరాముఁడెట్టివారితో నేవిధమయిన సంభాషణము చేయుచున్నను నారాకకు నభ్యంతరము గలిగింపఁడు. నే నతివేగముగ నాతనిఁ జూడవలయును. పోయిరమ్ము.

లక్ష్మ—మునీంద్రా! నావాక్యంబులఁ జిత్తగింపుము. మునివరుండును నాతఁడును సంభాషించు నవసరంబున నెవ్వరును రాఁగూడదని కఠినముగ నాజ్ఞ నొసంగినాఁడు. ఆతని యాజ్ఞను మీఱి ప్రతిఘటించుటకు నాచిత్తము సమ్మతింపదు. మహానుభావా! నాపైఁ గినియక యిచ్చట నాసీనుఁడవై యుండుము.

దుర్వా—ఏమీ! నీవు నామాటవిని శ్రీరామునితో నారాకఁ దెలుపవా! త్రిమూర్తులనుగూడ భయకంపితచిత్తులుగాఁ జేయఁగల తపోమహిమచే నలరారు నన్నే వారింపుచుంటివిగా!

లక్ష్మ—మహాత్మా! క్షమింపుము. నేను నిన్ను వారించుటలేదు. శ్రీరాముఁడును నామునియు సంభాషించువఱకును నేను రామాజ్ఞను మౌళిపైదాల్చి ద్వారపాలకత్వము వహించితిని. సేవక ధర్మము విధ్యుక్తముగ నెరవేర్పవలయునుగదా!

దుర్వా—నీవు మాకు ధర్మబోధసేయుచుంటివా? (ఇంచుక యూరకుండి) స్వేచ్ఛావిహారుఁడనగు నాకు నీతో నేమి పనియున్నది? నాయంతట నేనే లోనికిఁ బోయెదను. (పోబోవును.)

లక్ష్మ—మునిచంద్రా! ఒక్కింతకాలము తాళజాలవా?

దుర్వా—నాసంగతి నీకు సంపూర్తిగాఁ దెలియును. ఇదిగో! నేజెప్పు
చుంటిని. వినుము.

చ. మనమున నింక నీవు నను • మానము వీడుచు నాదురాక, న
న్ననుకులవార్ధిచంద్రునకు • మానక తెల్పుము తెల్పకున్నచో
వినుము మదీయవాక్యమును • బృథ్వినిబంధులతో, ధనంబుతో
జనయులతో నినుం గినిసి • దగ్ధునిఁగా శపియింతు లక్ష్మణా!

లక్ష్మ—(తనలో) అక్కటా! ఇప్పుడు నేనేమిసేయుదు? సమయ
మున లోపలి కెవ్వరైన వచ్చిరేని వారిశిరము ఖండింతునని
యగ్రజుఁడు వచించినాఁడు. దుర్వాసుండు కుపించి తనరాక
రామునికిప్పుడు దెలుపకపోయినచో సంసారిని దగ్ధులగునట్లు శపి
యింతునని కోపమునఁ బలికినాఁడు. (ఆలోచించి) కానిమ్ము
నాకొఱకు కులనిర్మూలమున సంసారము నేలమడియవలయును? నేన
కిగితినేని రాముఁడు నాశిరమునుమాత్రమే ఖండించును. తక్కిన
వారి కేవిధమైనహానియుఁ గలుగదు. (దుర్వాసునిఁజూచి)
మునీంద్రా! నమైనను గానిమ్ము. నీరాక రామునకుఁ దెల్పెద
గ్రుచుండుమ్ము. (దుర్వాసునితో నిష్క్రమించును.)

(తెరలేచును.)

[శ్రీరాముడు—యముడు సంభాషించుచు న్నుందురు.]

శ్రీరా—మునీంద్రా! నీయభీష్ట మెద్దియో సెలవీయఁగోరెద.

యము—రామచంద్రా! నేను యముఁడను. నిజరూపమును మఱుగు
పఱచి బ్రాహ్మణునివేషమున నీకడకు బ్రహ్మపంపున వచ్చితిని.

శ్రీరా—ధర్మాధర్మవిచక్షణదక్షుండవగు నీదర్శనమున నేను కృతా
ర్థుండనైతిని బ్రహ్మసందేశమును వినఁగోరెద.

యము—ఆ చతుర్ముఖుఁడు నీతో నిట్లు విన్నవింపు మనెను. నీవు
శ్రీమన్నారాయణుండవు. దేవతాప్రార్థితుఁడవై రావణసంహా
రార్థమై యిట్లవతరించి చేయవలసిన పనులన్నియుఁ జేసితివి.
ఇంక నాత్మధామమునకు దయసేయుము.

శ్రీరా—విరించి యాజ్ఞను మౌళిందాల్చెదఁగాక.

(లక్ష్మణుఁడు ప్రవేశించును.)

శ్రీరా—(లక్ష్మణునిఁజూచి) లక్ష్మణా! ఈసమయమున నేలవచ్చితివి?

లక్ష్మ—అగ్రజా! దూర్వాసమునీంద్రుఁడు భవద్దర్శనమునకు తొం
దర పడుచున్నాఁడు.

యము—(శ్రీరామునిఁజూచి) రామచంద్రా! ఇంక నాకనుజ్ఞ నిమ్ము.

(అంతర్ధానుఁడగును.)

శ్రీరా—తమ్ముడా! దుర్వాసుఁ డరుదెంచినాఁడా! శీఘ్రముగ లోపలిఁ
ప్రవేశపెట్టుము.

లక్ష్మ—(నిష్క్రమించును.)

శ్రీరా—మునీంద్రా! ఈ సేవకుని నమస్కారము లందుకొనుము.

దుర్వా—మనము నెమ్మదిగా మాటలాడుకొనవచ్చును. నేను పరమ
నిష్ఠంబూని నిరాహారుఁడనై యొకసంవత్సరమునుండి తపము
సేయుచున్నాను. అయ్యది నిన్నటితోఁ బూర్తియైనది! నాకా
కలిబాధ యధికముగనున్నది. ముందు నాయాఁకలిఁ దీర్పుము.

శ్రీరా—మహాప్రసాదము. మహాత్మా! దయసేయుము.

(నిష్క్రమింతురు.)

రంగము:—శ్రీరాముని మందిరము.

[ప్రవేశము:—శ్రీరాముడు—లక్ష్మణుడు]

లక్ష్మ—అన్నయ్యా! నీవు విచారించెదవేల? ఈశరీరము నీయధీనమై యది. దీనిని నీయిచ్ఛవచ్చినట్లు సేయుము.

శా. అన్నా! సందేహమందెదేల యిటు నీ • వార్తిన్ ప్రతిజ్ఞారథ
మన్నుజంపి యశంబు నిల్పుకొను మ • న్నా యీశరీరంబు నీ
దన్నా! నీయుసి కీశరీరమును నే • నర్పించినన్ మోక్షసం
పన్నత్వంబును గాంచగల్గి సుఖయిం • పంజాలుదున్ రాఘవా!

నా చిత్తవృత్తి నీకు సంపూర్తిగా దెలియును. నాహృదయ మెప్పుడును భవత్పదారవింద సేవదప్ప నన్యమును గోరదు. నీపై నాకున్న మోహము, అనురాగము, పుత్రకళత్రాదులపైననైనను లేదు భవత్ప్రతిజ్ఞార్థమై యీదేహ మర్పించుట మదీయపూర్వ పుణ్యమనితలంచెదను.

శ్రీరా—(విచారముతో) హా! తమ్ముడా! కుహనాముని శేఖరుండగు యముని వాక్యమతిన్నై నేనొసర్చిన శపథము నీవెఱింగియుండియు, దుర్వాసుం డరుదెంచినంతనే యేల నాకడకు వచ్చితివి?

చ. అతఁడరుదెంచి హెచ్చనిన • యంతనె వచ్చితివేల? యాతఁడున్
మతి నలుకన్ వహించియును • మానముబూనక మమ్మునందఱన్
క్షితిపయిఁగూల శాపమును • జెచ్చెరనిచ్చిన నిచ్చుఁగాక; ప
గతి నినుఁ జంపి నే బ్రదుకఁ • గాఁగలవాఁడను భ్రాతృవత్సలా!

సీ. భక్తినాపైఁబూని • వరభాగ్యముల వీడి
వనులకు నావెంట • వచ్చినావు
పదునాల్గువర్షముల్ • పడరాని యిడుమలఁ
బడి నాకు సేవల • సలిపినావు

నన్నె దైవముగ మ • నంబున భావించి
యుంచితప్రేమ వ • ర్తించినావు
నిరతంబు నాయాజ్ఞ • శిరమున ధరియించి
సేవకుని కరణి • జెలగినావు
తే. గీ. కలుకటా లక్ష్మణా! నిన్ను • గరుణవిడిచి
నాప్రతిజ్ఞకై యెట్లు ను • న్మాదువాడ
నెట్టి తపము చేసినను నీ • యట్టివాని
సహజుగా బడయగలనె • యుర్వియందు.

తమ్ముడా! నాసేవకంటెను బ్రాణము నీకేమైనది. మతియొకటి లేదని తలంచినావు. ఒక నిముషమైనను నన్ను వదలి యుండుటకు సహించనివాడవు, నాసౌఖ్యమే నీసౌఖ్యముగను, నాకష్టమే నీకష్టముగను భావించి మెలగినవాడవు. అట్టి నిన్ను నేనెట్లు బాయుదును! అక్కటా! రాజధర్మము లెంతకఠినములు!

లక్ష్మ— అన్నయ్యా! నీవు నన్ను గూర్చి చింతింపవలదు.
మ. తనువుల్ శాశ్వతమాయ వివిదితమా లా • ఘోరాదిభూమీశ్వరుల్
చనరే! యైహికసౌఖ్యముల్ సతతముల్గా • యాత్మజుల్ నిత్యులా!
ఘనసామ్రాజ్య రమాదిసంపదలు సేంద్ర్యుల్ వెంట నేతెంచునా!
మనువంశోత్తమ! చింతమానీ సను • వాగ్ధర్మముల్ జూడుమా.
ఈశరీరము నీప్రతిజ్ఞార్థమై వినియోగపడుట నాపూర్వపుణ్యసుకృతమే.

[అనుబంధము. 21]

శ్రీరా— తమ్ముడా! శరణాగతులకు నభయమిచ్చు నీహస్తములచేత, ఖలులను, లోకద్రోహులగు దైత్యులను వధించెడు నీహస్తములచేత, పుణ్యచారిత్రుడవగు నిన్నెట్లు వధింతును! అహో! నాహస్తము లెట్లాడును?

[అనుబంధము 80.]

లక్ష్మ—అగ్రజా! నీవు సామాన్యమానవుని చందమున విచారించిన నే నేమనగలవాఁడను?

శా. అత్యుగ్ర ప్రకట ప్రతాప బలశౌ • ర్యంబుల్ విరాజిల్ల, లో
కక్షోభంబును సేయు దైత్యవరులన్ • ఖండింపఁగాఁ బుట్టు నా
సాక్షాద్విష్ణుఁడ వీవుగావె జగతి • కా! యట్టిచో నేను నీ
సాక్షేయంబున నేను వచ్చి స్థిరమౌ • కైవల్యముం గాంచెదన్.

(వసిష్ఠుఁడు—ప్రవేశము.)

శ్రీరా—(వసిష్ఠునిఁ జూచి) మునీంద్రా! వచ్చితివా! మొన్న నాకడ కరుదెంచిన మునితోఁ జేసిన శపథంబు ననుసరించి తమ్ముని నెట్లు వర్జింపఁగలనాయని దుఃఖసముద్రమున మునిఁగియున్న నన్నుద్ధరించుట కేదైన మార్గ మరసి రక్షింపుము.

వసి—శ్రీమన్నారాయణుఁడవగు నీవిట్లు విచారింపవలదు. లక్ష్మణుని నీవు బరిత్యజింపుము. అతఁ డిచ్చవచ్చిన యట్లు సేయును. ప్రతిజ్ఞకు భంగముండదు.

శ్రీరా—నా చేతులతోఁ జంపుటకన్న నిది కొంతమేలే యగును (లక్ష్మణునిఁ జూచి) భ్రాతృవత్సలుండవగు నిన్ను విడుచుటకై నను నాచిత్తము సమ్మతింపదు. కాని విధిప్రేరణ యిట్లున్నది.

లక్ష్మ—అన్నయ్యా! నీవు వగవకుము. నీవు నన్ను విడువుము. నేను సరయూనదిం గ్రుంకి దేహంబు చాలించెదను.

శ్రీరా—ఎంతకష్ట మెంతకష్టము!

వసి—తే. గీ. నీవు నారాయణుండవు • నెలఁత సీత
యిందిరాదేవి; నీకంటె • ముందె యరిగి
యాత్మధామంబు నందె సి • యాగమనము

కొరకు వీక్షించుచున్నది • ధరణిపాల,
నీకుఁ బాన్పైన శేషుడే • నిశ్చయముగ
లక్ష్మణకుమారుఁ డౌచుఁ దా • లంగినాఁడు
భరతశత్రుఘ్నులే నీవు • కరములందు
బట్టు శంఖచక్రంబులు • ధరణియందు
మీరు బుట్టినకార్యంబు • దీఱెఁగాన
చింతతోఁ బనిలేదు శ్రీ • కాంత వినుము.

శ్రీరా—(తనలో) బ్రహ్మసందేశముగూడని స్థిరమైయున్నది.(లక్ష్మణు నిఁజూచి) తమ్ముఁడా! సౌమిత్రీ! నేను విచారమువిడిచి ధైర్యము బూనితిని. (ఇంచుక యూరకుండి) భరతునిపుత్రులగు తక్ష పుష్కరులను గంధర్వరాజ్యంబున రక్షకులుగానిల్పితిమి. శత్రుఘ్నుని పుత్రులను మధురాపుర విదిశాపురంబులకు రాజులుగా జేసితిమి. నీపుత్రులగు నంగద చంద్రకేతులను మల్లదేశాధిపతులగా నియమించితిమి. ఇంక మదగ్రపుత్రుండగు కుశుని నయోధ్యకు రాజుగాఁ జేసి, లవుని నుత్తరకోసలాధిపతిగా నియమించెదను. ఈ రెండుపనులును నైనపిదప నీవరుగుము

లక్ష్మ—ఆజ్ఞ ననుసరించెద.

శ్రీరా—(వసిష్ఠుని) మునీంద్రా! కుశునకుఁ బట్టముగట్ట ప్రయత్నమానందము రమ్ము.

(అందరు నిష్క్రమింతురు.)

రంగము:—[అయోధ్య- సభామందిరము:- సింహాసనముపై కుశుడు
శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు—వసిష్ఠుడు]

శ్రీరా—(కుశునిఁజూచి) కుమారా! ఈయిక్ష్వాకు రాజసింహాపీఠముపై
నిన్నాసీనుం జేసి యభిషేకము జేయుచుంటిని. (కిరీటమును దీసి
కుశుని శిరమునఁబెట్టి)

సీ. తాతయౌ దశరథ • ధాత్రీవిభుని కీర్తి
లతలఁబ్రాకింపఁ • దలఁపుమయ్య
నిజాప్తవంశజుల్ • సత్యవ్రతులటన్న
నిర్మలయశమును • నిలుపుమయ్య
ఆ. సపరోపకా • రార్థమిదంశరీ
రమనువాక్యంబు న • రయఁగదయ్య
మునిజనార్చనమును • భూసురసేవయు
భక్తిమెసేయుచుఁ బరగుమయ్య

తే. గీ. సత్యమే జయమని • మానసంబునందు
దలఁచి సజ్జనుల్ పొగడఁగా • మెలగుమయ్య
మహితసాకేతనగర సా • మ్రాజ్యలక్ష్మి
ఘనగా శాశ్వతముగఁ బా • లింపుమయ్య.

వసి—తథాస్తు-తథాస్తు.

(తెరవాలును.)

రంగము:—సరయూతీరము. ప్రవేశము:—శ్రీరాముఁడు, భరతుఁడు
శత్రుఘ్నుఁడు, హనుమంతుఁడు మొదలగువారు.

శ్రీరా—తమ్ములారా! మనకంటె ముందుగా లక్ష్మణుఁడు సరయూ
నదిం గ్రుంకి దేహము జాలించినాఁడు. ఇంక మనమును నట్టి

కార్యమునే యిప్పుడు చేయవలయును. (హనుమంతునిజూచి) హనుమా!

మ. పరతారుణ్య పరాఙ్ముఖుండవు వే • దాంతార్థవిజ్ఞాన శా
స్త్రరహస్యాగమవేది వారయ భవి • ష్యద్బ్రహ్మవున్ నీవు; మ
చ్చరణాంభోరుహచింతనారతిని నా • చంద్రార్క తారావనీ
ధరధిస్థాయిగ భూమినుండి నను శ • శ్వద్భక్తి సర్చింపు మా
రి రహింపోవుచు నుండుమా సుమతివై • శ్రీయంజనీపుత్రకా,

నీవు నాకీర్తిచంద్రికల వెలయించుచు భూమిపై నుండుము. (తమ్ములను జూచి) తమ్ములారా! ఇక మనమింక బ్రవేశింతము. పదుడు.

[శ్రీరాముడు తమ్ములతో సరయూ మునుంగును.]

వెంటనే—తెరలేచును.

[వైకుంఠము:—శేషశయనుడగు శ్రీమహావిష్ణువు, లక్ష్మి, బ్రహ్మ]


బ్రహ్మ—(విష్ణుమూర్తిని జూచి) మహాత్మా! నారాయణా! భృగు మునీంద్రుని శాపకారణంబున, నీకంటె ముందుగ సీతయైయున్న లక్ష్మీదేవి యిప్పటికి విచ్చేసినది. దేవతాప్రార్థితుడవై రామావతారమున చేయవలసిన కార్యములన్నియు జేసివచ్చితివి. నాకెంతయు సంతసంబయ్యె.

తే. గీ. రామ శ్రీరామ జయరామ • రామ యనుచు
భవ్య భవదీయనామంబు • భక్తి దలచు
వారలకు శుభంబు లొసంగి • పరలు మమ్ము
మహిత కల్యాణదాయిని • మా రమ శ్రీ!

(తెరవాలును)

ఇది సప్తమాంకము.

సర్వము సంపూర్ణము.



శ్రీ

సంపూర్ణోత్తర రామాయణము

అనుబంధములు.

అనుబంధము (1) రాముఁడు.

కానడ—ఏక.

వనితా కనుగొనుమా యా

వనరమణీయత - కన్నుల పర్వంబై యుండెఁ జూడవె॥

1 మోదముగూర్చెడి పలువిధ - భూజంబులు

సాదరమతిఁ జూడఁగ - చనుదెమ్మిఁక॥ వ॥

2 వివిధములగు వర - విరితరులవియె

రవ లొలుకఁగ బలుకు - చిలుకల గము లవిగో॥ వని॥

(2) చాకలి వెంకడు.

సాలుసాలుపో పోమె - తెలిసె నీయేసము

పరమోగాడికడ సేరినావు - పాపాని కొడిగట్టినావు

తగున తగునె - నన్ను మోసముసేయు

మానుసురో సి - మగువయింక॥ సాలు॥

(౩) (ఏక) నాదనామక్రియ - ఆది.

ఉండు ఉండనే - యనునామాట॥ ఓమగవాని ॥పుం॥
ఉండవోసి యీరీతి - దండనేల నేను - యొల్లకుండలేవా
ఇట్టిపోయె - చుండిపించు - గొట్టుచు - తిట్టుచు - పట్టాన
బండగా యీరీతి - బాధలొప్పు ఉ॥

౨ ఏన్నాళ్ళోజులున్నంచి - నీతో నేవుండలేను
అన్యాయముగ - నేను - అయ్యయ్యో యిట్లాయెనవా
చిన్నాగ పెద్దమనుసులతో జెప్పి
నిన్నేమి చేయుస్తనో - చూడు క॥ ఉ॥

(౪) భరతుడు

శోకమైన కరుణాదలప కీర్తి సీత.
నవపుణ్యుకున్ - జనుపగినున్ - జగదోద్ఘూపర - వినుమా

సా—అమానినీ శిరోమణిమహిమ నెఱిగియుండియు
నీమాడ్కి నదియింప నీచితి మొల్ల నమ్మతించవ
మిత్రిము—మనమునందు సంశయంబు - మాని చెప్పుచుంటి
పవిత నవపులందు వికిచిరాగ బోవజాలు॥ శోక॥

(౫) శత్రుఘ్నుడు.

ఆహాహా - శ్రీరామా - ఆలింపు మనవిన్
అతులగుణస్తోమా - భూపతిశ్రీ - యుగాస్రితవిఖిన్ బనుపంపగు॥
ఆదైత్యుపీటిలో - యామెగుణం బరయవా
సాదరమతి జానుము - సారసలోచన॥ అహా॥

(6) లక్ష్మణుడు - హిందూ ముఖారి-ఆది.

ప॥ భూపుత్రినేత్రి నే - విధివచ్చెద॥

అ॥ ప॥ పాపమనక వనంబులయందున-వరసాధ్వీమణియుంచు చేర్గన్న॥
నే - నేమని పలుకగలవాడ - అయింతి
మానసకితో - మానకనే - విడిదెలిపిన - విని యకటా
మానసమును దీనిఁదలఁచి యెంతశోకించునో యేమిశోచక
యుండెనో భూ॥

(7) సీత - కానడ - ఏక.

మఱినీ తెలుపుము సీపి
కరణికగుండఁగఁ కారణమేమో॥ము.
మును నీ చెప్పుమను నీ - గతి నీమది
వనటనుగుంది యెటులుంగవు - ధానురచరితా॥ము॥
వరసుతులని నను మాతృ - భావమున సతతము
నరయుచునుందువుగా - దయలగుణా॥ము॥
పరధనమన్నను - గరళముగ తినే
పరికింపుచునుందువుగా - జనములు విఖ్యాతింపఁగ॥ము॥

(8) లక్ష్మణుడు — ముఖారి.

సహియుంపగవచ్చా యిక నీకోపంబున॥
కుమతినగుచు నీగతి దుష్కృత్యమొనర్చిన ననుఁ స
అపరాధము నెన్నకుమనియుగని - విపులపుణ్యచరిత్రుడు
విపినములకుఁ జేర్చిన - బాపుడై, గతినచిత్తుండనుగ॥

(9) లక్ష్మణుడు—శేహాన.

సాకీ—ఓదిక్పాలులారా! సుగుణోజ్వల భామినులారా
ఓదివ్య మునీంద్రులారా. ఓ సూర్యచంద్రులారా
మిత్రియు-జనకతనయ నీకొప్పగించి - చనుచునుంటి
మా వనములందు గరుణబూని నా మరదల్కి బ్రోవుమా॥ ఓది॥

(10) లక్ష్మణుడు—ముఖారి—ఆది

హా సీతా, నీగతి - కే - నేమని పలుకుదును
భానుకుల పుణ్యచరితకు నీగతి పట్టించితిగా హా
ఎందుబోదువో - యేమిసేయు దలతువో
డెందమునందు నెట్లు - గుందుచుంటివో॥ హా

(11) లక్ష్మణుడు—యదుకులకాంభోజి—రూపక.

ఎందుల కీపని నీ - కిందుమూర్తి యొంగదావో
డెందమున నీ శోకమంచెదము - ధామనసందేహ రాఘవ॥ ఎం॥
తాపసులున్ దేవతలున్ - తల్లియు నిను వేడగాను
యీపుడమి భారంబువాప - నెంచి జన్మ మందితివు. ఎం॥
నీకు దెలియని ధర్మ - మొండు గలదు జగతి
లోకనాథుడవు నీవు - లోలాక్షియు సీతలక్ష్మి॥ ఎం॥

(12) గాలవుడు—బిలహరి—చతురశ్రము.

వలదు-వలదు-యీహాయము-బట్టగా- వలదిది యిక నీదు ప్రియ
సఖుడా
పలుపలుకు లికేటికి ననువినుమా-పంకజనేత్రా-పరమ పవిత్రా
జనకజపుత్రా- సద్గుణగాత్రా॥ వల॥ •

మనమునందు నాలోచింపక - బట్టితిటు దీని వెనుకనె వంతా
మనుజనాథు డపహరించుచుండు నిక పదపద యిటుసేవంగ
నమూ॥ వల॥

(13) శత్రుఘ్నుడు.

ఈ బాలుడెవడో - నృపాల - సూనుని వలె నుండెను॥ ఈ॥
శెబాసితనిని మెచ్చవచ్చు నెంతయున్
విభీతిలేక జయాశ్వమ్ము - నదిరించుచుండెన్॥ ఈ॥
ఇతని మొగంబు జూ, శశినేలు, కనులా
సితపద్మములబోలు భళిభళిరా ఈ॥

(14) శత్రుఘ్నుడు—నోటు.

బాలుడవే పగిలిబల్కుగ సాహసమూనెదవే
యాలములోపల శౌర్యము జూపుమికన్॥ బా॥
2 తాపసపుత్రుల సంగతి-ధరణీశులతో
నోర్చునునే యుద్ధము సేయగ నికటా,
పాపమునగా, నిను జంప మారొనను; సం
తాపముగా సీతల్లికి బాలిక॥ బా॥

(15) శత్రుఘ్నుడు—నోటు.

1 మాటలు బలుకగ నేటికి యీవిధమున
సూటిగ నెదుటను నిలువుమురా
పోటరివై; రణరంగము వీడక
తీటడగించెద నాధైర్యము జూపుమురా॥ మా॥

2 చలము బలం జేమాత్రము లేదో రఘు
కులమున నిప్పుడె నాకును బ్రోవుమురా
తెలుపా-పలుపా-గలవా నిలువగ
గొలిచె నంమును నూహించితివేమో ॥మా॥

(16) సీత—కీరవాణి—చతురశ్రము.

హా కుమారా ! హా సుకుమారా!
ఘోరకాంతారాన బోరాటి-సాహసమున
నీకరణిని దుఃఖవార్థిపన్న ముంచితే ॥హా॥
నాథు గానకన్న నీవు - నగుమొగంబు జూచుకొనుచు
మోదమందుచుంటి - భాగ్యమును కరుణలేక
...నీవు శరము వేసి యుక్కుజేసెను
...నిన్ను జూతురా యిక- నేమి సేతురా ॥హా॥

(17) కుశుడు—సాకీ

పతిప్రాణస్కర... నీ శవముజూచిన
కమలబాంధవు నంత - కాపచిత్తుడైన
ధరణీసుతాగేర కృపలేక నీ దాకి, యా
దరమున నడుమ మూర్ఛపుచ్చె నక్కటా
సుకుమారుడ నీగతి చేకుర నీకును నే
నిక నేగతి జీవింతును, నివ్వడనాను హా. ప.

(18) కుశుడు—ధీరశంకరాభరణము మేళము—చతురశ్రగతి.

మానసమున నీగతిని - మిక్కిలివగదగ - నూతకా తగదు
గనుపింపుమా మానవపతిని దగచేయుగ నడిచెనో - భండనము
దున జెండెద, నీ. మా॥
మథనముగా, గోపము, వాతమ్ముననీ మూర్ఛనముగదా

సాకీ—అపరమకీనాంతరంగుండా
భూపాలవంశ జలధి సోముండు
అగర్వాంధకార ప్రమత్తవ్యాప్తయుడా
ఇక్కడనుంచి త్రిశ్రగతి.
కమపసివాడని మదిదలంపక యిట్లుజేసెగదా, మునిసుతవానిశ్
తమ్మునిగా తనదెచ్చెద జూడుమా॥మా॥

(19) (పేజి 77) కుశుడు

బాలుడనా నిపాలిటిం - గాలుడనౌ చూడుమురా
యాలమునందు ధైర్యముతో-వారాయుంబుగ సన్నుతింపుము
రా బాణసంగరరంగంబున నాయంగజరిపు జేతెంచినగాని
ధరంబొందించెద విఖ్యాతింగనియెద జూడుము॥ బా॥

(20) శ్రీరాముడు—ముఖారి.

అనుజా నామది కోపకయున్నది
రణమున వారిద్దరినసునో త్పడిఘనబలుడగు శత్రుఘ్నుని
వనములనుండెడు మునితనయు జేగతి గూల్చగగలిగె॥ అ॥
బవరమునందున దర్పంబేరిచి-లవకుశనిదునిమిన ,తమ్ముని
యుదిక శౌర్యథను దకటకటా-భువి నెటుగూలెనో గదా. అ॥

(21) సీత.

హా రామా- శ్రీభానుకులసోమా.
పేం రామనోనాథ -నామనోనాథ-
నేనేమి చేయుదాన నిక- నెందుకొచ్చుదాన
నెరివేకుదాన; బుత్రులిట్లు - నిక్ జేసిరిగద-
ఘోరపంగాత్రిమంబందుగ॥ హా॥

(22) యదుకుల కాంభోజి—రూప.

వందనమో రామసతీ - వందనంబు, అంజనీ
నందను దర్పించుగైకొని-యందముగ నన్ను బ్రోవుమా॥ వం॥
సూనుడ నాదు జననీ - మానసమున బ్రేమతోడ
మానిని నను జూచిగావు-మానక నిను గొలుతు భక్తిని॥ వం॥

(23) సీత—బేహాగ్—రూప.

తాపసవర నను-దయగనుగొనుమా
భూపతి రాముడు తనయులచే బడెనటు॥ తా॥
పవనహయంబును బట్టి-సాహసమేర్పడ
జనకమునందున భరతాదుల, నవిరళ
శౌర్యమున బాలు రీ-యునని పై నెదిరించెనట॥ తా.

(24) లవుడు.

జనకుడని మది నెంచక, యా-మునికులతిల
కునితో-రణమొనరించిన పాపుల మమ్మ్మో
ఘనకృపతో గావుము. ..

సాకీ—శ్రీవాల్మీకి సంయమీంద్రా
శ్రీ. శమసత్సద్గుణసాంద్రా
యిత్తరి మాజనకునిగను భాగ్యము గూరిచి
చిత్తములకు మోదము గల్గింపుము॥ జ॥

25 కుశుడు—బారువ—ఆది

రాముని మేఘశ్యాముని-సుగుణో
ద్ధాముని జనకుని-దయ గనుగొనుమా॥ రా॥
మామది దెలియక్కయా మాన్యచరితునకు
నీమహి యొగ్గు నొనర్చితి-మో మునితిలకా॥ రా॥

జనకుని గనుగొనుమహామది-మునివర గోరుచు నం*౦దెను
ఘనకృప బూనుచుం-ఘన జేయుమిదె మొ్రక్కెద॥ రా॥

29 కుశుడు.

అపరాధము క్షమియించుచు నను-కృపఁగనుఁగొనుమో జనకా॥ అ॥
కృపణుఁడ,కుటిలుడ-కపటాంతఃకరణుడ
పాపుడని తలఁపక నా॥అ॥
మమ్ము చూచినైన నీ-చిత్తమ్మున దయబూని మా
యమ్మనేలుమయ్య-నమ్మతితో శ్రీరఘురామచంద్ర॥ అ॥

27 శ్రీరాముఁడు.

హాసీతా-పతిచరితా-సుగుణసంఘాతా॥
ఘనవరణిక నేనీయెడ-నీశపథంబును జేయు
చితినంచును నీను నన్నున- బాపితివా-యెడబాసితివా॥ హా॥

28 లవుడు.

తగునే జననీ మమ్మాగతి విడనాడగ,తగు॥
మిగులఁ దగిలంబాగలగ జేసితివి
తెగువతనంబున మమ్మెడబాసితివి॥తగు॥
జననీయుంచిం కెవ్వరినిఁ-ఘనముగ బిల్చుచు
మనమున నానందింతుము॥తగు

29 లక్ష్మణుఁడు.

అనుమానమేల యిటువినుమా-కనుమా రామా॥
నను నీచరణదా-సునివధించి-ప్రీతి
నను గాపాడికొనుచు-ఘనయశమందుము॥అ॥
నీశపథమకొరకును నా-శిరమర్పించుట
వాసియగునుతదా-శ్రీసీతాధిప నీమది॥ అ॥

౩౦ శ్రీరాముఁడు—సాకీ.

హా మదాజ్ఞాపతిపాలసాక్షారేయా
హా నిరంతర కరుణామయాంతరంగా
హా శరణాగతరక్షణ దీక్షకంకణా
హా సుమిత్రా గర్భశుక్తి ముక్తాఫలా
మనమునందు గరుణవిడచి యెట్లునిన్ను జంపువాడ
ననుజ తోచకున్నదేమి యెందుబోత్తు వగతు నెట్లు॥హా॥

షడ్రాగ మంగళహారతి—ఆదితాళం

చక్రవాకస్వరజతి.

(మంచిసమయము మిదెరార నామనోహర)

(1) హారతిదినోరా, చేకోరా, శ్రీరామా జయ. హా॥
సారతరమహో । దార దీన । మందార, దేవగాంధారి రాగమున॥

(2) వాణీశస్తోత్ర ర । ధాత్రీశీమతపాత్ర । గీర్వాణ సుగుణజిత
బాణ· భువన సంత్రాణా నీకు క । ల్యాణిరాగమున॥హా॥

(3) హాటకచేలా । ధీకూటస్థఖే లాత స్త॥ హా హాటకాక్షగ
ర్వాపహరణ ఖగఘోట నీకు జంఝూటి రాగమున॥ హా॥

(4) ఖేచరవినుతా । సంకోచరహిత సుర॥ఖే॥
ధీచతుర, జితవిరోచనాత్మజ, కృతాచనాత్మ కమాచి రాగమున॥హా

(5) దీపితాకారా । సుకీజనాధార సం॥ దీ॥
పాపదూరవిశ్వ । రూపపద్గుణ । కలాప నీకిదె కాఫిరాగమున॥హా॥

(6) భాసురచరితా భూ । మీసురవినుతా॥ భా॥
దానవజనమనోల్లాసహానిహృ । ద్భాసా నీకు ధన్యాసిరాగమున॥హా॥



ఆంధ్ర నాటకములు.

	రు.	అ.
[illegible]నాటకము వ॥ వె॥	1	4
కృష్ణలీల [illegible]	1	8
[illegible] బళ్లారి డిటో	1	8
కన్యాశుల్కము గు॥ అ॥	1	0
రోషనారా కో॥ సు॥	1	4
[illegible]	1	0
బొబ్బిలియుద్ధము శ్రీ॥ కృ॥	1	0
[illegible]విజయము	1	0
రాణా ప్రతాపసింగ్ డిటో	1	0
భక్తరామదాసు కో॥	1	0
రామదాసు బళ్లారి డి॥ గో॥	1	4
రామదాసు రా॥ నా॥	1	0
చింతామణి కా॥ నా॥	1	2
చింతామణి చ॥ మా॥	1	0
చింతామణి రా॥ నా॥	1	0
వైరాగ్య చింతామణి బ॥ కో॥	1	0
కంఠాభరణము పా॥ అ॥	1	0
రాధాకృష్ణ డిటో	1	0
సావిత్రీస్వయంవరం గాంధి ప్రద్యుమ్నవేది శ్రీ॥ స॥	1	2
సత్యహరిశ్చంద్రీయం బ॥ ల॥	1	2
బుద్ధిమతీవిలాసము డిటో	1	0
ఉత్తరరాఘవము డిటో	1	4
సాత్రాజితీయము	0	14
సుమానంద బ॥ కో॥	1	6
జయంత జయపాలము	3	12
కీచకసంహారము వ॥ సు॥	1	0
శకుంతల కం॥ వీ॥	1	0
శకుంతల వ॥ సు॥	1	0
అలీబాబా క్రొత్తనాటకం పా॥ రా॥	0	12
శ్రీరామ పట్టాభిషేకము	1	0

గయోపాఖ్యానము చి॥ అ॥		
ప్రసన్నయాదవము డిటో		
పారిజాతాపహరణము		
చతుర చంద్రహాస డిటో		
[illegible]పరిణయము డిటో		
స్వప్నవాసవదత్త డిటో		
పాండవ జననము రా॥ నా॥	0	
పాండవ ప్రవాసము డిటో	0	12
పాండవోద్యోగము డిటో	0	12
పాండవ విజయము డిటో	0	12
పాండవాశ్వమేధము డిటో	0	12
అహల్యా శాపవిమోచనము	0	12
ద్రౌపదీ వస్త్రాపహరణము	1	0
సంపూర్ణరామాయణము గు॥ కో॥	1	4
సంపూర్ణరామాయణము కొ॥ స॥	1	6
సంపూర్ణభారతము పిం॥ వ॥	1	4
మహాభారతము సం॥ కిం॥	1	4
సంగీత కృష్ణలీల డిటో	1	0
అర్జున ప్రతిజ్ఞ ప్రి॥ వెం॥	0	12
భీమప్రతిజ్ఞ కో॥ కో॥	0	12
భీష్మ ప్రతిజ్ఞ అ॥ కే॥	0	12
మోహినీ రుక్మాంగద డిటో	0	12
రాణీసంయుక్త	0	8
భక్తకబీర్ కో॥ వ॥	1	
పాదుకాపట్టాభిషేకము దో॥ సీ॥	0	12
అంగదరాయబారము	0	10
కన్యాహితబోధిని డిటో	1	0
కావ్యమధురం పా॥ I	1	0
డిటో పా॥ II	0	12
డిటో పా॥ III	0	8
[illegible] ల॥ అ॥	0	8

వలయువారు :—

కందుల గోవిందప్ప ప్రొప్రయిటరు,
[illegible] బుక్ డిపో, బెజవాడ.

ఆంధ్ర నాటకములు

	రూ.	అ.
హ... విమోచనము ఆ॥ కు॥	1	0
హరిశ్చంద్ర [illegible] విజయం	0	10
[illegible]	1	0
[illegible]	1	0
[illegible]విలాసము	0	12
[illegible]గము	1	10
[illegible]రామాంజనేయము [illegible]	1	0
[illegible] వతము [illegible]	0	12
[illegible] రామవిజయము	0	12
పోలాక్ విజయనగర్	0	12
విజయభాస్కరము జ॥ ల॥	1	0
ప్రభాకర డిటో	0	8
శారదవిజయం కొ॥ స॥	0	12
చంద్రకాంత డిటో	0	12
మహానంద డిటో	0	12
కబీర్ దాసీయము శ॥ రా॥	0	12
మాలతీ మధుకరము బ॥ స్వా॥	1	0
స్త్రీసాహసము కాం॥ కాం॥	0	10
సత్యహరిశ్చంద్ర కా॥ [illegible]	0	12
సంగీతసావిత్రి చ॥ మా॥	1	0
సత్యహరిశ్చంద్ర డిటో	1	0
సంగీత [illegible] డిటో	0	12
సంగీత స్త్రీసాహసము	0	12
[illegible]	1	0
కృష్ణరాయబారము	0	12
చిత్రనళీయము	1	4
లవకుశ నా॥ క॥	1	0
రాధాకృష్ణ డిటో	1	0
[illegible] డిటో	1	0
భక్త తుకారాము శ్యా॥ శా॥	1	0
కుశలవ నాటకం వి॥ సు॥	0	12
సారంగధర డిటో	0	12
సంపూర్ణ శ్రీరామాయణము రా॥ నా॥	1	4
సుమతీ[illegible] జ॥ హా॥	0	12
[illegible]	0	12
లక్ష్మణ మూర్ఛ సో॥ రా॥	0	12
[illegible] సో॥ రా॥	0	12
[illegible] డిటో	1	0
[illegible]	1	0
పాండవాజ్ఞాతవాసము [illegible]	0	8
చతుర చంద్రహాస డిటో	0	8
[illegible] నారాయణరావు	0	10
రాయచూర్ ముట్టడి	0	10
శ్రీరామజననము	0	8
శ్రీరామ ప్రవాసము	0	8
శ్రీరామ[illegible]ము	0	8
శ్రీరామ విజయము	0	8
శ్రీరామాశ్వమేధము	0	8
[illegible] విలాసము	0	12
ఆంధ్ర పతాకము	0	12
[illegible]	1	0
రుక్మిణీ పరిణయం [illegible]	1	0
సీతాకల్యాణము బ॥ సీ॥	0	8
సంగీత [illegible] మా॥	1	0
చిత్రనళీయము నా॥ క॥	1	4
[illegible] సంవరణము [illegible]	0	12
సువర్ణపాత్రి రా॥ నా॥	1	0
సుగ్రీవ పట్టాభిషేకం సో॥ రా॥	1	0
సీతాకల్యాణము డిటో	0	12
శ్రీరామ జననము డిటో	0	12

వలయువారు :—

కంపెల్ల గోవిందం ప్రొప్రయిటరు,

జనరల్ బుక్ డిపో, బెజవాడ.

14958